RNI TELTEL/2024/89620

నేటి
# శుభోదయం
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక






ప్రచురణ : తెలంగాణ,ఆంధ్రప్రదేశ్, సంపుటి 02, సంచిక 279, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 13 - జనవరి - 2026 , వెల రూ.5/-

## అమరావతిలో జోరుగా రెండో విడత ల్యాండ్ పూలింగ్.. కర్లపూడిలో ప్రారంభం



- కర్లముడి, లేమల్లె తదితర గ్రామాల్లో ల్యాండ్ పూలింగ్ ప్రారంభం
- మంత్రి నారాయణ, ఎమ్మెల్యే ప్రవీణ్ లను ఘనంగా స్వాగతించిన స్థానికులు
- తమ గ్రామాలను ఎంపిక చేసినందుకు సీఎంకు ధన్యవాదాలు తెలిపిన గ్రామస్థులు

2లో

## పోలవరం-నల్లమలసాగర్.. రిట్ పిటిషన్‌ను
# వెనక్కి తీసుకున్న తెలంగాణ



2

ఆర్టికల్ 131, సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని సీజేఐ సూచించారు

"ఏపీ ప్రభుత్వం నిర్మాణం చేయాలనుకుంటున్న ప్రాజెక్టుపై మా అభ్యంతరాలతో రిట్ పిటిషన్ వేశాం



2లో

## యువత దుర్భర పరిస్థితుల చూస్తుంటే బాధగా ఉంది

- జాతీయ యువజన దినోత్సవం (స్వామి వివేకానంద జయంతి)
- కూటమి ప్రభుత్వంపై విమర్శలు గుప్పించిన జగన్
- ఈ ప్రభుత్వంలో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని వ్యాఖ్య

అమరావతి: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి ఎక్స్ వేదికగా కీలక వ్యాఖ్యలు చేశారు. స్వామి వివేకానంద ఆలోచనలను ఆయన ప్రస్తావిస్తూ... యువత ఏకాగ్రత, లక్ష్యంతో కృషి చేస్తే దేశం బలపడుతుందని వివేకానంద నమ్మారని వివరించారు. కానీ ఆంధ్రప్రదేశ్‌లో యువత మాత్రం ఆ ఆశయానికి భిన్నంగా మిగతా.. 2లో

# తల్లిదండ్రులను పట్టించుకోని ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో కోత

## దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నాం

- దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తాం
- 'బాల భరోసా' పథకం, 'ప్రణమ్' డే కేర్ సెంటర్లను ప్రారంభం
- ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం
- "ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం



హైదరాబాద్: దివ్యాంగులకు మానవీయ కోణంలో సహకారం అందిస్తున్నామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ప్రజాభవన్‌లో జరిగిన కార్యక్రమంలో 'బాల భరోసా' పథకం, 'ప్రణామ్' డే కేర్ సెంటర్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రత్యేక ప్రతిభావంతులకు సహాయ ఉపకరణాలను ఉచితంగా పంపిణీ చేశారు. దాదాపు రూ. 50 కోట్లతో పరికరాలను అందించామని రేవంత్ తెలిపారు. ప్రభుత్వం మీ కోసం ఉందని చెప్పడానికే ఈ కార్యక్రమం నిర్వహించినట్లు వెల్లడించారు. దివ్యాంగులు ఒకరినొకరు పెళ్లి చేసుకుంటే రూ. 2 లక్షల ఆర్థిక సాయం చేస్తామని ప్రకటించారు. వారిని ఇతరులు పెళ్లి చేసుకున్నా ఆర్థిక సాయం అందిస్తామన్నారు. "ప్రభుత్వ ఉద్యోగాల్లో దివ్యాంగులకు సముచిత స్థానం ఇస్తాం. క్రీడల్లో రాణించినవారికి ఉద్యోగాలు ఇస్తాం. ప్రభుత్వం కల్పించే అవకాశాలను ఉపయోగించుకుంటూ ఎదగాలి. మిగతా.. 2లో

## హిందీని రుద్దాలని చూస్తే తరిమికొడతాం
## ఉత్తరాది వలసదారులకు రాజ్ థాకరే వార్నింగ్



2లో

యూపీ, బీహార్ వలసదారులపై ఎంఎన్ఎస్ చీఫ్ రాజ్ థాకరే నిప్పులు

హిందీని తమపై రుద్దితే సహించబోమని హెచ్చరిక

# తెలంగాణ ప్రాజెక్టులకు నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు



పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుంది

ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటి

రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించాం

విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టాం

## సంధ్య థియేటర్ ఘటన తర్వాత టిక్కెట్ ధరలపై
## ఆ మాట చెప్పింది వాస్తవమే కానీ: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

టిక్కెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని గతంలో చెప్పామన్న మంత్రి



2లో

- ఆ తర్వాత అందరం కూర్చుని మాట్లాడుకుని నిర్ణయాన్ని సవరించినట్లు వెల్లడి
- ధరలు పెంచవలసి వస్తే కార్మికుల సంక్షేమానికి 20 శాతం ఇవ్వాలని షరతు పెట్టామన్న మంత్రి

## కొత్త కార్యాలయానికి ప్రధాని మోదీ...
# మారనున్న పీఎంవో చిరునామా



2లో

- రాయ్‌సీనా హిల్స్ వద్ద సిద్ధమైన ప్రధాని కొత్త కార్యాలయం
- 'సేవా తీర్థ్'గా నామకరణం చేసిన కేంద్ర ప్రభుత్వం

## ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

సమస్యను విశ్లేషిస్తున్న ఇస్రో శాస్త్రవేత్తలు



2లో

నిర్ణీత సమయానికి నింగికెగిసిన పీఎస్ఎల్వీ సీ62

రెండు దశల పాటు సాఫీగా సాగిన రాకెట్ ప్రయాణం




2లో

జియో నుంచి 'పీపుల్-ఫస్ట్'...
## సొంత భాషలో ఏఐ సేవలు

# 2026 అత్యుత్తమ ఏడాదిగా నిలవాలి

- మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు పిలుపు
- గత ఏడాది పనితీరుపై మంత్రులు, కార్యదర్శులతో సీఎం చంద్రబాబు సమీక్ష
- సూపర్ సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగవంతం చేశామన్న సీఎం
- పుష్కరాల్లోగా పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తామని హామీ
- పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానంగా మారింది, 16% వృద్ధిరేట్ లక్ష్యం
- తిరుమల క్షేత్రాన్ని అపవిత్రం చేసే ప్రయత్నాలను తీవ్రంగా ఖండించిన సీఎం



అమరావతి: విధ్వంసమైన వ్యవస్థల నుంచి రాష్ట్రాన్ని తిరిగి సుపరిపాలన దిశగా గాడిలో పెట్టామని, 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. సచివాలయంలో సోమవారం మంత్రులు, కార్యదర్శులు, జిల్లా కలెక్టర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అప్పు తీసుకునే వెసులుబాటు కూడా లేని క్లిష్ట పరిస్థితుల నుంచి, సూపర్ సిక్స్ పథకాల ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా అందించగలిగామని తెలిపారు. ఈ స్ఫూర్తితో 2026లో మరింత కష్టపడి పనిచేసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని పిలుపునిచ్చారు. గత ఏడాదిన్నర కాలంలో సాధించిన ప్రగతిని సీఎం వివరించారు. "తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశాం. స్త్రీశక్తి పథకం కింద మహిళలు 3.5 కోట్ల ఉచిత ప్రయాణాలు చేయగా, దీని కోసం రూ.1,114 కోట్లు ఖర్చు చేశాం. అన్నదాత సుఖీభవ ద్వారా 46 లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు, దీపం 2.0 కింద 2 కోట్ల సిలిండర్ల పంపిణీకి రూ.2,684 కోట్లు వెచ్చించాం. ఏడాదిన్నరలో రూ.50 వేల కోట్ల సామాజిక పెన్షన్లు అందించి సంక్షేమంలో కొత్త మైలురాయిని అధిగమించాం" అని చంద్రబాబు తెలిపారు. మిగతా.. 2లో

## వారు చీకట్లో మిగిలిపోయారు...
# తెలంగాణ మెరిసిపోతోంది

- యాదాద్రి ప్లాంట్ నాలుగో యూనిట్ లో విద్యుత్ ఉత్పత్తి ప్రారంభం
- తెలంగాణ విద్యుత్ రంగంలో మైలురాయి అని కేటీఆర్ కితాబు
- కేసీఆర్ హయాంలోనే రాష్ట్రం మిగులు విద్యుత్ రాష్ట్రంగా మారిందని వ్యాఖ్య



హైదరాబాద్: యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్ నుంచి విద్యుత్ ఉత్పత్తి కావడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎక్స్ వేదికగా స్పందించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే చీకట్లో మునిగిపోతుందని ఆనాడు కొందరు అసత్యాలు ప్రచారం చేశారని... మిగతా.. 2లో

# ఇస్రో రాకెట్ ప్రయోగం విఫలం

ఢిల్లీ: భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ (ఇస్రో) చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలమైంది. తొలి రెండు దశల్లో సాఫీగా సాగిన రాకెట్.. మూడో దశలో గతి తప్పింది. సోమవారం ఉదయం 10.18 గంటలకు శ్రీహరికోట అంతరిక్ష కేంద్రం నుంచి పీఎస్ఎల్వీ సీ62 రాకెట్ నింగికెగిరింది. 18 నిమిషాల ప్రయాణం తర్వాత ఉపగ్రహాలను కక్ష్యలోకి చేర్చాలి. అయితే, సాంకేతిక సమస్య వల్ల రాకెట్ తో సంబంధాలు తెగిపోయాయని ఇస్రో ఛైర్మన్ వి. నారాయణన్ వెల్లడించారు. సమస్యకు గల కారణాలను విశ్లేషిస్తున్నామని, త్వరలోనే పూర్తి వివరాలను వెల్లడిస్తామని ఆయన పేర్కొన్నారు. దేశ రక్షణ రంగానికి అత్యంత కీలకమైన 'ఈఓఎస్-ఎన్1' లేదా 'అన్వేష' ఉపగ్రహంతో పాటు భారత్, యూకే, థాయ్‌లాండ్, బ్రెజిల్, స్పెయిన్, నేపాల్ తదితర దేశాలకు చెందిన మరో 14 చిన్న ఉపగ్రహాలను కూడా ఈ రాకెట్ మోసుకెళ్లింది. అత్యంత కీలకమైన 'అన్వేష' ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టేందుకు చేపట్టిన రాకెట్ ప్రయోగం విఫలం కావడంతో ఇస్రో శాస్త్రవేత్తల్లో నిరాశ వ్యక్తమవుతోంది. కాగా, 2025 మే 18న ప్రయోగించిన పీఎస్ఎల్వీ సీ61 రాకెట్ ప్రయోగం కూడా ఇదేవిధంగా మూడో దశలోనే విఫలమైంది. ఈ ప్రయోగంలో జరిగిన తప్పొప్పులను నిశితంగా పరిశీలించి, పొరపాట్లను సరిదిద్దుకున్నాక చేపట్టిన తాజా ప్రయోగం కూడా ఫెయిలైంది.

### జియో నుంచి 'పీపుల్-ఫస్ట్'...

# సొంత భాషలో ఏఐ సేవలు

ఢిల్లీ: రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత ముఖేశ్ అంబానీ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగంలో సంచలన ప్రకటన చేశారు. జియో త్వరలోనే ఒక 'పీపుల్-ఫస్ట్' (ప్రజలే ప్రథమం) ఏఐ ప్లాట్‌ఫామ్‌ను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. భారత్‌లో, భారత్ కోసం, ప్రపంచం కోసం దీనిని నిర్మిస్తున్నట్లు తెలిపారు. గుజరాత్‌లోని రాజ్‌కోట్‌లో ఆదివారం జరిగిన వైబ్రెంట్ గుజరాత్ రీజనల్ కాన్ఫరెన్స్‌లో ఆయన ఈ కీలక ప్రకటన చేశారు. ఈ కొత్త ప్లాట్‌ఫాం ద్వారా దేశంలోని ప్రతి పౌరుడు, గుజరాత్ నుంచి మొదలుపెట్టి, తమ సొంత భాషలో, తమ సొంత డివైజ్‌పై ఏఐ సేవలను సులభంగా వినియోగించుకోవచ్చని అంబానీ వివరించారు. దీనివల్ల ప్రజల సామర్థ్యం, ఉత్పాదకత గణనీయంగా పెరుగుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. గుజరాత్‌ను భారతదేశంలో ఏఐ రంగంలో అగ్రగామిగా నిలబెడతామని ఆయన ప్రతిజ్ఞ చేశారు. ఈ లక్ష్య సాధన కోసం తీసుకుంటున్న చర్యలను వివరిస్తూ, "జామ్‌నగర్‌లో మనం భారతదేశంలోనే అతిపెద్ద ఏఐ-రెడీ డేటా సెంటర్ నిర్మిస్తున్నాం. దీని ఏకైక లక్ష్యం - ప్రతి భారతీయుడికి సరసమైన ఏఐ అందుబాటులో ఉంచడం" అని అంబానీ స్పష్టం చేశారు. ఈ ఏఐ ప్లాట్‌ఫాం ప్రకటనతో పాటు, గుజరాత్ అభివృద్ధికి రిలయన్స్ కట్టుబడి ఉందని తెలుపుతూ మరో నాలుగు ప్రధాన హామీలను కూడా ఆయన ప్రకటించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో రూ.3.5 లక్షల కోట్లు పెట్టుబడి పెట్టిన రిలయన్స్, రానున్న ఐదేళ్లలో దానిని రెట్టింపు చేసి రూ.7 లక్షల కోట్లకు పెంచుతుందని తెలిపారు. జామ్‌నగర్‌లో ప్రపంచంలోనే అతిపెద్ద ఇంటిగ్రేటెడ్ క్లీన్ ఎనర్జీ ఎకోసిస్టమ్ ఏర్పాటు, కచ్ ప్రాంతాన్ని గ్లోబల్ క్లీన్ ఎనర్జీ హబ్‌గా మార్చడం, 2036 ఒలింపిక్స్‌ను అహ్మదాబాద్‌కు తీసుకురావడంలో ప్రభుత్వానికి సహకరించడం వంటివి ఈ హామీలలో ఉన్నాయి. ఈ సందర్భంగా ప్రధాని మోదీ దార్శనికతను ప్రశంసిస్తూ, "స్వాతంత్ర్య భారత చరిత్రలో ఇప్పుడు న్నంత ఆశ, ఆత్మవిశ్వాసం ఎన్నడూ లేదు" అని పేర్కొన్నారు. గుజరాత్ తమకు కేవలం ఒక ప్రాంతం కాదని, "మా శరీరం, హృదయం, ఆత్మ" అని, "మాది గుజరాతీ కంపెనీ" అని ఆయన భావోద్వేగంగా అన్నారు.

### ఏపీలో 6 రోజుల్లో 52 కిలోమీటర్ల రహదారి నిర్మాణం...

# 4 గిన్నిస్ రికార్డులు నమోదు

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో జాతీయ రహదారి నిర్మాణ పనులు రికార్డు స్థాయిలో దూసుకెళుతున్నాయి. బెంగళూరు-కడప-విజయవాడ ఎకనామిక్ కారిడార్ నిర్మాణంలో భాగంగా నేషనల్ హైవే అథారిటీ (ఎన్‌హెచ్ఏఐ) మరో రెండు గిన్నిస్ రికార్డులను సొంతం చేసుకుంది. కేవలం 6 రోజుల్లో 52 కిలోమీటర్ల (156 లేన్ కిలోమీటర్లు) మేర రహదారిని నిర్మించి ఈ ఘనత సాధించింది. సత్యసాయి జిల్లా పుట్టపర్తి నియోజకవర్గ పరిధిలోని వానవోలు-వంకరకుంట-ఓదులపల్లె సెక్షన్‌లోని ప్యాకేజ్-2, 3 పనుల్లో ఈ రికార్డులు నమోదయ్యాయి. ఈ నెల 6వ తేదీ ఉదయం 10.07 గంటల నుంచి 11వ తేదీ ఉదయం వరకు నిరంతరాయంగా పనులు చేపట్టారు. ఈ క్రమంలో రికార్డు స్థాయిలో 57,500 మెట్రిక్ టన్నుల కాంక్రీటును వేయడం, అత్యంత వేగంగా పేవింగ్ పూర్తి చేయడం ద్వారా రెండు విభాగాల్లో గిన్నిస్ రికార్డులు దక్కాయి. ఈ బృహత్కార్యం కోసం కాంట్రాక్ట్ సంస్థ రాజ్ పథ్ ఇన్ఫ్రాకాన్.. 70 టిప్పర్లు, 5 మిక్సింగ్ ప్లాంట్లు, 17 రోలర్లను వినియోగించింది. పూర్తి నాణ్యతా ప్రమాణాలతో ఈ పనులను పూర్తి చేసినట్లు అధికారులు తెలిపారు. ఇదే సంస్థ గతంలో ఒక్క రోజులో 28.896 లేన్ కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించి రెండు గిన్నిస్ రికార్డులు సాధించింది. తాజా విజయంతో బెంగళూరు-విజయవాడ ఎకనమిక్ కారిడార్‌కు మొత్తంగా నాలుగు గిన్నిస్ రికార్డులు లభించినట్లయింది. ఈ రికార్డు విజయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. ఎన్‌హెచ్ఏఐ, రాష్ట్ర అధికారులు, రాజ్ పథ్ ఇన్ఫ్రాకాన్ సంస్థకు ఆయన అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఎకనామిక్ కారిడార్‌కు సంబంధించిన మిగిలిన పనులను కూడా వేగంగా పూర్తి చేయాలని సూచించారు.

### అమరావతిలో జోరుగా రెండో విడత

# ల్యాండ్ పూలింగ్.. కర్లపూడిలో ప్రారంభం

అమరావతి: ఏపీ రాజధాని అమరావతి రెండో దశ ల్యాండ్ పూలింగ్ ప్రక్రియ ఊపందుకుంటోంది. ఈరోజు పల్నాడు జిల్లాలోని పెదకూరపాడు మండలం కర్లపూడి - లేమల్లె గ్రామాల్లో మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పట్టణాభివృద్ధి మంత్రి నారాయణ ఈ ప్రక్రియను అధికారికంగా ప్రారంభించారు. స్థానిక ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ తో కలిసి నారాయణ రైతుల నుంచి అంగీకార పత్రాలు స్వీకరించారు. తమ వద్దకు వచ్చిన మంత్రి, ఎమ్మెల్యేలకు స్థానికులు ఘనస్వాగతం పలికారు. పూలమాలలు, శాలువాలతో స్వాగతించారు. తమ గ్రామాలను ఈ ప్రాజెక్టుకు ఎంపిక చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకి రైతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ రెండో దశలో మొత్తం 7 గ్రామాల్లో భూసమీకరణ చేపట్టాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో పల్నాడు జిల్లా అమరావతి మండలంలో వైకుంఠపురం, పెదమద్దూరు, ఎండ్రాయి, కర్లపూడి, లేమల్లె... గుంటూరు జిల్లా తుళ్లూరు మండలంలో వడ్డమాను, హరిశ్చంద్రపురం, పెదపరిమి గ్రామాలు ఉన్నాయి. ఇప్పటివరకు 4 గ్రామాల్లో ప్రక్రియ ప్రారంభమైంది (కర్లపూడి-లేమల్లెతో సహా). ఈ భూములను అంతర్జాతీయ విమానాశ్రయం, క్రీడా నగరం (ఇంటర్నేషనల్ స్పోర్ట్స్ సిటీ), స్మార్ట్ పరిశ్రమలు, రైల్వే ట్రాక్, ఇన్నర్ రింగ్ రోడ్ వంటి పెద్ద ప్రాజెక్టుల కోసం ఉపయోగించనున్నట్లు తెలుస్తోంది. మొదటి దశలో 34,000 ఎకరాలు ఇప్పటికే పూల్ అయ్యాయి, ఇప్పుడు ఇంకా విస్తరణతో అమరావతి మరింత పెద్ద నగరంగా మారనుంది.

### కొత్త కార్యాలయానికి ప్రధాని మోదీ...

# మారనున్న పీఎంవో చిరునామా

ఢిల్లీ: భారత ప్రధాని కార్యాలయం (పీఎంవో) చిరునామా త్వరలో మారనుంది. సెంట్రల్ విస్టా రీడెవలప్‌మెంట్ ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన అత్యాధునిక కార్యాలయ భవన సముదాయంలోకి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఈ నెలలోనే మారే అవకాశాలు కనిపిస్తున్నాయి. జనవరి 14 తర్వాత, మకర సంక్రాంతి అనంతరం ఆయన కొత్త కార్యాలయంలోకి ప్రవేశించవచ్చని ప్రభుత్వ వర్గాల సమాచారం మేరకు జాతీయ మీడియాలో కథనాలు వెలువడుతున్నాయి. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి ఢిల్లీలోని సౌత్ బ్లాక్ నుంచే పీఎంవో కార్యకలాపాలు సాగుతుండగా, 78 ఏళ్ల తర్వాత తొలిసారి ఈ కార్యాలయం వేరే చోటుకు మారుతుండటం చారిత్రక ప్రాధాన్యం సంతరించుకుంది. రాయ్‌సీనా హిల్స్‌కు సమీపంలో, దారా షికో రోడ్డులో నిర్మించిన ఈ కొత్త భవన సముదాయానికి 'సేవా తీర్థ్' అని ప్రభుత్వం నామకరణం చేసింది. ఇందులో మొత్తం మూడు భవనాలు ఉన్నాయి. 'సేవా తీర్థ్-1'ను పీఎంవో కోసం, 'సేవా తీర్థ్-2'ను కేబినెట్ సెక్రటేరియట్ కోసం, 'సేవా తీర్థ్-3'ను జాతీయ భద్రతా మండలి (ఎన్ఎస్‌సీఎస్) కోసం కేటాయించారు. ఇప్పటికే కేబినెట్ సెక్రటేరియట్ గత ఏడాది సెప్టెంబర్‌లోనే కొత్త భవనంలోకి మారింది. ఇప్పుడు పీఎంవో కూడా తరలివెళ్లేందుకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్ట్‌మెంట్ పర్యవేక్షణలో లార్సెన్ అండ్ టూబ్రో (ఎల్&టీ) సంస్థ రూ.1,189 కోట్ల వ్యయంతో 24 నెలల్లో ఈ నిర్మాణం పూర్తి చేసింది. పాలనలో అధికారం ('సత్తా') కాకుండా సేవకే ('సేవ') ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పేందుకే ఈ భవనానికి 'సేవా తీర్థ్' అని పేరు పెట్టినట్లు గతంలో కేంద్ర హోంమంత్రి అమిత్ షా ప్రకటించారు. ప్రధాని కార్యాలయం, కేబినెట్ సెక్రటేరియట్, జాతీయ భద్రతా మండలి వంటి కీలక కార్యాలయాలన్నీ ఒకేచోట ఉండటం వల్ల సమన్వయం మెరుగవుతుందని, భద్రత పెరుగుతుందని ప్రభుత్వం భావిస్తోంది. పీఎంవో పూర్తిగా ఖాళీ అయిన తర్వాత చారిత్రక నార్త్,సౌత్ బ్లాకులను 'యుగ యుగీన్ భారత్ సంగ్రహాలయ' పేరుతో జాతీయ మ్యూజియంగా మార్చనున్నారు.

### సంధ్య థియేటర్ ఘటన తర్వాత టిక్కెట్ ధరలపై

## ఆ మాట చెప్పింది వాస్తవమే కానీ: కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

హైదరాబాద్: సినిమా టిక్కెట్ ధరల పెంపుపై తెలంగాణ రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేశారు. సంధ్య థియేటర్ ఘటన అనంతరం టిక్కెట్ ధరల పెంపునకు అనుమతి ఇవ్వబోమని తాను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన మాట వాస్తవమేనని ఆయన అన్నారు. ఆ తర్వాత అందరం కూర్చుని చర్చించి, ఆ నిర్ణయాన్ని సవరించామని తెలిపారు. టిక్కెట్ ధరలు పెంచవలసి వస్తే, 20 శాతం సినిమా కార్మికుల సంక్షేమానికి ఇవ్వాలనే షరతు విధించినట్లు ఆయన పేర్కొన్నారు. ఆ మేరకు కొన్ని సినిమాలకు టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు అవకాశం కల్పించినట్లు చెప్పారు. అయితే, దీనిపై కోర్టు అభ్యంతరం వ్యక్తం చేసిందని గుర్తు చేశారు. నల్గొండ, భువనగిరి జిల్లాలలో పర్యటిస్తున్న సమయంలో ఒక సినిమా టిక్కెట్ ధరలను పెంచుతూ జీవో వచ్చిందని ఆయన తెలిపారు. ఆ సమయంలో తాను మరో కార్యక్రమంలో ఉన్నానని వివరణ ఇచ్చారు. ముఖ్యమంత్రి ఏ శాఖల వ్యవహారాల్లోనూ జోక్యం చేసుకోరని, అందరినీ కలుపుకుని ముందుకు సాగుతారని ఆయన వెల్లడించారు. మంత్రి కోమటిరెడ్డి రెండు రోజుల క్రితం చేసిన వ్యాఖ్యలు చర్చనీయాంశంగా మారాయి. గతంలోనూ, ప్రస్తుతం సినిమా టిక్కెట్ ధరలు పెంచుకునేందుకు తాను ఎప్పుడూ అనుమతి ఇవ్వలేదని ఆయన స్పష్టం చేశారు. సినిమా పరిశ్రమ గురించి పట్టించుకోవడం మానివేశానని కూడా ఆయన వ్యాఖ్యానించారు. సంధ్య థియేటర్ ఘటన తర్వాత బెనిఫిట్ షోలు, సినిమా టిక్కెట్ ధరల పెంపుదల కోసం తన వద్దకు రావొద్దని చెబుతూనే ఉన్నానని ఆయన అన్నారు. దీంతో ఆయన వ్యాఖ్యలతో కొంతమేర గందరగోళం నెలకొంది. తాజాగా తన వివరణతో కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వాతావరణాన్ని తేలికపరిచే ప్రయత్నం చేశారు.

## హిందీని రుద్దాలని చూస్తే తరిమికొడతా

## ఉత్తరాది వలసదారులకు రాజ్ థాకరే వార్నింగ్

ఢిల్లీ: "హిందీ మీ భాష కాదనే విషయాన్ని ఉత్తరప్రదేశ్, బీహార్ వలసదారులు గుర్తుంచుకోవాలి. నాకు భాషపై ద్వేషం లేదు కానీ, దానిని మాపై బలవంతంగా రుద్దాలని చూస్తే మాత్రం తరిమికొడతాను " అని మహారాష్ట్ర నవనిర్మాణ సేన అధ్యక్షుడు రాజ్ థాకరే హెచ్చరించారు. ముంబై మున్సిపల్ ఎన్నికల (దీవీజ) ప్రచారంలో భాగంగా ఆదివారం జరిగిన భారీ బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. దాదాపు 20 ఏళ్ల విరామం తర్వాత థాకరే సోదరులు (రాజ్, ఉద్ధవ్ థాకరే) ఒకే వేదికపైకి వచ్చి మరాఠీ అస్తిత్వ నినాదాన్ని వినిపించారు. జనవరి 15న జరగనున్న ఎన్నికలను 'మరాఠీ మనుషుల ఉనికి కోసం జరుగుతున్న చివరి పోరాటం'గా రాజ్ థాకరే అభివర్ణించారు. అన్ని వైపుల నుంచి జనం వచ్చి మహారాష్ట్ర ప్రయోజనాలను కొల్లగొడుతున్నారని, మన భాషను, భూమిని కాపాడుకోకపోతే మరాఠీ జాతి కనుమరుగవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ముంబైని దక్కించుకోవడానికి ఎందరో ప్రాణత్యాగం చేశారని, వారి సాక్షిగా మరాఠీ ప్రజలందరూ ఏకం కావాలని పిలుపునిచ్చారు. సభలో శివసేన (ఖదీ) నేత ఉద్ధవ్ థాకరే మాట్లాడుతూ.. ముంబైకి పొంచి ఉన్న ముప్పును అడ్డుకోవడమే లక్ష్యంగా తాము చేతులు కలిపామన్నారు. బీజేపీ తన సాంస్కృతిక, ఆర్థిక ఎజెండాతో ముంబైని గుజరాత్‌లో కలిపేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అదానీ వంటి కార్పొరేట్ శక్తులకు నగరాన్ని ధారాదత్తం చేయడమే బీజేపీ అసలు ఉద్దేశమని, అందుకే హిందీని తప్పనిసరి చేసే కుట్రలు చేస్తోందని మండిపడ్డారు. మరాఠీ అస్తిత్వాన్ని ప్రేమించే ప్రతి ఒక్కరూ ఈ పోరాటంలో తమతో కలిసి రావాలని థాకరే సోదరులు విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ ప్రచారంప్రచారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం

హైదరాబాద్: సంక్రాంతి పండగ తరవాత మున్సిపల్ ఎన్నికల ప్రచారానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి శ్రీకారం చుట్టబోతున్నారు. ఈ నెల 16న ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో పర్యటన ప్రారంభిస్తారు. ఈ సందర్భంగా బహిరంగసభలో ప్రసంగిస్తారు. అదేరోజు సదర్‌మాట్ బ్యారేజీ ప్రారంభోత్సవంతో పాటు, చనాఖా-కోర్టా ప్రాజెక్టు సందర్శన, సభ ఉంటుందని కాంగ్రెస్ పార్టీవర్గాలు తెలిపాయి. ఈ కార్యక్రమాలతోనే మున్సిపల్ ఎన్నికల ప్రచారాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించనున్నారు. వాస్తవానికి ఫిబ్రవరి 3న జడ్చర్లలో నిర్వహించే బహిరంగ సభతో ప్రచారం ప్రారంభించాలని అనుకున్నా సమయం సరిపోదని.. అంతకన్నా ముందే జరపాలని తాజాగా నిర్ణయించారు.

శంకుస్థాపనలు.. సభలు..

ఈ నెల 17న జడ్చర్లలో ట్రిపుల్ ఐటీ నిర్మాణానికి, మహబూబ్‌నగర్‌లో అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేసి, ఇదే పట్టణంలో ఏర్పాటుచేసే బహిరంగసభలో ప్రసంగించనున్నారు. 18న పాలేరులో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనల అనంతరం ఖమ్మం పట్టణంలో నిర్వహించే ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తారు. అనంతరం అక్కడే సీపీఐ వందేళ్ల సభలో పాల్గొంటారు. అదేరోజు సాయంత్రం ములుగు జిల్లా మేడారం చేరుకుని, అక్కడ రాత్రి బస చేస్తారు. 19న ఉదయం 6.30 గంటలకు కొత్తగా నిర్మించిన సమ్మక్క-సారలమ్మ గద్దెలను సీఎం ప్రారంభించి మొక్కులు తీర్చుకుని హైదరాబాద్ చేరుకుంటారు. అదేరోజు సాయంత్రం దావోస్‌కు బయలుదేరి వెళతారు. అక్కడినుంచి 25న అమెరికా వెళతారని తెలుస్తోంది. ఫిబ్రవరి ఒకటో తేదీన రేవంత్ తిరిగి హైదరాబాద్‌కు వస్తారని పార్టీవర్గాలు చెబుతున్నాయి. ఈ కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా ధ్రువీకరించలేదు. ఒక్కోచోట లక్ష మందితో సభ: ఫిబ్రవరి 3 నుంచి మళ్లీ ఉమ్మడి జిల్లాల్లో వరసగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సభలు ఏర్పాటు చేయనున్నారు. మున్సిపల్ ఎన్నికలకు హైదరాబాద్ మినహా మిగిలిన 9 ఉమ్మడి జిల్లాల్లో ఒక్కోచోట లక్ష మందితో భారీ బహిరంగ సభ నిర్వహించాలనేది కాంగ్రెస్ ప్రచార వ్యూహం. ఈ సభలను విజయవంతం చేయడానికి ఒక్కో లోక్‌సభ నియోజకవర్గం లేదా ఒక ఉమ్మడి జిల్లా పర్యవేక్షణ బాధ్యతలను ఒక్కో మంత్రికి అప్పగించాలని సీఎం ఇప్పటికే సూచించారు. ఈ మేరకు ఏ జిల్లాకు ఏ మంత్రి అనేది పార్టీ ప్రతిపాదనలు సిద్ధం చేసింది. లోక్‌సభ నియోజకవర్గాలకు కాకుండా.. ఉమ్మడి జిల్లాలకు ప్రస్తుతం ఇన్‌ఛార్జి మంత్రులుగా ఉన్నవారికే సభల పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించాలనే యోచనలో ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (పీసీసీ) ఉన్నట్లు సమాచారం. పీసీసీ రూపొందించిన ప్రతిపాదనలపై ఏఐసీసీ రాష్ట్ర ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్‌రెడ్డితో చర్చించిన తరవాత మంత్రుల జాబితాను విడుదల చేస్తామని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ 'ఈనాడు'కు చెప్పారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం వార్డులు, ఛైర్మన్ పదవులు గెలవాలనే లక్ష్యంతో సభలు, ప్రచార కార్యక్రమాలను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు.

# యువత దుర్భర పరిస్థితుల చూస్తుంటే బాధగా ఉంది

ఎదుర్కొంటున్న దుర్భర పరిస్థితులు చూస్తుంటే బాధగా ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత 8 త్రైమాసికాలకు ఫీజు రీయింబర్స్‌మెంట్లు చెల్లించలేదని, రూ.4,900 కోట్ల విద్యా దీవెన, రూ.2,200 కోట్ల వసతి దీవెన బకాయిలు పేరుకుపోయాయని జగన్ విమర్శించారు. మేనిఫెస్టోలో వాగ్దానం చేసిన... నెలకు రూ.3,000 నిరుద్యోగ భృతి కూడా రెండు సంవత్సరాలుగా చెల్లించకుండా మోసం చేస్తున్నారని మండిపడ్డారు. ఆన్‌లైన్ సర్టిఫికేషన్ కోర్సులు నిలిపివేయడం వల్ల యువత నైపుణ్యాలు పెంచుకునే అవకాశాలు కూడా దూరమవుతున్నాయని ఆయన అన్నారు. ఈ పాలనలో యువత భవిష్యత్తు ప్రమాదంలో పడుతోందని, చంద్రబాబు యువతకు వెన్నుపోటు పొడిచారని జగన్ విమర్శించారు. ఇకనైనా మేల్కొని యువతకు అవసరమైన సహకారం అందించాలని ప్రభుత్వానికి సూచించారు.

# ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టిన అటవీశాఖ

అమరావతి: ప్రకృతి విపత్తుల నుంచి తీరప్రాంతాన్ని రక్షించడం, వాటి వల్ల కలిగే నష్టాన్ని తగ్గించటమే ప్రధాన లక్ష్యంగా రాష్ట్ర అటవీ శాఖ 'గ్రేట్ గ్రీన్ వాల్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ (మహా హరిత కుడ్యం)' ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టింది. అందులో భాగంగా రాష్ట్రంలోని మొత్తం తీరప్రాంతం పొడవునా 5 కిలోమీటర్ల వెడల్పుతో పర్యావరణ కారిడార్ ఏర్పాటు చేయనుంది. పర్యావరణ కారిడార్ ఏర్పాటు చేయనుంది. దీన్ని తీరానికి బయోషీల్డ్‌గా (జీవ రక్షణ కవచం) తీర్చిదిద్దనుంది. మొత్తం మూడు జోన్లతో గ్రేట్ గ్రీన్ వాల్‌ను ఏర్పాటు చేయనుంది. ఇప్పటికే కార్యాచరణ మొదలైంది.

సముద్రమట్టాల పెరుగుదల.. తీరప్రాంత కోత

తీరప్రాంతానికి 5 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న ప్రజలు తరచూ తుపానులు, సునామీలు, వరదలు, సముద్రమట్టం పెరుగుదల, తీరప్రాంత కోత ప్రమాదాలు ఎదుర్కొంటున్నారు. కృష్ణా-గోదావరి డెల్టాల్లోకి ఉప్పు నీరు చొచ్చుకుపోకుండా కాపాడే సహజ రక్షణ కవచాలైన నదీ ముఖద్వారాల పరిసర ప్రాంతాల్లో సముద్రపు కోత తీవ్రంగా ఉంది. దీని వల్ల భూమిని కోల్పోతున్నాం. పర్యావరణ వ్యవస్థలు దెబ్బతింటున్నాయి. వరదలు పెరుగుతున్నాయి. తుపానులు, వరదల వల్ల పంటలు, పశుసంపదతో పాటు మత్స్యకార మౌలిక వసతులకు తీవ్రనష్టం వాటిల్లుతోంది. కలుషిత నీరు, క్షీణిస్తున్న వ్యవసాయ భూములు ఆహార సరఫరా వ్యవస్థను దెబ్బతీస్తున్నాయి. ఈ తరహా సహజ విపత్తుల నుంచి రక్షించేందుకు 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టుకు శ్రీకారం చుట్టారు. గ్రేట్ గ్రీన్ వాల్‌ను పూర్తి చేసి దేశంలోనే ఆదర్శంగా రాష్ట్రాన్ని నిలుపుతామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పదే పదే చెబుతున్నారు.

మూడు జోన్లతో ఏర్పాటు... జోన్-1: సముద్ర దిశ వైపునున్న అంచు (సీవార్డ్ ఎడ్జ్): నదీ ముఖద్వారాల వద్ద మడ అడవులు పెంచుతారు. నదీ ముఖం కాని ప్రాంతాల్లో షెల్టర్ బెల్ట్‌లు (చెట్ల వరసలు లేదా పొదల సమూహం) ఏర్పాటు చేస్తారు. జోన్-2: గాలి నిరోధకాలు (విండ్ బ్రేక్స్): కాలువగట్లపై భారీ ఎత్తున మొక్కలు నాటతారు. రహదారులకు ఇరువైపులా మొక్కలు పెంచుతారుజోన్-3: కమ్యూనిటీ బఫర్: ఆగ్రో ఫారెస్ట్రీ కింద సాగు చేయిస్తారు. ప్రజా భాగస్వామ్యంతో వివిధ ప్రాంతాల్లో పెద్ద ఎత్తున మొక్కలు నాటతారు. ప్రకృతి విపత్తులు, వాతావరణ మార్పుల ముప్పును అధికంగా ఎదుర్కొంటున్న రాష్ట్రాల్లో ఆంధ్రప్రదేశ్ ఒకటి రాష్ట్రంలో తీరప్రాంతానికి 5 కిలోమీటర్ల పరిధిలో నివసిస్తున్న ప్రజలు 33 లక్షల మంది కోతకు గురవుతున్న తీరప్రాంతం 32% మేర సముద్రమట్టాల పెరుగుదల వల్ల ముప్పు ఎదుర్కొంటున్నది 282 గ్రామాలు. 10 లక్షల మంది పైగా ప్రజలు ఆవాసాలు కోల్పోయే ప్రమాదం రాష్ట్రంలో గత 30 ఏళ్లలో ప్రకృతి విపత్తుల కారణంగా వాటిల్లిన ఆర్థిక నష్టం రూ.2.25 లక్షల కోట్లు

# తెలంగాణలో కాంగ్రెస్ కు బీజేపీ ప్రత్యామ్నాయం కాదు...

హైదరాబాద్: తెలంగాణలో బీజేపీ ఎప్పటికీ కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయం కాబోదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో అసలైన రాజకీయ పోరు బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్యే ఉంటుందని ఉద్ఘాటించారు. ఆదిలాబాద్, మెదక్ జిల్లాల ముఖ్య నేతలతో పురపాలక ఎన్నికల సన్నాహక సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ సాధించిన గెలుపు కేవలం గాలివాటం మాత్రమేనని కొట్టిపారేశారు. ఆ సమయంలో దేశవ్యాప్తంగా ఉన్న ప్రత్యేక పరిస్థితుల వల్లే అది సాధ్యమైందని, క్షేత్రస్థాయిలో బీజేపీకి ఎలాంటి బలం లేదని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ సీనియర్ నేతలు ఘోరంగా ఓడిపోయిన విషయాన్ని గుర్తుచేశారు. గడిచిన 24 నెలల కాంగ్రెస్ పాలన పూర్తిగా వైఫల్యాలతో నిండిపోయిందని కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి, అన్ని వర్గాలను మోసం చేసిందని ఆరోపించారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార దుర్వినియోగానికి పాల్పడిందని దుయ్యబట్టారు. క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ వైఫల్యాలను, హామీల వంచనను ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆయన పిలుపునిచ్చారు. కృష్ణా నది జలాల వాటా, ఇతర అంతర్రాష్ట్ర సమస్యల విషయంలో తెలంగాణ ప్రయోజనాలను కాంగ్రెస్ ప్రభుత్వం దెబ్బతీస్తోందని కేటీఆర్ ఆరోపించారు. ఈ విషయంలో బీజేపీ కూడా మౌనంగా ఉంటూ రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్నా పట్టించుకోవడం లేదని విమర్శించారు. ప్రజలు కాంగ్రెస్ 24 నెలల అసమర్థ పాలనను, బీఆర్ఎస్ పదేళ్ల అభివృద్ధిని బేరీజు వేసుకుంటున్నారని తెలిపారు. ఇటీవలి ఉప ఎన్నికలు, పంచాయతీ పోల్స్‌లో ప్రజలు బీఆర్ఎస్ వైపే మొగ్గు చూపుతున్నారని, రాబోయే మున్సిపల్ ఎన్నికల్లోనూ ఇదే పునరావృతం అవుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో సీనియర్ నేత, డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు కూడా పాల్గొన్నారు.

## 2026 అత్యుత్తమ ఏడాదిగా నిలవాలి

## మంత్రులు, అధికారులకు సీఎం చంద్రబాబు పిలుపు

ప్రతిష్ఠాత్మక పోలవరం ప్రాజెక్టును రాబోయే పుష్కరాల్లోగా పూర్తిచేసి జాతికి అంకితం చేస్తామని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. "పోలవరం పూర్తయితే దక్షిణ భారతదేశంలో ఏ రాష్ట్రం మనతో పోటీపడలేదు. ఏటా 3 వేల టీఎంసీల గోదావరి జలాలు సముద్రంలో వృథాగా కలుస్తున్నాయి. పట్టిసీమ ద్వారా కృష్ణా డెల్టాకు నీళ్లిచ్చి, శ్రీశైలంలో నీటిని ఆదా చేసి రాయలసీమకు అందిస్తున్నాం" అని వివరించారు. నల్లమల సాగర్ ప్రాజెక్టు ద్వారా రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు నీరందించవచ్చని, పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వాడుకోవచ్చని సూచించారు. తాను తెలంగాణ ప్రాజెక్టులకు ఎప్పుడూ అడ్డు చెప్పలేదని, రెండు తెలుగు రాష్ట్రాలు గోదావరి జలాలను సమర్థంగా వాడుకోవాలని ఆకాంక్షించారు.

పెట్టుబడులకు ఏపీ గమ్యస్థానం

రాష్ట్రం పెట్టుబడులకు గమ్యస్థానంగా మారిందని చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే రావడం గొప్ప విషయమన్నారు. "గూగుల్ సంస్థ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో విశాఖలో ఏఐ డేటా సెంటర్ ఏర్పాటు చేస్తోంది. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటితో భారీగా ఉద్యోగాలు వస్తాయి. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని, కేంద్రం సహకారంతో రూ.12 వేల కోట్లతో ఆ ప్లాంటును కాపాడుకున్నాం" అని తెలిపారు. గత ఏడాది 12 శాతానికి పైగా వృద్ధి సాధించామని, ఈసారి 16 శాతం వృద్ధిరేటు లక్ష్యంగా పనిచేయాలని అధికారులకు సూచించారు.

తిరుమల పవిత్రతపై దాడిని ఖండిస్తున్నా

కలియుగ వైకుంఠమైన తిరుమల పవిత్రతను దెబ్బతీసేందుకు కొందరు దుర్మార్గపు ప్రయత్నాలు చేస్తున్నారని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. "దేవుడితో కూడా రాజకీయం చేయడం బాధాకరం. కల్తీ నెయ్యితో ప్రసాదాలు తయారు చేయడం, తిరుమలలో ఖాళీ మద్యం సీసాలు పెట్టడం వంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాను. పరకామణిలో దొంగతనం జరిగితే సమర్థించే ప్రయత్నం చేశారు" అని మండిపడ్డారు. ఈ ఏడాది భూ రికార్డుల ప్రక్షాళన పూర్తి చేస్తామని, రిజిస్ట్రేషన్ల ప్రక్రియను టెక్నాలజీతో పారదర్శకంగా మారుస్తామని సీఎం తెలిపారు. సవాళ్లను అధిగమిస్తూ 2026ను అత్యుత్తమ సంవత్సరంగా నిలిపేందుకు మంత్రులు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమష్టిగా కృషి చేయాలని ఆయన కోరారు.

### వారు చీకట్లో మిగిలిపోయారు...

# తెలంగాణ మెరిసిపోతోంది: కేటీఆర్

మొదటి పేజి తరువాయి

ఆ మాటలను తెలంగాణ పటాపంచలు చేసిందని అన్నారు. ఆనాడు అసత్యాలు ప్రచారం చేసిన వారే ఇప్పుడు చీకట్లో మిగిలిపోయారని, తెలంగాణ మాత్రం వెలుగుల్లో మెరిసిపోతోందని చెప్పారు. కేసీఆర్ హయాంలోనే తెలంగాణ విద్యుత్ మిగులు రాష్ట్రంగా మారిందని కేటీఆర్ అన్నాను. దేశంలోనే అతిపెద్ద రాష్ట్ర ప్రభుత్వ అధీనంలోని పవర్ ప్రాజెక్టుల్లో ఒకటైన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ నాలుగో యూనిట్ లో 800 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి కానుందని చెప్పారు. ఇది తెలంగాణ విద్యుత్ రంగంలో పెద్ద మైలురాయి అని అన్నారు. కేసీఆర్ స్వప్నాన్ని సాకారం చేసిన విద్యుత్ శాఖ ఇంజినీర్లు, సిబ్బంది, భాగస్వాములందరికీ అభినందనలు తెలిపారు.

## తల్లిదండ్రులను పట్టించుకోని ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో కోత: సీఎం రేవంత్ రెడ్డి

మొదటి పేజి తరువాయి

ఈ ప్రాంతంలో ప్రత్యేక ప్రతిభావంతులకు జైపాల్ రెడ్డి స్ఫూర్తి. మా ప్రభుత్వంలో ట్రాన్స్‌జెండర్లకు కూడా ప్రభుత్వ ఉద్యోగాలు, ఇందిరమ్మ ఇళ్లు ఇస్తున్నాం. కోఆప్షన్ సభ్యులుగా ట్రాన్స్‌జెండర్‌ను కార్పొరేటర్‌గా నామినేట్ చేయాలని మంత్రులను కోరుతున్నా. అలాగే మున్సిపాలిటీల్లో కోఆప్షన్ సభ్యులుగా నామినేట్ చేయాలి. ట్రాన్స్‌జెండర్ సమస్యలను వాళ్లే చెప్పుకొనే అవకాశం ఇవ్వాలి. ప్రణామ్ కార్యక్రమంతో వృద్ధులను ఆదుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసే ప్రభుత్వ ఉద్యోగుల జీతాల్లో 10 నుంచి 15 శాతం కోత విధిస్తాం. ఈ బడ్జెట్ సమావేశాల్లో బిల్లు తీసుకొస్తున్నాం. తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసేవారిని మనమే దారిలోకి తీసుకురావాలి. కన్నవారి పట్ల బాధ్యత లేనివారికి సమాజంపై ఏం బాధ్యత ఉంటుంది" అని రేవంత్ అన్నారు.

100 ఏళ్ల తర్వాత..

"రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్కరికీ వైద్యం అందించాలనేదే ఈ ప్రభుత్వ లక్ష్యం. తెలంగాణ సమాజం స్వేచ్ఛను, సామాజిక న్యాయం, సమాన అవకాశాన్ని కోరుకుంటుంది దాదాపు వందేళ్ల తర్వాత రాష్ట్రంలో కులగణన జరిగింది. కులాల జనాభా ఆధారంగా నిధులు కేటాయించాలి. మా ఒత్తిడితోనే కేంద్రం కుల గణన చేస్తోంది" అని సీఎం రేవంత్ వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు అడ్లూరి లక్ష్మణ్, రాజనర్సింహ, సీతక్క తదితరులు పాల్గొన్నారు.

### పోలవరం-నల్లమలసాగర్..

# రిట్ పిటిషన్‌ను వెనక్కి తీసుకున్న తెలంగాణ

దిల్లీ: పోలవరం-నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్‌ను తెలంగాణ ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. ఈ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో నేడు విచారణ జరిగింది. తెలంగాణ తరఫున సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. విచారణ అనంతరం తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు. ఆర్టికల్ 131, సివిల్ సూట్ రూపంలో మళ్లీ రావాలని సీజేఐ సూచించారని తెలిపారు. ఆయన సూచన మేరకు పిటిషన్‌ను ఉపసంహరించుకున్నట్లు తెలిపారు. "ఏపీ ప్రభుత్వం నిర్మాణం చేయాలనుకుంటున్న ప్రాజెక్టుపై మా అభ్యంతరాలతో రిట్ పిటిషన్ వేశాం. గత సోమవారం కూడా విచారణ జరిగింది. ఇవాళ అదనంగా మరికొన్ని వాదనలను తెలంగాణ ప్రభుత్వం తరఫున వినిపించాం. కేటాయింపుల కంటే ఎక్కువ నీళ్లు వాడొద్దనేది ముఖ్యమైన అంశం. ఏపీ ప్రభుత్వం అనేకసార్లు ఉల్లంఘనలకు పాల్పడింది. వాటిని సుప్రీంకోర్టు దృష్టికి తీసుకొచ్చాం. స్టాప్ వర్క్ ఆర్డర్‌ను అమలు చేయడం లేదని తెలిపాం. ఏపీకి కేటాయించింది 484.5 టీఎంసీలు.. కానీ ఎక్కువగా ఉపయోగించుకునేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. గోదావరి, కృష్ణా బోర్డులు, అపెక్స్ కౌన్సిల్ అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ముందుకెళ్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లాం. ముందు డిజైన్ చేసినదానికంటే అదనంగా ఏమీ చేయడానికి వీల్లేదని వాదించాం. పోలవరం ప్రాజెక్టు ఒరిజినల్ ఫామ్‌కు అదనంగా మార్పులు చేయడానికి వీల్లేదని వాదనలు వినిపించాం" అని ఉత్తమ్‌కుమార్‌రెడ్డి వెల్లడించారు.

# తెలంగాణ ప్రాజెక్టులకు నేనెప్పుడూ అడ్డు చెప్పలేదు

అమరావతి: రాష్ట్ర ప్రజల ఆశలను నిలబెట్టామని.. వారిలో విశ్వాసాన్ని మళ్లీ కల్పించామని సీఎం చంద్రబాబు అన్నారు. 2025 ఏడాది మంచి ఫలితాలను ఇచ్చిందని చెప్పారు. విధ్వంసమైన వ్యవస్థల నుంచి సుపరిపాలనను గాడిలో పెట్టామన్నారు. సూపర్‌సిక్స్ ద్వారా సంక్షేమం, అభివృద్ధిని వేగంగా చేయగలిగామని.. ఈ ఏడాది కూడా మరింత కష్టించి పని చేద్దామన్నారు. సచివాలయంలో మంత్రులు, కార్యదర్శులతో సీఎం సమీక్ష నిర్వహించారు. జీఎస్‌డీపీ, ఆర్టీజీఎస్, పట్టాదారు పాస్ పుస్తకాలు తదితర అంశాలపై చర్చించారు. తల్లికి వందనం ద్వారా 67 లక్షల మంది విద్యార్థుల తల్లుల ఖాతాల్లో రూ.10,090 కోట్లు జమ చేశామని సీఎం అన్నారు. స్త్రీశక్తి పథకం ద్వారా 3.5కోట్ల మంది మహిళలు ప్రయాణాలు చేశారని.. దీనికోసం ఇప్పటి వరకు రూ.1,114 కోట్ల వ్యయం చేశామని చెప్పారు. అన్నదాత సుఖీభవ కింద 46లక్షల మంది రైతులకు రూ.6,310 కోట్లు ఖాతాల్లో వేశామని వివరించారు. ఏడాదిన్నరలో 50వేల కోట్ల మేర పింఛన్లు అందించడంతో సంక్షేమంలో కొత్త మైలురాయిని సాధించామని సీఎం పేర్కొన్నారు. అమరావతిని శ్మశానం, ఎడారి అని గతంలో హేళన చేశారని.. కానీ ఇదో స్ఫూర్తిదాయక ప్రాజెక్టు అని చంద్రబాబు చెప్పారు. అభివృద్ధిలో రైతులను భాగస్వాములను చేస్తున్నామన్నారు. పోలవరం అద్భుతమైన ప్రాజెక్టు అని.. అది పూర్తయితే దక్షిణ భారతంలో ఏ రాష్ట్రమూ మనతో పోటీ పడలేదని చెప్పారు. నల్లమలసాగర్ ద్వారా రాయలసీమ ప్రాంతంతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు నీరు ఇచ్చే అవకాశం ఉంటుందన్నారు. ఈ ప్రాజెక్టుతో ఎవరికీ నష్టం లేదన్నారు. ఎగువ నుంచి వదిలిన నీళ్లు పోలవరం నుంచి నల్లమల సాగర్‌కు తీసుకెళ్లి వాడుకుంటే తప్పేంటని ప్రశ్నించారు. పోలవరంలో మిగిలిన నీటిని తెలంగాణ కూడా వినియోగించుకునే అవకాశం ఉంటుందన్నారు. ఆ రాష్ట్రంలో ప్రాజెక్టులు కట్టినప్పుడు తానెప్పుడూ అడ్డు చెప్పలేదని సీఎం గుర్తుచేశారు. భోగాపురం ఎయిర్‌పోర్టును త్వరలోనే జాతికి అంకితం చేస్తామన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను కేంద్ర ప్రభుత్వ సహకారంతో కాపాడుకున్నామని వివరించారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల సెంటిమెంట్ అని.. ఆ ప్లాంట్‌ను నిలబెట్టి తీరుతామన్నారు. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయని తెలిపారు. పెట్టుబడులకు డెస్టినేషన్‌గా రాష్ట్రం మారిందన్నారు. ఎస్ఐపీబీ ద్వారా రూ.8.74లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపామని.. వాటి ద్వారా కూడా పెద్దఎత్తున ఉద్యోగాలు వస్తాయన్నారు.

# అమరావతిపై కొందరు అనవసర వివాదాలు సృష్టిస్తున్నారు వెంకయ్యనాయుడు కీలక వ్యాఖ్యలు

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిపై మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. అమరావతి రాష్ట్రంలో మధ్యలో ఉందని... రాష్ట్రానికి గుండెలా పనిచేస్తుందని చెప్పారు. అయితే కొందరు అనవసరంగా వివాదాలు సృష్టిస్తున్నారని, అది తగదని హితవు పలికారు. అమరావతిపై అనవసర రాద్ధాంతాలు వద్దని అన్నారు. తెలుగు రాష్ట్రాలు విడిపోయిన తర్వాత ఏపీకి రాజధాని లేకుండా పోయిందని... అందుకే కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి అమరావతిని రాజధానిగా గుర్తించి, అక్కడ అభివృద్ధి పనులను జోరుగా కొనసాగిస్తున్నాయని చెప్పారు. అమరావతి అంటే కేవలం ఒక చిన్న గ్రామం కాదని... విజయవాడ, గుంటూరు, గన్నవరం, మంగళగిరి ఇలా చుట్టుపక్కల ప్రాంతాలన్నీ కలిసి ఒక పెద్ద నగరంగా మారనుందని తెలిపారు. రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్‌లో స్వర్ణ భారత్ ట్రస్టులో సంక్రాంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ఇంద్రసేనా రెడ్డి, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, హాస్య నటుడు బ్రహ్మానందం, ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు కూడా పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన అదనపు కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరిం చాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి ప్రజల అర్జీలను స్వీకరించారు. ఖమ్మం సారధి నగర్ కు చెందిన ఎస్.కే. అతిర్ 48వ డివిజన్ పరిధిలో తమ ఇంటి ప్రక్కన అనధికారికంగా కారం, పిండి మిల్లు నడుపుతున్నారని, దీనివల్ల తమ ఇంట్లో కుటుంబ సభ్యులకు అనారోగ్య సమస్యలు వస్తున్నాయని, కాలనీ యందు ఉన్న ఈ మిల్లును మార్చాలని దరఖాస్తు చేసుకోగా, ఈఈ పీసీబీకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. వైరా పట్టణం శాంతినగర్ కు చెందిన కే. వేంకటేశ్వర్లు తనకు 69 సంవత్సరాల వయస్సు ఉందని, వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సత్తుపల్లి మండలం రుద్రాక్షపల్లి గ్రామానికి చెందిన కే. రమేష్ సిద్ధారం గ్రామానికి సంబంధించిన రేషన్ షాప్ డీలర్ పోస్ట్ ఖాళీగా ఉన్నట్టు తెలిసిందని, తనకు అర్హత ఉన్నందున ఆ పోస్ట్ మంజూరు చేయాల్సిందిగా కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కల్లూరు సబ్ కలెక్టర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. మధిర మండలం చిలుకూరి గ్రామ నివాసులు గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్టు షాపును రద్దు చేయాలని దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారికి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా స్వామి వివేకానంద జయంతి



కోదాడ, నేటి శుభోదయ ::: భారతదేశ ఔన్నత్యాన్ని, సనాతన భారతీయ ధర్మాన్ని దశదిశలా చాటి విశ్వవ్యాప్తం చేసిన చైతన్యమూర్తి స్వామి వివేకానంద అని తెలుగు రైతు సంఘం రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి కొల్లు వెంకటేశ్వరరావు అన్నారు. సోమవారం కోదాడ తెలుగు రైతు సంఘం కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కొల్లు మాట్లాడుతూ మనదేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి యువతరం చేతుల్లోనే ఉన్నదని, ఆత్మవిశ్వాసం ఉన్నవారు జీవితంలో గొప్ప విజయాలు సాధించగలరని జాగృత పరచిన మహనీయులు స్వామి వివేకానంద అని కొనియాడారు. స్వామి వివేకానంద చిత్ర పటానికి టీడీపీ కోదాడ మాజీ ఇంచార్జి ఓరుగంటి ప్రభాకర్ పూలమాల వేయగా, బీజేపీ సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి వంగవీటి శ్రీనివాస్ పూజాదికాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దొంతగాని రాములు, కట్టెకోజు నాగేంద్రాచారి, గౌని శ్రీనివాస్ గౌడ్, ఓరుగంటి పురుషోత్తం, ముంద్రా అనంతరామయ్య, పిడతల శ్రీనివాస్, పెంటి తరుణ్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# తాపీ సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని:ముత్తారం:నేటి శుభోదయ-12: మంథని పురపాలక సంఘం పరిధిలో గౌతమి తాపీ సంఘం భవన నిర్మాణానికి ఐటి పరిశ్రమల,అసెంబ్లీ వ్యవహారాల మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా శ్రీధర్ బాబు మాట్లాడుతూ... తాపీ మేస్త్రీల సంక్షేమం కోసం 20 లక్షలతో కమ్యూనిటీ హాల్ భవనం నిర్మించడం జరుగుతుందని ఇది వారి సమావేశ మందిరం కు వారి పిల్లల పెళ్లి కార్యక్రమాల కోసం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.భవన నిర్మాణ కార్మికుల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ కార్మికులకు లబ్ధి చేకూరే విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుందన్నారు.అనంతరం ఆ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్లను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి, జిల్లా ఉపాధ్యక్షులు తిరునహరి రాజు,గౌతమి తాపీ సంఘ అధ్యక్షులు బొద్దుల రామ్ నారాయణ,మంథని మండల అధ్యక్షులు శంకర్,బైరి శంకర్,ఎస్కే షరీఫ్, చిప్పబాబు,గడ్డం శంకర్,ఇటిక్యాల సుధాకర్,కనుకుంట్ల బాబు, సుదర్శన్,రమేష్, రాజేశం, దామోదర్, పాల్గొన్నారు.

# పెద్దపులినాగారం గ్రామంలో రోడ్డు ప్రమాదం

### తృటిలో తప్పించుకున్న డబిల్ గూడా గ్రామస్తులు

### గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు లేకపోవడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయి. కుండే కుమార్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కుండే కుమార్ మాట్లాడుతూ.. ఉదయం 4:30 కి గ్రామంలో.. ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది డబిల్ గూడా గ్రామానికి చెందిన ఇద్దరూ వ్యక్తులు కారులో వస్తుండగా ప్రమాదం జరిగిందని అన్నారు.. గ్రామంలో స్పీడ్ బ్రేకర్స్ లేకపోవడం వలన కారు అతివేగంగా రావడంతో గ్రామంలో ఉన్న స్తంభాన్ని ఢీకొనడంతో స్తంభం కింది భాగం పూర్తిగా విరిగిపోవడం జరిగింది కారు మూడు రౌండ్లు తిరిగినట్టుగా తెలిపారు.. ఇంకా ఎన్ని



ఘోరాలు చూడాలి ఎన్నిసార్లు ప్రమాదాలు జరిగినప్పటికీ పట్టించుకునే అధికారులే లేరని తెలిపారు ఇప్పటికైనా గ్రామంలో అధికారులు వెంటనే స్పందించి గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు వేయించవలసిందిగా కోరారు లేదంటే ఒక వారం వరకు చూసి అధికారులు చేయని యెడల బిజెపి పార్టీ తరపున గ్రామంలో స్పీడ్ బ్రేకర్లు వేయించి ప్రమాదాలను అరికడతామని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు కుండే కుమార్ తెలియజేశారు

# భూమి కోల్పోయిన రైతులకు నష్టపరిహారం కల్పించాలి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని ఆకుల మైలారం గ్రామంలో.. గ్రీన్ ఫీల్డ్ రేడియల్ రోడ్డు లో భూమి కోల్పోయిన రైతులకు నష్ట పరిహారం గురించి రెవెన్యూ అధికారులు తో చర్చించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఏర్పుల నరేష్, ఉపసర్పంచ్ అర్చన సురేష్, వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు రైతులు పెద్ద ఎత్తున ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# సాగు ఖర్చులు తగ్గుతూ రైతులకు ఆదాయం పెరగాలి

### - రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు

### రైతులు అవసరం మేరకే యూరియా వినియోగించాలి

### భూసారం కాపాడుకోవడం ప్రతి రైతు బాధ్యత

### చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను ప్రారంభించిన మంత్రి తుమ్మల



ఖమ్మం, రఘునాథపాలెం, నేటి శుభోదయ ::: సాగు ఖర్చులు తగ్గుతూ ఆదాయం పెరిగేలా నూతన పద్ధతులను రైతులు అలవర్చుకోవాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. మంత్రి, సోమవారం రఘునాథపాలెం మండలం చింతగుర్తి గ్రామంలో బేయర్స్ కంపెనీ వ్యవసాయ డ్రోన్ లను స్థానిక సంస్థల అదనపు





కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ వ్యవసాయ డ్రోన్ వినియోగించి పురుగుల మందులు మోతాదులో మాత్రమే చల్లడం ద్వారా భూసారం పెరుగుతుందని, యూరియా వినియోగం తగ్గుతుందని పంటల దిగుబడులు పెరుగుతాయని తెలిపారు. కెమికల్స్ ఉన్న ఎరువులు వాడకం అధికం కావడం వల్ల పురుగుల మందులు అవసరం ఉంటుందని, రైతులు క్రమ పద్ధతిలో సహజ పద్ధతులలో సాగు చేయడం వైపు దృష్టి సారించాలని మంత్రి తెలిపారు. బోగస్ కంపెనీలు హెచ్.డి. విత్తనాల పేరిట నకిలీ విత్తనాలు రైతులకు అందించడం వల్ల చాలా నష్టపోతున్నారని మంత్రి తెలిపారు. వ్యవసాయ డ్రోన్ వాడకంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు శిక్షణ అందించి, వారికి సబ్సిడీపై అందించే ఆలోచన ప్రభుత్వం చేస్తుందని అన్నారు. శాటిలైట్ వినియోగించుకుంటూ తెగులు ఎక్కడ ఉందో గుర్తించి అక్కడ మాత్రమే పురుగుల మందు వినియోగించేలా పైలెట్ ప్రాజెక్టు అగ్రి వాస్ కంపెనీతో అమలు చేస్తున్నామని అన్నారు. మన పంట పొలాల ఆరోగ్య పరిస్థితిల గురించి రైతులు తెలుసుకోవాలని అన్నారు.



సాయిల్ టెస్టింగ్ రికార్డులను అప్ డేట్ చేస్తూ ప్రతి రైతుకు వివరాలు అందించే విధానం ప్రవేశపెడుతున్నామని అన్నారు. రైతులు వ్యవసాయ ఖర్చులు తగ్గించేందుకు ప్రణాళిక బద్ధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి సూచించారు. పంట నాట్లు వేయడం, పురుగుల మందు చల్లడం వంటి అనేక రకాలుగా వ్యవసాయ డ్రోన్ వాడకంపై రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. రైతులు అధికంగా యూరియా వాడితే పంట పండే శక్తి భూమి కోల్పోతుందని, దీనిని రైతులు దృష్టిలో ఉంచుకోవాలని, ప్రతి రైతు తమ భూమి యొక్క ఆరోగ్య పరిస్థితి మెరుగు పర్చుకోవాలని అన్నారు. రైతులకు అవసరమైన మేర యూరియా అందుబాటులో ఉందని, కొంతమంది రైతులు ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల యూరియా వినియోగిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, ఇదే పద్ధతి కొనసాగిస్తే భవిష్యత్తులో ఆ భూములలో గడ్డి కూడా మొలవదని, రైతులను నాశనం చేసే రాజకీయాలు మనకు అవసరం లేదని అన్నారు. ఎరువుల ధరలు క్రమబద్ధీకరణ ఉండాలని కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాయడం జరిగిందని, కాంప్లెక్స్ ధర 1800,యూరియా ధర 260 ఉండటంతో అధికంగా యూరియా వాడటం జరుగుతుందని అన్నారు. రైతులు యూరియా అవసరానికి మించి వినియోగించకుండా అధికారులు ఎప్పటి కప్పుడు అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. మన దగ్గర చిన్న, సన్నకారు రైతులే అధికంగా ఉంటారని, వారికి అనుగుణంగా వ్యవసాయ సాంకేతికత వచ్చే విధంగా కంపెనీలు కృషి చేయాలని మంత్రి తెలిపారు. వరి, పత్తి, మిర్చి పంటల సాగులో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో కొనసాగుతుందని, భవిష్యత్తులో మన భూమి భూసారం కోల్పోకుండా కాపాడుకుంటూ వ్యవసాయం కొనసాగించాలని మంత్రి పేర్కొన్నారు స్థానిక సంస్థల అదనపు



కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ వ్యవసాయ యాంత్రీకరణ ద్వారా పంట దిగుబడులు పెరుగుతున్నాయని అన్నారు. వ్యవసాయ సాగులో యూరియా, పురుగుల మందు వాడకం చాలా తగ్గించాలని అదనపు కలెక్టర్ సూచించారు. డ్రోన్ ల ద్వారా వ్యవసాయ రంగంలో ఎటువంటి లాభాలు ఉంటాయి అనే అంశాలను రైతులకు అవగాహన కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. డ్రోన్ వినియోగం ద్వారా కూలీల కొరత సమస్య తగ్గుతుందని, ఎంత అవసరమో అంతే యూరియా పొలాల్లో వాడటం వల్ల మన భూముల సారం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి ఎం మధుసూదన్, జిల్లా పంచాయతీ అధికారి రాంబాబు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, చింతగుర్తి సర్పంచ్ ప్రియాంక, బైయర్ కంపెనీ ప్రతినిధులు నాయుడు, శివానంద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# చైనా మంజా మృత్యుమాంజా

సాధనాల వీరేంద్ర నేటి శుభోదయ
కూకట్పల్లి జనవరి 12, 2026.



సంకురాతిరొస్తుందంటే
పిల్లలకెంత సంబురం
రంగులపేపరుకు నలువైపులా పోటుబెట్టి
చీపురుపుల్లనో వెదురుబద్దనో
విల్లులా వొంచి వొడుపుగా బిగించి
మెత్తటి మెతుకులు చిదిమో
మైదానో, తుమ్మ బంకనో తోకంటించి
సన్నదారమో.. మొద్దుదారమో.. కట్టి
మైదానాల్లో ఎగరేసిన ఆ...
చిన్నప్పటి పతంగి ఎంతహృద్యం.
రసాయనాలు గాజుపెంకులు
రంగరించిన
యమపాశంలా మాంజా
కృత్రిమతను దెబ్బతీసి
కుత్తుకలు కోసేస్తుంటే
బతుకు చెల్లిన బాల్యాలెన్నో..
దేశీపతంగి దారంతెంపి
విదేశి పతంగి ఎగిరేహోరులో
రాపిడి సలిపి రాలే పతంగులు
తెంపిన కన్నపేగులెన్నో..
ఉబికిన కన్నీరెంతో...
కాసుల వేటో...
దాయాదుల కుట్రో...
బోర్డరు దాటొచ్చిన మాంజా
అంగడి దాటి అవనిలకేగి
బోసినవ్వులను చిదిమేస్తుంటే...,
నుదుటి కుంకుమలు లాగేస్తుంటే
మంజా మజాలో
పండుగ జోరులో
రాలిన ప్రాణాల్ తిరిగొస్తాయా...??
రోధన బరువును దింపేస్తాయా...
(చైనా మాంజాల మూలంగా అకారణంగా అసువులు బాసిన అభాగ్యుల స్మరణలో- చైనా మంజాలను నిషేదించాలని కోరుతూ..)

**కొండూరి. కోటిబాబు**
**హైకోర్టు అడ్వకేట్,**
**ఎస్ పిటియు , హైదరాబాద్.**

# ఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా ముందుకెళ్తాం పాండురంగారెడ్డి

### తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానం - భవిష్యత్ దిశఉద్యమకారుల సంక్షేమమే లక్ష్యంగా "సమగ్ర నివేదిక రూపకల్పన"





( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండల కేంద్రంలోని పాండురంగారెడ్డి మాట్లాడుతూ... ?తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సంక్షేమం మరియు రాష్ట్ర భవిష్యత్ దిశానిర్దేశంపై తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ప్రత్యేక కార్యాచరణను నివేదిక రూపకల్పన చేపట్టిందిని. ఈ సందర్భంగా కమిటీ ప్రతినిధులు కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు, నంగావత్ రాజేష్ నాయక్ తెలంగాణ జాగృతి ములుగు జిల్లా అధ్యక్షుడు, బండారు శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ జాగృతి రాష్ట్ర కార్యదర్శి, శీలం విజయేందర్ కమిటి సభ్యులు విలేఖరులకు ప్రకటనలో వెల్లడించారు. సోమవారం తెలంగాణ వివిద ఉద్యమ సంఘాల కమిటీ సభ్యులతో మరయి ఉద్యమ కారులతో కలసి వారి స్థితి గతులు. పై సమగ్ర నివేదికను తయారు చేస్తున్నామని వారు అన్నారు.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత ఉద్యమకారులుకు వారి ఆకాంక్షలు ఎంతవరకు నెరవేరాయి అనే అంశంపై సమీక్ష స్వరాష్ట్ర సాధన కోసం అలుపెరగని పోరాటం చేసిన ఉద్యమకారుల ప్రస్తుత జీవన స్థితిగతులు, వారికి అందాల్సిన ఫలాలపై దృష్టి సారించడం. తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర అధ్యయనం చేసి, ఉద్యమకారుల భవిష్యత్తుకు భరోసా కల్పించేలా ఒక పక్కా 'బ్లూ ప్రింట్ల (బ్లూ ప్రింట్) ను రూపొందించడం జరుగుతుందని తెలంగాణ ఆత్మగౌరవ ప్రస్థానాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు,



ఉద్యమకారులందరికీ తగిన గుర్తింపు మరియు సంక్షేమం దక్కేలా చూడటమే తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవితక్క ప్రధాన లక్ష్యం అని త్వరలోనే ఇందుకు సంబంధించిన పూర్తి వివరాలను కవితక్క గారు ఏర్పాటు చేసిన స్టీరింగ్ కమిటీకి అందజేస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉండెల్లి బాబూరావు, రమేశ్ నాయక్ తదితరులు పాల్గొన్నారు. కప్పాటి పాండురంగారెడ్డి తెలంగాణ జాగృతి రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు

# గ్రామీణ క్రీడాస్ఫూర్తిని దేశవ్యాప్తం చేయాలి: కెఎల్ఆర్

### విద్యార్థులకు ఉన్నతమైన లక్ష్యాలు ఉండాలి

### వివేకనందుడి చరిత్ర కోసం ఏఐ వాడండి: లక్ష్మారెడ్డి



(నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో కెఎల్ఆర్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నతమైన లక్ష్యాలతో ముందుకు వెళ్లినప్పుడే ఏదైనా



సాధ్యమని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జ్ కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ వివేకనందుడి జయంతి సందర్భంగా మహేశ్వరం మండలం పెండ్యాల గ్రామంలో 25వ సిల్వర్ జూబ్లీ స్వామి వివేకనంద కబడ్డీ ఛాలెంజ్ కప్ ను అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మారెడ్డి... విద్యార్థులకు క్రీడా స్ఫూర్తితోపాటు ఆధునిక టెక్నాలజీపై అవగాహన ఉండాలని కోరారు. ప్రపంచానికి ఆదర్శప్రాయుడైన స్వామి వివేకనంద చరిత్రను నేటి తరం తెలుసుకోవాలన్నారు. ఏఐ ద్వారా వాట్సాప్ ఫిచర్ లో టెక్ట్స్, వాయిస్ మెసేజ్ ఇచ్చిన వెంటనే పూర్తి సమాచారం ఇస్తుందని కిచ్చెన్న సూచించారు. స్కూల్, విద్యార్థులకు అవసరమైన వాటిని ప్రభుత్వం లేదా తన కేఎల్ఆర్ ట్రస్ట్ ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. పేదలు సైతం గొప్పవారిగా మారాలంటే చదువుతోనే సాధ్యమన్నారు. అంతకుముందు మన్సాన్ పల్లి చౌరస్తాలో వివేకనందుడి విగ్రహానికి పూల మాలలు వేసి జయంతిలో పాల్గొన్నారు కాంగ్రెస్ నేతలు, ప్రజాప్రతినిధులు.

# నూతన సర్పంచ్ మరియు ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్లను సత్కరించిన సబితా ఇంద్రారెడ్డి

### ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల మంజూరు కాయ్ కమిషన్లు ఇవ్వాలని వేధిస్తున్న అధికారులపై మండిపడ్డారు సబితా ఇంద్రారెడ్డి



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పరిధిలోని పెద్దపులినాగారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండారి లింగం ముదిరాజ్ గెలుపొందిన సందర్భంగా ఉప సర్పంచ్ మంచే చంద్రకళ పాండు యాదవ్ మరియు వార్డు సభ్యులను అభినందించి శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గ శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ :- బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి లింగంని అలాగే వార్డు సభ్యులను గెలిపించినందుకు పెద్దపులినాగారం గ్రామ ప్రజలకు అభినందనలు తెలిపారు, పెద్దపులి నాగారం గ్రామ అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానన్నారు, అలాగే రాబోయే ఎంపీటీసీ జడ్పిటిసిల ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు..గ్రామ పంచాయతీల అభివృద్ధికై జడ్పీ నిధులు అవసరమని జెడ్పిటిసిలను గెలిపించుకోవడం ద్వారా జిల్లా పరిషత్ నుండి అధిక నిధులు తెచ్చుకొని గ్రామాలను అభివృద్ధి పథంలో నడపవచ్చు అన్నారు.. అలాగే ఇందిరమ్మ ఇళ్ల బిల్లుల మంజూరు కై కమిషన్లు ఇవ్వాలని వేధిస్తున్న అధికారులపై మండిపడ్డారు, ఈ విషయమై కలెక్టర్ తో మాట్లాడతానన్నారు.ఈ కార్యక్రమంలో..బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# మోతుకూరి కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి తుమ్మల



ఏన్కూరు, (నేటి శుభోదయ):: రాజలింగాల గ్రామానికి చెందిన మోతుకూరి గోపాలరావు తండ్రి మాజీ సర్పంచ్ మోతుకూరి పుల్లయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. సోమవారం రాజలింగాల గ్రామంలో జరిగిన దశదినకర్మకు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. మృతుని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. అనంతరం వివిధ పార్టీలకు చెందిన ప్రముఖ నాయకులు నివాళులు అర్పించారు. మాజీ ఎమ్మెల్సీ బాలస్వామి లక్ష్మీనారాయణ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గుత్తా వెంకటేశ్వరరావు, గ్రామ సర్పంచ్ నవీన్, వైరా మాజీ ఎంపీపీ కట్టా కృష్ణార్జున్ రావు,మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోత్ లచ్చి రామ్ నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు స్వర్ణ నరేంద్ర కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మేడ ధర్మారావు, వాసిరెడ్డి నాగేశ్వరరావు, మాదినేని అశోక్, వీరు నాయక్, నన్నే ఖాన్,బీఆర్ఎస్ పార్టీ నాయకులు లాకావత్ గిరిబాబు, ఎల్లంకి సత్యనారాయణ, భూక్యా బాలాజీ, కొనకంచి వెంకటేశ్వర్లు, వాసిరెడ్డి వెంకటేశ్వర్లు, టిడిపి మాజీ మండల అధ్యక్షుడు కొన కంచి రామకృష్ణ, తదితరులు నివాళులర్పించారు.

## కోళ్ల పడకల్ గ్రామంలో సర్పంచ్ చేపంగి ప్రవీణ్ ఆధ్వర్యంలో గ్రామసభ




( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:) : రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని కోళ్ల పడకల గ్రామంలో సర్పంచ్ చేపంగి ప్రవీణ్ మాట్లాడుతూ... నేను సర్పంచ్ గా గెలుపొందిన తర్వాత మొదటి గ్రామ సభను నిర్వహించడం జరిగింది,అందులో ప్రధానంగా నీటి సమస్య,విద్య,వైద్య సమస్యలతో పాటు, లైటింగ్ సమస్య,అండర్ డ్రైనేజి సమస్య,మరియు సీసీ రోడ్ల సమస్యలతో పాటు ఊరిలో ఉన్న ప్రతి దేవాలయానికి ఒక్క కొత్త కళ కల్పిస్తున్న గ్రామ అభివృద్ధికి బాటలు వేయాలి అని ఉప సర్పంచ్ ఆవుల మల్లేష్ ,మరియు వార్డు సభ్యులు,యువకులు మహిళలు గ్రామ సభ దృష్టికి తెలియజేయడం గ్రామ సర్పంచిగా సంతోషిస్తూ,ప్రతి సమస్య పరిష్కారానికి కృషి చేసి,అందరం కలిసి గ్రామని అభివృద్ధి పథంలో నడుపుదాం అని పాలకవర్గ సభ్యులకు,యువకులకు తెలియజేయడం జరిగింది,గ్రామ అభివృద్దే మన అందరి లక్ష్యం కాబట్టి లక్ష్యం వేరవేర్చేందుకు నిరంతరం కృషి చేస్తాను అని విజ్ఞప్తి చేస్తున్నాం,ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి కోళ్లపడకల్ సర్పంచ్ చేపంగి.ప్రవీణ్ ధన్యవాదాలు తెలియజేశారు

## స్వామి వివేకానందుని స్ఫూర్తి కొనసాగించండి చేపంగి ప్రవీణ్

### కోళ్ల పడకల్ గ్రామంలో ఘనంగా స్వామి వివేకానంద 164 వ జయంతి వేడుకలు

### వివేకానందుని ఆదర్శాలు యువతకు మార్గదర్శక కావాలి: కోళ్లపడకల్ సర్పంచ్ చేపంగి ప్రవీణ్



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలో కోళ్ల పడకల్ గ్రామంలో గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ మాట్లాడుతూ..స్వామి వివేకానందుని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో భాగం చేసుకోవాలని,ఆయన చూపిన బాటలో నడవడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన నివాళి అని కోళ్ల పడకల్ గ్రామ సర్పంచ్ చేపంగి ప్రవీణ్ అన్నారు. సోమవారం 'జాతీయ యువజన దినోత్సవం' (నేషనల్ యూత్ డే) సందర్భంగా గ్రామంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ ప్రవీణ్ స్వామి వివేకానంద విగ్రహానికి పూలమాలలు వేసి భక్తిశ్రద్ధలతో నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని నమ్మిన గొప్ప మహనీయుడు వివేకానందుడని కొనియాడారు.యువతలో ఆత్మవిశ్వాసాన్ని,దేశభక్తిని నింపడంలో ఆయన ప్రసంగాలు ఎంతో స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.నేటి తరం యువత వ్యసనాలకు దూరంగా ఉండి,వివేకానందుని ఆశయాలను పాటిస్తూ సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రముఖులు,యువజన సంఘాల సభ్యుల నాయకులు,నూతన పాలకవర్గం సభ్యులు,గ్రామ పెద్దలు, పాల్గొని స్వామి వివేకానంద సేవలను స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కోళ్లపడకల్ సర్పంచ్ చేపంగి.ప్రవీణ్ ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు

## టిపిసిసి ఎస్సీ సెల్ రాష్ట్ర అధ్యక్షుని కలిసిన మహేశ్వరం నియోజకవర్గ నాయకులు



( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం జనవరి 12 :): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం నాయకులు టిపిసిసి ఎస్సి సెల్ రాష్ట్ర అధ్యక్షులు మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవంపల్లి సత్యనారాయణ ని మర్యాదపూర్వకంగా కలిసిన మహేశ్వరం నియోజకవర్గం నాయకులు బేగంపేట్ లోని హొటల్ హరిత రీసెట్ లో నూతనంగా టీపీసీసీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా నియమితులైన మానకొండూరు శాసన సభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆధ్వర్యంలో సన్నాహక సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరణ కార్యక్రమం కోసం రాష్ట్రలోని జిల్లాల ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్,మరియు నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ల తో కలిసి సలహాలు,సూచనలు తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ క్యారగారి శ్రీధర్ మరియు వైస్ చైర్మన్ వత్తుల నారాయణ , ప్రధాన కార్యదర్శి కప్పటి ఆంజనేయులు,తుక్కుగూడ మున్సిపాలిటీ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ కప్పల రాజు,బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ ఎస్సీ డిపార్ట్మెంట్ చైర్మన్ బొల్లపల్లి కుమార్,మహిళా అధ్యక్షురాలు అమృత , మహేశ్వరం మండలం ఆర్గనైజర్ సెక్రెటరీ బొల్లపాక జంగయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూర్ మండల కేంద్రం లోని వీర్ల చెరువు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 12 ( నేటిశుభోదయ)నుండి కొత్త చెరువు పోయే కాలువ (మిర్ర కాలువ)వరకు పోయే కాలువను నక్ష ప్రకారం చూపించమని ఆత్మకూర్ సర్పంచ్ బీసు ధనలక్ష్మి ఇరిగేషన్ జుజు కోరడమైనది. జువ గారు వెంటనే స్పందించి త్వరలో కాల్వ సమస్య ను పూర్తి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బి. ఆర్. ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్,మాజీ జెడ్పిటీసీ ప్రతికంఠం పూర్ణచందర్ రాజు,కోరే. బిక్షపతి, గుండెగాని సత్తయ్య, లోడి శ్రీను, లోడి సోములు,4వ వార్డు మెంబెర్ గడ్డం సతీష్, మహ్మద్.అజీమోద్దీన్, ఎలిమినేటి.ఎలందర్,మాధ సత్తయ్య,తదితరులు పాల్గొన్నారు.

## గృహ జ్యోతి పథకానికి మార్పులు చేర్పులకు ఇంకా అందని ప్రభుత్వ ఉత్తర్వులు



నేటి శుభోదయ వికారాబాద్ 12 జనవరి : గృహ జ్యోతి పథకం కొత్త లబ్ధిదారులు మరియు డేటాలో మార్పులు కోరుతున్న వారి ఎదురుచూపులు ఇంకా కొనసాగుతున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ఎంతో ప్రాధాన్యతతో ప్రవేశపెట్టినప్పటికీ, అమలులో స్పష్టత లేకపోవడం వల్ల చట్టపరమైన ప్రక్రియలు నిలిచిపోయినట్లు తలుస్తోంది. మున్సిపల్ అధికారులను సంప్రదించిన లబ్ధిదారులకు ఇప్పటికీ ఒకే ఒక్క సమాధానం వినిపిస్తోంది – "ఎడిట్ ఆప్షన్ ఇంకా రాలేదు". దాంతో, ఇప్పటికే లబ్ధిని పొందుతున్నవారికే కాకుండా, కొత్తగా ఈ పథకంలో చేరాలనుకునే వారు అసంతృప్తిగా ఉన్నారు. అధికారికంగా ఎలాంటి మార్గదర్శకాలు లేకపోవడం, అలాగే రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ ఎప్పుడు విడుదలవుతుందన్న అనిశ్చితి కారణంగా, ఎడిట్ అవకాశం పండగల తరువాత వస్తుందా లేక ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తరువాత మళ్ళీ నిరవధికంగా ఆగిపోతుందా అన్న ఆందోళనలు ఏర్పడుతున్నాయి. ప్రభుత్వం ఎడిట్ కోసం సాంకేతికంగా సన్నాహాలు చేస్తున్నా, అధికారిక ఉత్తర్వులు లేకపోవడంతో స్థానిక అధికారులు ఏమి చేయలేని స్థితిలో ఉన్నారు. పైగా, మున్సిపల్ ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిన తర్వాత ఎలాంటి మార్పులు చేర్పులు చేయడం సాధ్యపడదనే నిబంధనల నేపథ్యంలో ప్రజలు ప్రస్తుతం తక్కువ సమయాన్ని ఆసరాగా భావిస్తున్నారు.

## స్వామి వివేకానంద 164 వ జయంతి ఘనంగా నేషనల్ యూత్ డే వేడుకలు..

### పాల్గొన్న శేరిలింగంపల్లి బీజేపీ ఇంచార్జ్ రవి కుమార్ యాదవ్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ: స్వామి వివేకానంద 164 వ జయంతి సందర్భంగా మదీనాగూడ మైత్రి నగర్ కమాన్ వద్ద గల స్వామి వివేకానంద విగ్రహనికి హాఫీజ్ పెట్ డివిజన్ అధ్యక్షులు జితేందర్ ,మియాపూర్ డివిజన్ అధ్యక్షుల ఆకుల లక్ష్మణ్ ముదిరాజ్ ల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి శేరిలింగంపల్లి బీజేపీ నాయకులు కార్యకర్తలతో కలిసి నివాళులర్పించిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి రవికుమార్ యాదవ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. యువకులందరికి నేషనల్ యూత్ డే శుభాకాంక్షలు తెలిపారు, మన దేశానికి యువత అమూల్యమైన సంపద, దేశ అభివృద్ధి లో కీలక పాత్ర యువతదే అని అన్నారు,అతి చిన్న వయస్సులో 1893 లో స్వామి వివేకానంద పార్లమెంట్ ఆఫ్ వరల్డ్ రిలీజియన్స్ లో ప్రసంగించి మన దేశ సంస్కృతిని తత్వాన్ని ప్రవేశ పెట్టిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు, ఆయన మనకు ఉపదేశించిన వాఖ్యాలు కెరటం నాకు ఆదర్శం .. లేచి పడుతున్నందుకు కాదు పడినా కూడా లేస్తున్నందుకు, ప్రయత్నం చేసి ఓడిపో కానీ ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు, ఉక్కు సంకల్పం కలిగిన యువత, మందలో ఉండకు వందలో ఉండటానికి ప్రయత్నించు..ఇలాంటి గొప్ప సూక్తులు ఇప్పటికీ స్ఫూర్తి ని అందిస్తూనే ఉన్నాయన్నారు, మనమందరం ఆ యువ వయస్సు నుండి వచ్చిన వాళ్ళమే ప్రతి అడుగు ప్రణాళికాబద్ధంగా తెలివిగా ఉన్నత లక్ష్యాలను సాధించాలని కోరారు,ఈ వయస్సులో మనం ప్రశ్నించే గుణం అమర్చుకోవాలని, దేశ సామాజిక సంస్కరణలు, దేశ అభివృద్ధి యువత చేతుల్లో ఉందన్నారు, దేశంలోని యువత లేకుండా మనం మార్పులు, పురోగతి సాధించలేమని ,ఏ దేశమైనా అభివృద్ధి చెందాలంటే యువతరం భాగస్వామ్యం ఎంతో అవసరమన్నారు, ఒక గోల్ ను ఎంచుకుని ఏకాగ్రతతో దానిని సాధించేవరకు ప్రయత్నిస్తూనే ఉండాలన్నారు,ఈ కార్ర్యమంలో నాయకులు నాగేశ్వర్ గౌడ్, మహేష్ యాదవ్, మాణిక్ రావు, అజిత్ సేనాధిపతి,కోటేశ్వరరావు ,మనోహర్, శ్రీధర్ గౌడ్, విష్ణు ,సత్యనారాయణ రాజు,రవి గౌడ్, రమణయ్య సురేష్, శ్రీనివాస్ యాదవ్ ,, గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్, వర ప్రసాద్, వేణుగోపాల్ రెడ్డి, శివారెడ్డి , విజయేందర్ , పట్టాభిరామ్ శివరాజ్ ముదిరాజ్, వినోద్ యాదవ్ , పవన్, బాబు ముదిరాజ్ , రాము , మహేందర్ యాదవ్ ,ప్రసాద్, రాము యాదవ్ , నగేష్, రెడ్డమ్మ, సాయి,శ్రీనివాస్, నవీన్, రాజు , శ్రీను నాయక్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా స్వామి వివేకానంద జయంతి వేడుకలు




నేటిశుభోదయ-గోకవరం.: గోకవరం మండలం లోని తంటికొండ రోడ్డులోని సీఎండీ కార్యాలయం వద్ద విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, బీజేపీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వివేకానంద చిత్రపటానికి కంబాల శ్రీనివాసరావు, పార్టీ నాయకులు పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడుగా, వేదాంత, యోగతత్వ శాస్త్రములలో అత్యంత ప్రభావము, ప్రఖ్యాత, ఆధ్యాత్మిక కలిగిన వ్యక్తి అన్నారు. అమెరికా, ఇంగ్లాండ్ లో యోగ, వేదాంత శాస్త్రములను తన ఉపన్యాసములు, వాదనల ద్వారా పరిచయము చేసారన్నారు. ఎంతో మంది ఆయనకు శిష్యులయ్యారని, పాశ్చాత్య దేశాలలోకి అడుగు పెట్టిన మొదటి హిందూ సన్యాసి స్వామి వివేకానంద అన్నారు. అతని మరణాంతరం అతను చేసిన సేవలకు గుర్తింపుగా భారత ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని జాతీయ యువజన దినోత్సవంగా ప్రకటించిందన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, పెద్దాడ వెంకన్న దొర, పసల గణేష్, దేశాల నరేష్, దోసపాటి సుబ్బారావు, తాటికొండ సురేష్, మండే గౌతమ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ ఆదం మణికంత, మందపాటి సతీష్, నందూరి దుర్గారావు, సిబ్బంది పాల్గొన్నారు.

## మధిర సేవా సమితి సేవా కార్యక్రమాలలో పాల్గొన్న

### అమ్మ ఫౌండేషన్ చైర్మన్ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి మల్లు నందినివిక్రమార్క




నేటి శుభోదయ ప్రతినిధి 12 జనవరి : మధిర సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకుని ఉత్సాహంగా, అట్టహాసంగా జరగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సతీమణి, అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క హాజరయ్యారు.

**పోటీలో విజేతలకు ఆమె స్వయంగా బహుమతులు అందజేశారు.**

**ఉత్కంఠభరితంగా సాగిన పోటీలో:**



మొదటి బహుమతి: గూడెల్లి త్రివేణి – రూ. 5000
రెండవ బహుమతి: డి. యశోద – రూ. 4000
మూడవ బహుమతి: సూపర్ ఆమనీ – రూ. 35 00
నాల్గవ బహుమతి: శ్రీ రామోజీ రమాదేవి – రూ. 3000
ఐదవ బహుమతి: జి. శ్రేయ – రూ. 2500

ఈ సందర్భంగా మల్లు నందిని విక్రమార్క మాట్లాడుతూ, సంక్రాంతి పండుగకు ముగ్గులు ప్రత్యేక గుర్తింపుగా నిలుస్తాయని, మహిళల టాలెంట్‌ను వెలికితీసే వేదికగా ఇలాంటి పోటీలు పనిచేస్తాయని అభిప్రాయపడ్డారు. ఆడపడుచులు పుట్టింటికి వచ్చి ఇంటిని ముగ్గులతో అలంకరిస్తే అది సంపద చిహ్నంగా భావిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం మహిళా సృజనాత్మకతకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచింది.

## నిమ్మలరామకృష్ణగౌడ్ జన్మదిన సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు, ముగ్గుల పోటీలు..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి..: హాఫీజ్ పేట్ డివిజన్ కి చెందిన బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మల రామకృష్ణ గౌడ్ జన్మదినము ను పురస్కరించుకొని హాఫీజ్ పేట్ పారిశుధ్య కార్మికులకి చీరల పంపిణీ, సుమారు 500 మందికి అన్నదాన కార్యక్రమం లను నిర్వహించారు. అనంతరం నిమ్మల



అరుణ, శాంతి రామకృష్ణ గౌడ్ ల అద్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా మహిళలకి ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించారు. పోటీ లో గెలిచిన విజేతలకి మొదటి బహుమతి గా మిక్సర్ గ్రైండర్ ను పుష్ప, రెండవ బహుమతి గా ప్రేజర్ కుక్కర్ ను సురేఖ, మూడవ బహుమతి మినీ ప్రేజర్ కుక్కర్ ను వాణి లకి అందజేశారు. పోటీలో పాల్గొన్న మహిళలకి చీరలు పంపిణీ చేయడం జరిగింది. ముగ్గుల పోటీలలో పాల్గొన్న చిన్నారుల కి టిఫిన్ బాక్స్ లను బహుమతులు గా అందించారు. అనంతరం నిమ్మల రామకృష్ణగౌడ్ చే కేక్ కట్ చేయించి శాలువాలతో సత్కరించి మిత్రులు, శ్రేయోభిలాషులు, బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిమ్మల వేణు గోపాల్ పటేల్, అరుణ, శాంతి రామకృష్ణ గౌడ్, మేరాజ్, రాజు, నదీం, విఠల్, విజయ్, సోమేష్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ తాజ్ పూర్ గా చేయడమే లక్ష్యంగా పని చేద్దాం

### గ్రామ ప్రజలు , యువత సహకరించాలి

### గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్




యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో జనవరి 12 (నేటి శుభోదయ): భువనగిరి మండల పరిధిలోని తాజ్ పూర్ గ్రామంలో స్వచ్ఛ భారత్ లో భాగంగా స్వచ్ఛ తాజ్ పూర్ లక్ష్యంగా సుమారు క్వింటాలు చెత్త మోయగల తడి చెత్త పొడి చెత్త ట్రాలీ చెత్త డబ్బాలను (డస్ట్ బిన్ ) గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ , ఉపసర్పంచ్ , వార్డు సభ్యులు ఏర్పాటు చేశారు . ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ మాట్లాడుతూ స్వచ్ఛ భారత్ స్వచ్ఛ తాజ్ పూర్ లో భాగంగా ఈ చెత్త డబ్బాలను (డస్ట్ బిన్ ) గ్రామంలో చెత్త సేకరణ వాహనం తిరగడానికి ఇబ్బందిగా ఉన్న గల్లీలలో జనం ఎక్కువగా ఉండే చౌరస్తాలలో అధిక చెత్త జమయ్యే ప్రదేశాలలో ఏర్పాటు చేస్తామని తెలిపారు . గ్రామ ప్రజలు తడి చెత్త పొడి చెత్త ను సూచించిన డబ్బాలలో వేయాలని కోరారు . వాటిని వినియోగించుకోకుండా నిర్లక్ష్యంగా ఎక్కడ పడితే అక్కడ చెత్త చెదారం వేసినచో సీసీ కెమెరా ల ద్వారా పరిశీలించి వారికి గ్రామపంచాయతీ 500 రూపాయల నుండి 1000 రూపాయల వరకు జరిమానా వేయాలని నిర్ణయించడమైనదని తెలిపారు . స్వచ్ఛ తాజ్ పూర్ గ్రామంగా తీర్చిదిద్దాలని లక్ష్యంగా పని చేస్తున్న గ్రామ పంచాయతీ పాలక వర్గానికి , గ్రామ పంచాయతీ సిబ్బందికి గ్రామ ప్రజలు , యువత సహకరించాలని కోరారు .ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం, యువత, గ్రామప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బోనకల్ గ్రామపంచాయతీ ఎన్నికల్లో గెలుపు సందర్భంగా కర్ణగిరి చర్చిలో మొక్కు తీర్చుకున్న ఎస్సీ కాలనీవాసులు

### బోనకల్ గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తాము

### సర్పంచ్ బానోతు జ్యోతి, కొండ



బోనకల్ :: **(నేటి శుభోదయ):** గ్రామపంచాయతీ ఎన్నికల్లో తమ మద్దతుతో సర్పంచ్ అభ్యర్థి బానోతు జ్యోతి ఘన విజయం సాధించడంతో ఆనందోత్సాహాల్లో మునిగిన ఎస్సీ కాలనీవాసులు ఖమ్మం కర్ణగిరి చర్చిలో ప్రత్యేక మొక్కు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల్లో విజయం సాధించిన నేపథ్యంలో దేవునికి కృతజ్ఞతలు తెలియజేస్తూ భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనా కార్యక్రమాలు నిర్వహించి, గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, శాంతి సౌభ్రాతృత్వాలు కొనసాగాలని ఆకాంక్షించారు. నూతనంగా ఎన్నికైన ప్రజాప్రతినిధి ప్రజల ఆశయాలకు అనుగుణంగా పనిచేసి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించాలని ప్రార్థించారు.



ఎస్సీ కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ మొక్కు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామంలో ఐక్యత, సామరస్యం నెలకొని ఉన్నదానికి ఈ కార్యక్రమం నిదర్శనంగా నిలిచిందని పలువురు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బోనకల్ గ్రామ సర్పంచ్ బానోతు జ్యోతి ఉపసర్పంచ్ కొండ పాల్గొని ప్రత్యేక ప్రార్థన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... గ్రామ అభివృద్ధి కోసం మరియు మా గెలుపు కోసం అహర్నిశలు కృషి చేసిన ఎస్సీ కాలనీవాసులకు ధన్యవాదాలు తెలియజేశారు. బోనకల్ గ్రామ ప్రజల ఆశలను నిరాశ పరచకుండా గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం అనంతరం కాలనీవాసులు పరస్పరం శుభాకాంక్షలు తెలుపుకుంటూ, గ్రామంలో అభివృద్ధి పనులు వేగంగా చేపట్టాలని కొత్త ప్రజాప్రతినిధిని కోరారు. ఎన్నికల అనంతరం శాంతియుత వాతావరణంలో నిర్వహించిన ఈ మొక్కు కార్యక్రమం గ్రామంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది... ఈ కార్యక్రమంలో మూడవ వార్డు మెంబర్ అంతోటి శ్రీను, ఆరవ వార్డ్ మెంబర్ అంతోటి సునీత, 11వ వార్డు మెంబర్ ఉప్పర శ్రీను మరియు బోనకల్ గ్రామ ఎస్సీ కాలనీవాసులు కుటుంబ సభ్యులతో కలిసి అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం నిర్వహణ..




శేరిలింగంపల్లి నేటి శుభోదయ ప్రతినిధి.. : శేరిలింగంపల్లి యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం ను నిర్వహించారు, శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని 106వ డివిజన్ లో యువజన కాంగ్రెస్ కార్యవర్గ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో యువ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, సభ్యత్వ విస్తరణ, యువత సమస్యలు, స్థానిక ప్రజలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలపై నాయకులు చర్చించారు రాజకీయాల్లో చురుకుగా పాల్గొనాలని, ప్రజల సమస్యలు తెలుసుకొని పార్టీ ఆలోచనలు ఇంటింటికి చేరేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, రాబోయే కార్యక్రమాలపై కూడా సమావేశంలో వివరమైన చర్చ జరిగింది. కార్యక్రమం ముగింపులో నాయకులు ఐక్యతతో పనిచేస్తామని, యువత శక్తిని ప్రజాసేవకు వినియోగించుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమం లో బడే సంజయ్ రంగారెడ్డి డిస్ట్రిక్ట్ యూత్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి ఇంచార్జి జకేర్, అసెంబ్లీ ప్రెసిడెంట్ , మోసిన్ డిస్ట్రిక్ట్ వైస్ ప్రెసిడెంట్, కే. మహేందర్ డివిజన్ ప్రెసిడెంట్, తదితరులు పాల్గొన్నారు.

# తొమ్మిది రేకుల ప్రీమియం లీగ్ సీజన్--3 ప్రారంభం

## క్రీడలతో మానసిక ఉల్లాసం - సర్పంచ్ కవితా కరుణాకర్ రెడ్డి



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట మండలం తొమ్మిది రేకుల గ్రామంలో నిర్వహిస్తున్న తొమ్మిది రేకుల ప్రీమియం లీగ్ సీజన్--3 క్రికెట్ టోర్నమెంట్‌ను గ్రామ సర్పంచ్ బీసా కవితా కరుణాకర్ రెడ్డి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..సందర్భంగా ఆమె మాట్లాడుతూ, క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దృఢత్వానికి ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారులు ప్రతిభ కనబర్చి, తదుపరి జిల్లా, రాష్ట్ర స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. యువత క్రీడల ద్వారా క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందించుకోవాలని సూచించారు. గ్రామీణ స్థాయిలో ప్రతిభ కనబరిచి జిల్లా, రాష్ట్ర స్థాయిలో రాణించాలని క్రీడాకారులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో మండల సమన్వయ కమిటీ సభ్యుడు బీసా కరుణాకర్ రెడ్డి, ఉపసర్పంచ్ రవి నాయక్, వార్డ్ సభ్యులు పోగుల నర్సింహులు, పోగుల నరేష్, గుత్తి చెంద్రయ్య, కందెన సంతోష శివయ్య, లచ్చి రామ్ నాయక్, సీనియర్ నాయకులు గుత్తి శేఖర్, భీంరెడ్డి సుధాకర్ రెడ్డి, నిర్వాహకులు కానుగుల గణేష్, బీసా సంజీవరెడ్డి, ప్రశాంత్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి, తంగళ్ళపల్లి శివ, సురేష్, రామచంద్రి తదితరులు పాల్గొన్నారు.

# కెనరా బ్యాంకులో సేవలను మెరుగుపరచండి

## బ్యాంకు పక్కన ఏటీఎం ను ప్రజలకు అందుబాటులోకి తీసుకురండి






యాడికి ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత: యాడికి జనవరి 12 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక: మండల కేంద్రంలోని మెయిన్ బజార్ లో ఉన్న కెనరా బ్యాంకు పక్కన ఉన్న కెనరా ఏటీఎం పనిచేయడం లేదు దీనివల్ల ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారుని ,అత్యవసరంగా డబ్బులు కావలసిన వాళ్లు కచ్చితంగా బ్యాంకులోకి రావాల్సిన పరిస్థితి వస్తుంది కనుక ప్రజలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని కెనరా ఏటీఎం తొందరగా మరమ్మతులు చేయవలసిందిగా కోరుతున్నామని యాడికి ఎమ్మార్పీఎస్ నాయకులు కెనరా బ్యాంక్ మేనేజర్ ని కలిసి వినతిపత్రం అందించడం జరిగింది. అలాగే యాడికి కెనరా బ్రాంచ్ నందు డబ్బులు జమ చేయడానికి మరియు డబ్బులు తీసుకోవడానికి వేరువేరు కౌంటర్లు ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నామని,రైతులకు వ్యవసాయ లోన్లు ఇచ్చేటప్పుడు మరియు రెన్యువల్ చేసేటప్పుడు రైతుల సమస్యల దృష్టిలో పెట్టుకొని వారికి ప్రత్యేక కౌంటర్ పెట్టవలసిందిగా కోరారు. పై సమస్యలను పరిగణలోకి తీసుకొని పరిష్కరించాల్సిందిగా తమరి ద్వారా సంబంధిత ఉన్నతాధికారులను కోరుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పాతకుట్ల బాలు మాదిగ,అధికార ప్రతినిధి చిరంజీవి మాదిగ,సూరి మాదిగ తదితరులు పాల్గొన్నారు..

# స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం



నేటి శుభోదయ రాజేంద్రనగర్: స్వామి వివేకానంద 163 వ జయంతి సందర్భంగా రాజేంద్రనగర్ సర్కిల్ కిస్మత్పూర్ లో సోమవారం తల సేమియా రోగంతో బాధపడుతున్న చిన్నారుల కోసం రక్తదాన



శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యుడు నిరుడు శేఖర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్థానిక ప్రాంతాలకు చెందిన యువకులు పెద్ద సంఖ్యలో హాజరై రక్తదానాన్ని చేశారు. ఈ సందర్భంగా వక్తలు మాజీ మండలి చైర్మన్ కనకమామిడి స్వామి గౌడ్,హైకోర్టు న్యాయవాది సుంకరి మౌనిక, సరస్వతి విద్యా మందిరాల కార్యదర్శి బొడ్డు శ్రీనివాస్, రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యుడు భీమార్జున్ రెడ్డి బిజెపి సీనియర్ నాయకులు లంకల శ్రీధర్ రెడ్డి,భాస్కర్ రెడ్డి, మహాలింగం గౌడ్, పవన్ సాయి తదితరులు మాట్లాడుతూ స్వామి వివేకానంద జయంతి సందర్భంగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. తలసేమియా తో బాధపడుతున్న చిన్నారుల కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం హర్షనీయమన్నారు. రక్తదానం వల్ల ముగ్గురి ప్రాణాలను కాపాడిన వారమవుతామన్నారు. ఈ సందర్భంగా రక్తదానం నిర్వహించిన వారికి భగవద్గీత తో పాటు రక్తదాన శిబిర ఏర్పాటు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు స్థానిక ప్రాంతాలకు చెందిన యువకులు బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పేద యువకుడికి హొటల్ సామాగ్రి అందించిన పల్లె బ్రదర్స్

## సామాజిక సేవలో ముందున్న పల్లె బ్రదర్స్



కేశంపేట, నేటి శుభోదయ ప్రతినిధి: కేశంపేట్ మండల కొండారెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఉడిత్యాల లావణ్య-వెంకటేష్‌ల కుమారుడు ఉడిత్యాల శ్రీశైలం స్వయం ఉపాధి కోసం హొటల్ ఏర్పాటు చేసుకునేందుకు సహాయం చేయాలని పల్లె బ్రదర్స్‌ను కోరాడు. అతని కుటుంబ పరిస్థితిని పరిశీలించిన పల్లె బ్రదర్స్ సభ్యులు పల్లె ఆనంద్ కుమార్, పల్లె బాలేశ్వర్ గార్లు హొటల్‌కు అవసరమైన సామాగ్రిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఆనంద్ కుమార్, మాజీ సర్పంచ్ పోలేపోగు రాజు, మాజీ డిప్యూటీ సర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు బండ మల్లేష్, కొండేటి యాదమ్మ జంగయ్య, కానుగుల కీర్తన మహేష్‌తో పాటు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. పేద కుటుంబానికి స్వయం ఉపాధి కల్పించిన పల్లె బ్రదర్స్ సేవలను గ్రామస్తులు ప్రశంసిస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# జిపిఓ షేక్ అజీజ్ మాతృమూర్తి షేక్ పుతీలి బి పార్థివ దేహానికి నివాళులర్పించిన గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్





తిరుమలాయపాలెం జనవరి 12 ( నేటి శుభోదయ): రెవెన్యూ జిపిఓ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు షేక్ అజీజ్ షేక్ గౌస్ అజిజ్ మాతృమూర్తి అయిన ఐనటువంటి షేక్ పుతిలి భీ సోమవారం తెల్లవారుజామున గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. మృతి వార్త తెలుసుకున్న గ్రామ సర్పంచ్ గూడూరు ఉపేందర్, వార్డు సభ్యులు నల్లగట్టు శ్రీనివాస్, కుదరల మధు, ధర్మపురి నాగరాజు, కొత్తపల్లి రవి, ధర్మపురి భవాని, గుండా ఆంజనేయులు, ప్రెస్ క్లబ్ మండల ప్రధాన కార్యదర్శి పప్పుల శ్రీనివాసరావు, ప్రచార కార్యదర్శి గుజ్జ రామకృష్ణ షేక్ పుతిలి బి పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలేసి నివాళులర్పించారు. వారి పవిత్రాత్మకు శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు ఓదార్పు కలుగచేస్తూ మన కాకరవాయి నూతన గ్రామ పంచాయతీ పాలక వర్గం తరుపున నివాళులు అర్పించడం జరిగినది.

# ప్రజావాణికి అధికారులందరూ విధిగా హాజరు కావాలి

## స్పష్టం చేసిన కలెక్టర్ ఇలా త్రిపాఠి గైర్హాజర్ అయిన వారికి మెమోలు జారీ చేయాలని ఆదేశం



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు విధిగా హాజరు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,సబ్ కలెక్టర్లు వికాస్



మహతో,అభిగ్యాన్ మాల్వియా,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావిలతో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు.84 వినతులు అందగా,వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు.అయితే ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు గైర్హాజర్ అయ్యారు.దీనిని గమనించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి,ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం ఒక్కో శాఖ వారీగా అధికారుల హాజరు జాబితాను పరిశీలించారు.ముందస్తు సమాచారం అందించకుండా పలు శాఖల అధికారులు ప్రజావాణికి గైర్హాజరు కావడం పట్ల కలెక్టర్ అసహనం వ్యక్తం చేశారు.సదరు అధికారులకు షోకాజ్ మెమోలు జారీ చేయాలని ఆదేశించారు.ఇది మొదటి తప్పుగా భావించి, మెమోలతోనే సరిపెడుతున్నామని ,ఇక నుండి గైర్హాజర్ అయ్యే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు.అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు.కాగా సాధారణ సమయాల్లోనూ అధికారులు తమతమ కార్యస్థానాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సమర్థవంతంగా సేవలు అందించాలని కలెక్టర్ సూచించారు.ముఖ్యంగా విద్యా,వైద్య రంగాలకు చెందిన అధికారులు,సిబ్బంది సమయపాలనను పాటిస్తూ, సేవాభావంతో విధులు నిర్వర్తించాలని అన్నారు.ఇటీవలే తాను ఆర్మూర్ ఏరియా ఆసుపత్రిని తనిఖీ చేసిన సమయంలో పలువురు విధుల్లో లేని విషయం గమనించడం జరిగిందన్నారు.ఈ తరహా నిర్లక్ష్యాన్ని ఎంతమాత్రం ఉపేక్షించబోమని,విధుల పట్ల అలసత్వం వహించే వారిపై చర్యలు తప్పవని కలెక్టర్ తేల్చి చెప్పారు.మండల ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ,ఆయా కార్యాలయాల పనితీరును,ప్రభుత్వ పథకాలు,సంక్షేమ కార్యక్రమాల అమలును నిశితంగా పర్యవేక్షించాలని,ఎప్పటికప్పుడు నివేదికలు అందించాలని ఆదేశించారు.ఆసుపత్రులలో ప్రజలకు అందుతున్న వైద్య సేవలు, పాఠశాలలు,వసతి గృహాలు,రెసిడెన్షియల్ స్కూళ్ళలో నాణ్యమైన విద్య,పౌష్టికాహారం అందేలా పర్యవేక్షణ జరపాలన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్,ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మీరు చెప్పే అభివృద్ధి అంతా ఇలాంటి గుంటల్లోనే ఉంది

## పోతినేని సుదర్శన్ రావు



మధిర :: **(నేటి శుభోదయ):** సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు. మధిర మున్సిపాలిటీ పరిధిలోని పలు ప్రాంతాలను ఈరోజు సిపిఎం బృందం పరిశీలించింది. అనంతరం సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మాట్లాడుతూ మున్సిపాలిటీ ఎన్నికలు వచ్చేంతవరకు మధిర మున్సిపాలిటీలోని ప్రజలు పాలకులకు గుర్తురావకపోవడం చాలా దురదృష్టకరమని అన్నారు. నిత్యం మధిర పట్టణం కొరకు అది చేస్తాం ఇది చేస్తామని హామీలు ఇవ్వడం తప్ప మధిర మున్సిపాలిటీ ప్రజలకు కొత్తగా ఒరిగింది ఏమీ లేదని అన్నారు. మధిర పట్టణంలోకి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వస్తున్నారు అంటే మధిర ఫ్లై ఓవర్ బ్రిడ్జి పై ఉన్న దుమ్ము ధూళి కూడా లేకుండా మున్సిపల్ కార్మికులతో శుభ్రంగా ఓడిపిస్తున్నారు ఆ ఫ్లైఓవర్ పైన కానీ రోడ్డుపైన కానీ బట్టి విక్రమార్క గారు కాలుతో నడవరు కానీ అంతా శుభ్రంగా ఉండాలని శుభ్రంగా ఉన్న రోడ్లపై కాన్వాయ్ వెళ్లాలని ఆలోచన చేస్తున్నారు. మెయిన్ రోడ్డు ఇక అనుకున్న సందులో గొందులు అన్ని సీసీ రోడ్లు పగలగొట్టి గుంతల మయంగా మారి ఆరు నెలలు గడుస్తున్నప్పటికీ ఆ రోడ్డు గుంటల్లో ప్రజలు తీవ్రమైన నరకయాతన పడుతున్నప్పటికీ వాటిని శుభ్రపరిచే వారికి అండగా నిలబడే అధికార పార్టీ నాయకులు కరువయ్యారు. గుంతల మయంగా మారిన రోడ్లలోకి అంబులెన్స్ సౌకర్యం అందుబాటులో లేక మధిర పట్టణంలో గుండెపోటుతో టీచర్స్ కాలనీకి చెందిన వ్యక్తి మృతి చెందారు. మధిర బంజారా కాలనీలో మహిళలు గుంటలు జారిపడి తీవ్ర గాయాలు పాలయ్యారు. సాక్షాత్తు పోలీస్ ఉద్యోగి గుంటల్లో పడి చెయ్యి విరగగొట్టుకున్నారు. జిలుగుమాడు హై స్కూల్ రోడ్డులో విద్యార్థులు ఉపాధ్యాయులు ఆ గుంటలో పడుతూ లేస్తూ గాయాలతో స్కూలుకి హాజరవుతున్నారు. రైతులు పొలానికి వెళ్లే క్రమంలో వచ్చే క్రమంలో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంచినీటి పైప్లైన్లు మిషన్ భగీరథ నీళ్ల అస్తవ్యస్తమయ్యాయి. రోడ్లు ధ్వంసం కావడంతో మున్సిపాలిటీ నుండి రావాల్సిన చెత్త సేకరించే వాహనాలు కూడా రాలేక పోలేక తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు బజార్లలో వార్డులలో ప్రజలు తిరుగుబాటు చేసి ప్రజలు పడుతున్న అవస్థలు చూసి మీ పైప్ లైన్ పండ్లు మా బజారుకు వద్దు బాబు అని అడ్డు తిరిగి పనులు నిలిపివేసిన సంగతి గుర్తించిన తర్వాత అయినా పనులు త్వరితగతిన పూర్తి చేయాలి అని ఏ ఒక్క నాయకుడు భావించకపోవడం మధిర మున్సిపాలిటీ ప్రజల పట్ల తీవ్ర నిర్లక్ష్యాన్ని తెలియజేస్తుందని అన్నారు. హడావుడిగా ఎన్నికల ముందు వార్డుల వారీగా డబ్బులు కేటాయిస్తున్నాము అభివృద్ధి చేస్తామని ఎన్నికలు దృష్టిలో ఉంచుకొని ప్రకటనలు చేస్తే మధిర పట్టణ ప్రజలు నమ్మే అంత అమాయకులు కాదని అన్నారు. మధిర మున్సిపాలిటీ పరిధిలో మడుపల్లి లో లెదర్ పార్క్ ఏర్పాటు హామీగానే మిగిలిపోయింది. సెంట్రల్ లైటింగ్ సిస్టం. మధిర డంపింగ్ యార్డ్ ఇలా చెప్పుకుంటూ పోతే పెద్ద మొత్తంలో హామీలు మిగిలిపోయి ఉన్నాయి. ఈ హామీలు అమలు చేయడానికి మధిర నియోజకవర్గ ఎమ్మెల్యే గారికి డిప్యూటీ సీఎం గా ఉన్న పదవి సరిపోదా కేవలం మున్సిపాలిటీ వార్డు కౌన్సిలర్లు చైర్మన్ పదవి గెలిస్తేనే అధికార పార్టీ నాయకులు ఈ హామీలను అమలు చేస్తారా? ప్రజలు ఆలోచించి నిత్యం హామీలుతో సంతృప్తి పడకుండా ప్రజా సమస్యలపై చైతన్యవంతంగా పరిష్కరించే వారిని గెలిపించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ పార్టీల పరిశీలన కార్యక్రమంలో పార్టీ డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు డివిజన్ నాయకులు పాపినేని రామ నరసయ్య పట్టణ కార్యదర్శి పడకంటి మురళి మల్లారం మాజీ సర్పంచ్ మందడపు ఉపేంద్ర రావు షేక్ సుకూర్ దోర్నాల విజయ్ షేక్ జానీ స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# తెలంగాణ జైళ్ల శాఖలో సమగ్ర సంస్కరణలు

## డిజిటల్, పునరావాసంలో గణనీయమైన పురోగతి డీజీపీ డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్




హైదరాబాద్, జనవరి 12:**(నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్ర జైళ్ల శాఖలో 2025 సంవత్సరంలో గణనీయమైన సంస్కరణలు, సాంకేతిక పురోగతి, ఖైదీల పునరావాసం మరియు సిబ్బంది సంక్షేమంలో స్పష్టమైన మార్పులు చోటు చేసుకున్నాయని డైరెక్టర్ జనరల్ ఆఫ్ ప్రిజన్స్ డా. సౌమ్య మిశ్రా ఐపీఎస్ తెలిపారు. తెలంగాణ జైళ్ల శాఖ వార్షిక నివేదిక వివరాలను సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వెల్లడించారు. 2025లో మొత్తం జైలు ప్రవేశాలు 11.8 శాతం పెరిగాయని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ నేరాలు (135.6%) మరియు మద్యం తాగి వాహనం నడిపిన కేసులు (152%) అత్యధికంగా పెరిగినట్లు పేర్కొన్నారు. అయితే విదేశీ ఖైదీల



సంఖ్య తగ్గడం గమనార్హమన్నారు. కోర్టు ఉత్పత్తిలో విప్లవాత్మక మార్పు చోటు చేసుకుందని, 2025లో 69.47 శాతం కేసులు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించామని తెలిపారు. ఇది భద్రత, వ్యయం తగ్గింపుతో పాటు న్యాయప్రవేశాన్ని వేగవంతం చేసిందన్నారు. లీగల్ ఎయిడ్ వ్యవస్థ బలోపేతం అయిందని, రాష్ట్ర వ్యాప్తంగా 155 లీగల్ ఎయిడ్ అడ్వకేట్లు, 47 పారా లీగల్ వాలంటీర్లు సేవలందిస్తున్నారని తెలిపారు. జైల్ అదాలత్‌ల ద్వారా 985 మంది ఖైదీలు విడుదలయ్యారని పేర్కొన్నారు. అలాగే పేద ఖైదీలకు బెయిల్ సహాయం పథకం అమలులో తెలంగాణ దేశంలో మొదటి స్థానంలో నిలిచిందని స్పష్టం చేశారు. పునరావాసమే లక్ష్యంగా తెలంగాణ జైళ్ల శాఖ పనిచేస్తోందని, 2025లో 79 శాతం శిక్ష అనుభవిస్తున్న ఖైదీలకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ అందించామని తెలిపారు. జైలు పరిశ్రమల ద్వారా ఖైదీలు రూ.1.63 కోట్లకు పైగా వేతనాలు సంపాదించారని వివరించారు. వడ్డీ లేని రుణాలు ఖైదీలకు అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా నివృత్తి డీ -అడిక్షన్ కేంద్రాలు, సెంటెన్స్ ప్లానింగ్ విధానం, వేస్ట్ టు వెల్త్, తేనెటీగల పెంపకం, పుష్పాల నుంచి అగరబత్తీల తయారీ వంటి వినూత్న కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్య సంరక్షణలో భాగంగా, ప్రతి ఖైదీకి తప్పనిసరి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, 2025లో 379 శస్త్ర చికిత్సలు, అనేక ప్రత్యేక చికిత్సలు, 13 మెడికల్ క్యాంపులు నిర్వహించామని తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవంలో 6,597 మంది ఖైదీలు పాల్గొన్నారు అన్నారు. సాంకేతిక ఆధునీకరణలో భాగంగా సీఐజేఎస్ 2.0 కింద రూ.2.5 కోట్ల విలువైన ఎలక్ట్రానిక్ పరికరాలు, ఐటీ సెల్ ఏర్పాటు, స్వాగతం పోర్టల్, జైళ్ల వెబ్‌సైట్, ఈ-ఆఫీస్, బయోమెట్రిక్ హాజరు వ్యవస్థ అమలులోకి తెచ్చామని తెలిపారు. మౌలిక వసతుల అభివృద్ధిలో సిద్ధిపేట జిల్లా జైలు, కొత్త బ్యారక్స్ పూర్తి, హై సెక్యూరిటీ జైలు మరియు నేషనల్ ప్రిజన్ అకాడమీ ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపినట్లు తెలిపారు. సిబ్బంది సంక్షేమానికి ఆరోగ్య బీమా, రుణాలు, జీతభత్యాల ప్యాకేజీలు, క్రీడా కార్యక్రమాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా తెలంగాణ జైళ్ల శాఖకు ఖైదీల పునరావాసం, సమాజంలో తిరిగి కలపడంలో ఉత్తమ పనితీరుకు స్కోచ్ అవార్డు, అలాగే సెంట్రల్ ప్రిజన్ చెర్లపల్లి -- దేశంలోనే ఉత్తమ పరిశుభ్ర జైలుగా గోల్డ్ మెడల్ లభించిందని తెలిపారు. 7వ అఖిల భారత జైళ్ల డ్యూటీ మీట్‌లో తెలంగాణ అత్యధిక బంగారు పతకాలు సాధించి ఓవరాల్ చాంపియన్షిప్ కైవసం చేసుకుని విజేతగా నిలిచిందని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు అభినందించారని గర్వంగా పేర్కొన్నారు. “తెలంగాణ జైళ్ల శాఖ కేవలం కస్టడీకి పరిమితం కాకుండా, సంస్కరణలు, గౌరవం, సాంకేతికత, పునరావాసం అనే దిశగా ముందుకు సాగుతోంది” అని డీజీపీ డా. సౌమ్య మిశ్రా, ఐపీఎస్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వై రాజేష్ ఇన్స్పెక్టర్ జనరల్ జైళ్ళశాఖ, ఎన్ మురళి బాబు ఇన్స్పెక్టర్ జనరల్ జైళ్ళశాఖ, డిఐజి హైదరాబాద్ రేంజ్ డాక్టర్ డి శ్రీనివాస్ మరియు డీఐజీ వరంగల్ రేంజ్ ఎం సంపత్ లు పాల్గొన్నారు.

# వివేకానంద పాఠశాలలో వివేకానందుని జయంతిని ఘనంగా నిర్వహించిన పాఠశాల యాజమాన్యం



యాడికి జనవరి 12 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండల కేంద్రంలోని కోన రోడ్డులో గల శ్రీ వివేకానంద పాఠశాలలో వివేకానందుని జయంతిని సోమవారం పాఠశాల యాజమాన్యం వారు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్ మాట్లాడుతూ వివేకానందుని ఆశయాలు వివేకానందుని బోధనలు దేశానికి గర్వకారణం అని ఆయన బోధనలు ప్రతి ఒక్కరికి మార్గదర్శకాలని ప్రిన్సిపల్ శైలజ పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ వివేకానందుని ఆశయాలను ప్రజల్లేకి ముందుకు తీసుకెళ్లాలని ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్క పౌరుడు దేశం పట్ల బాధ్యతలు నిర్వహించాలని మేడం శైలజ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వివేకానందుని గురించి సంక్షిప్తంగా ఆమె వివరిస్తూ ఈ విధంగా తెలిపారు. స్వామి వివేకానంద (1863--1902) భారతదేశానికి చెందిన గొప్ప ఆధ్యాత్మిక గురువు, తత్వవేత్త, దేశభక్తుడు. ఆయన అసలు పేరు నరేంద్రనాథ్ దత్తు. 1863 జనవరి 12న కోల్‌కతాలో జన్మించారు.ఆయన గురువు రామకృష్ణ పరమహంస స్వామి వివేకానంద భారతీయ వేదాంత తత్వాన్ని ప్రపంచానికి పరిచయం చేశారు. 1893లో అమెరికాలోని షికాగోలో జరిగిన ప్రపంచ మతాల పార్లమెంట్లో ఆయన చేసిన ప్రసంగం భారతదేశానికి గౌరవాన్ని తీసుకొచ్చింది. “సిస్టర్స్ అండ్ బ్రదర్స్ ఆఫ్ అమెరికా” అని ప్రారంభమైన ఆ ప్రసంగం చరిత్రలో చిరస్థాయిగా నిలిచింది.ఆయన యువతను ఉద్దేశించి “లేచి నిలబడు, లక్ష్యం సాధించే వరకు ఆగకు” అనే సందేశం ఇచ్చారు. దేశాభివృద్ధికి యువతే బలం అని నమ్మారు. 1897లో రామకృష్ణ మిషన్ స్థాపించి, సేవ, విద్య, ఆధ్యాత్మికత ద్వారా సమాజ సేవకు దారితీశారు.స్వామి వివేకానంద ఆలోచనలు నేటికీ యువతకు ప్రేరణగా నిలుస్తున్నాయి.ఆయన జన్మదినమైన జనవరి 12ను భారతదేశంలో జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారు అని ప్రిన్సిపల్ శైలజ ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినీలు పాల్గొనడం జరిగింది..

# మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ కు స్థలం కేటాయిస్తా

## డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ సభ్యులకు హామీ ఇచ్చిన మంత్రి శ్రీధర్ బాబు



మంథని జనవరి12 నేటి శుభోదయ: మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ కు స్థలం, నిధులు మంజూరు చేయిస్తానని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల దుద్దిళ్ల శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు. సోమవారం మంథనిలో పర్యటిస్తున్న మంత్రిని మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోతుకూరి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, మండల కన్వీనర్ మహావది సతీష్ కుమార్, సహాయ కార్యదర్శి మాదర బోయిన కిషన్ యాదవ్, సీనియర్ పాత్రికేయుడు మాటేటి కుమార్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రం అందజేశారు. ఈ విషయంలో సానుకూలంగా స్పందించిన మంత్రి మంథని ఆర్డీఓ సురేష్ ను పిలిచి మంథని డివిజన్ ప్రెస్ క్లబ్ భవన్ కు స్థలం కేటాయించవలసిందిగా ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు మోత్కూరు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి కొడారి మల్లేష్ యాదవ్, ఉపాధ్యక్షుడు జబ్బర్ ఖాన్ తో పాటు చేరాల రవీందర్, మాటేటి కుమార్, రామడుగు సాయి శ్రీనివాస్, నాగెల్లి రాజబాబు, మంథని లక్ష్మణ్, పిఎస్ అశోకన్, ఏగోలపు సంతోష్, అరిగిల్లి నారాయణ, ఆకుల రాజు, సదవలి, శ్రావణ్ కుమార్, శ్రీకాంత్, వాసు, వేణు, రాము, శంకర్, సందీప్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# వివేకానంద జయంతి సందర్భంగా నివాళులు అర్పించిన

## వికారాబాద్ జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షుడు డాక్టర్ కొప్పుల రాజశేఖర్



నేటి శుభోదయ వికారాబాద్ 12 జనవరి : వికారాబాద్‌లో స్వామి వివేకానంద జయంతిని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో భాజపా వికారాబాద్ జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి పాల్గొని స్వామిజికి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వామి వివేకానంద జీవితంలో ఉన్న దేశభక్తి, ధైర్యం, సేవాభావం నేటి యువతకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. స్వామిజి అణగారిన ప్రజల కోసం, సమాజంలో మార్పు కోసం చేసిన కృషిని గుర్తు చేస్తూ, యువత ఆయన సిద్ధాంతాలను ఆచరిస్తే సమాజం ముందుకు సాగుతుందని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు స్వామిజి విగ్రహానికి పుష్పాంజలి ఘటించారు. యువతలో చైతన్యం నింపేలా ఇలాంటి కార్యక్రమాలు అవసరమని పేర్కొన్నారు.

# ఉప్పల శ్రీనివాస్ గుప్తా ను సన్మానించిన అంజయ్య స్వామి

## శ్రీ వాసవి రేణుక ఎల్లమ్మ ఆలయం వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక అందజేత



గజ్వేల్ నియోజకవర్గం 12 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : శ్రీ గౌరీ రేణుక వాసవి బసవ లింగేశ్వరస్వామి వార్షికోత్సవ ఆహ్వానం పత్రిక సోమవారం హైదరాబాద్ లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తాకు అందజేసి ఘనంగా సన్మానించిన ఆధ్యాతిక వేత్త, వాసవి ఉపాసకులు, ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ రాష్ట్ర ధార్మిక పరిషత్ చైర్మన్ డాక్టర్ వంగపల్లి అంజయ్య స్వామి. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా కాచారం శ్రీ గౌరీ రేణుకా బసవలింగేశ్వర స్వామి ఆలయ 29 వ వార్షికోత్సవం, అలాగే అన్నపూర్ణ అన్నసత్రం 30వ వార్షికోత్సవం వేడుకలు, శివపార్వతుల కళ్యాణం, రేణుక జమదగ్ని కళ్యాణం, వాసవి మాతకు కుంకుమార్చన, రుద్ర యాగం, వివిధ ప్రత్యేక పూజలు 1-02-2026 తేదీ ఆదివారం రోజున నిర్వహించే కార్యక్రమానికి రావాల్సిందిగా ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగిందని అన్నారు...

# మంథని లో ముదిరాజ్ కుల సంఘం భవనానికి నిధులు కేటాయించాలి

## మంత్రి శ్రీధర్ బాబు కు వినతి పత్రంలో ముదిరాజ్ సంఘం నాయకులు



మంథని, జనవరి-12 నేటి శుభోదయ: మంథని లో ముదిరాజ్ కుల సంఘం భవన నిర్మాణానికి నిధులు కేటాయించాలని సోమవారం రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు ముదిరాజ్ సంఘం నాయకులు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ మంథని లో ముదిరాజ్ కుల సంఘం భవనం లేదని, వెంటనే నిర్మాణం కేటాయించాలని వినతి పత్రం అందజేయడం జరిగిందని, దీనికి వెంటనే మంత్రి సానుకూలంగా స్పందించి తొందర లో సాంక్షన్ చేపిస్తానని హామీ ఇచ్చారన్నారు. స్పందించిన మంత్రికి ముదిరాజు కుల సంఘాల నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం నాయకులు, ముత్తారం మాజీ జడ్పీటీసీ చొప్పరి సదానందం,మంథని మాజీ వైస్ ఎంపీపీ మంథని ఉదరి శంకర్, మంథని పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పోలు శివ, యువజన కాంగ్రెస్ మంథని మండల అధ్యక్షులు సాదుల శ్రీకాంత్, ముదిరాజ్ కుల సంఘం నాయుకులు పాల్గొన్నారు.

# వివేకానంద బోధన లు యువతకు ఆదర్శం



ఏన్కూర్, (నేటి శుభోదయ):: స్వామి వివేకానంద బోధనలు నేటి తరానికి ఆదర్శమని బిజెపి పార్టీ సీనియర్ నాయకులు నరుకుల వెంకటేశ్వర్లు అన్నారు. ఏన్కూర్ మండల పరిధిలోని రాజ లింగాల గ్రామంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరుకుల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.... వివేకానంద బోధనలు యువత ఆదర్శంగా తీసుకుని ఆయన అడుగుజాడల్లో నడవాలని సూచించారు. మానవాళి ఉన్నంతవరకు వివేకానందుడు అందరి కి స్ఫూర్తి వంతుడుగా నిలిచిపోతారని ,భారతదేశ ఆధ్యాత్మిక శక్తిని ప్రపంచానికి చాటి చెప్పిన మహా తత్వ వేత్తవని కొనియాడారు. దేశానికి యువతే అతిపెద్ద బలం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత గ్రామ పెద్ద నల్లమోతు వెంకట బాబు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ప్రజల్లో అవగాహన పెంపొందించాలి

## కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను విధిగా పాటిస్తూ,ప్రమాదాల బారిన పడకుండా స్వీయ జాగ్రత్తలు పాటించేలా చూడాలన్నారు.రోడ్డు భద్రతా మాసోత్సవాలను పురస్కరించుకుని సమీకృత జిల్లా



కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో సోమవారం కలెక్టర్ అధ్యక్షతన అధికారులకు,సిబ్బందికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రోడ్డు ప్రమాదాలకు సంబంధించిన పలు వీడియోలను ప్రదర్శిస్తూ,పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా రవాణా శాఖ అధికారి ఉమా మహేశ్వర్ రావు అవగాహన కల్పించారు.జిల్లాలో 2024 సంవత్సరంలో 856 ప్రమాదాలు చోటుచేసుకుని 351 మంది మృతి చెందగా,2025 నవంబర్ మాసాంతానికి 815 రోడ్డు దుర్ఘటనల్లో 280 మంది ప్రాణాలు కోల్పోయారని అన్నారు.ముఖ్యంగా అజాగ్రత్తగా,నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాల బారిన పడుతున్నారని,ఎక్కువగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నియంత్రణ కోసం సంబంధిత శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో,సమిష్టిగా కృషి చేయాలన్నారు.ఈ నెలాఖరు వరకు కొనసాగనున్న జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలను పూర్తి స్థాయిలో విజయవంతం చేసేలా కార్యక్రమాలు అమలు చేయాలన్నారు.అతి వేగం,తాగి వాహనాలు నడపడం,సీట్ బెల్ట్,హెల్మెట్ ధరించకుండా వాహనాలు నడపడం వల్ల కలిగే అనర్థాలను తెలియజేస్తూ విద్యార్థులకు,వాహన డ్రైవర్లకు,ప్రజలకు అవగాహన పెంపొందేలా విరివిగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. ముఖ్యంగా పాఠశాలలు,కళాశాలలలో విద్యార్థులకు రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన కల్పించాలని సూచించారు. ప్రమాదాల తీవ్రతను నిలువరించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, తద్వారా ఎన్నో విలువైన నిండు ప్రాణాలను కాపాడగల్గుతామని అన్నారు.అధికారులు అంకితభావంతో కృషి చేస్తూ నిజామాబాద్ ను ప్రమాద రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియా,ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావి,జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,హౌసింగ్ పీ.డీ పవన్ కుమార్,ఆర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్ రెడ్డి,ఎం.వీ.ఐ కిరణ్ కుమార్,హర్ష తదితరులు పాల్గొన్నారు.

# వేగవంతంగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు

## ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క పనుల ప్రగతిపై వీ.సీ ద్వారా కలెక్టర్లతో సమీక్ష




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: తెలంగాణ సమాజం ప్రపంచంతో పోటీపడే విధంగా అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నెలకొల్పుతున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తయ్యేలా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లుభట్టి విక్రమార్క సూచించారు.సోమవారం ఆయన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు తదితరులతో కలిసి ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలల నిర్మాణ పనుల ప్రగతిపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లతో సమీక్ష జరిపారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుండి కలెక్టర్ ఇలా త్రిపాఠి,అదనపు కలెక్టర్లు అంకిత్,కిరణ్ కుమార్,సబ్ కలెక్టర్లు వికాస్ మహతో,అభిగ్యాన్ మాల్వియా,ట్రైనీ కలెక్టర్ కరోలినా చింగ్తియాన్ మావీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఒక్కో జిల్లా వారీగా యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాల స్థితిగతుల గురించి డిప్యూటీ సీఎం వివరాలు అడిగి



తెలుసుకున్నారు.జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో ఏ వేదికలైనా కూడా తెలంగాణ ప్రాంత విద్యార్థులు ప్రతిభా,పాటవాలను ప్రదర్శించి ఉజ్వల భవిష్యత్తు పొందాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళను మంజూరు చేసిందని అన్నారు.అంతర్జాతీయ స్థాయి ప్రమాణాలతో కూడిన విద్యా బోధన,అధునాతన సాంకేతిక పరిజ్ఞానం,అన్ని రకాల మౌలిక సదుపాయాలతో ఈ విద్యా సంస్థలను ఆదర్శంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులను వెచ్చిస్తోందని తెలిపారు.ఎస్సీ,ఎస్టీ,బీ.సీ అనే విభజన రేఖలను చేరిపివేస్తూ,అన్ని వర్గాల వారు ఒకే చోట నాణ్యతతో కూడిన విద్యా వసతి పొందేలా సమీకృత రెసిడెన్షియల్ పాఠశాలలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు.దీనిని దృష్టిలో పెట్టుకుని వీటి నిర్మాణాలు త్వరితగతిన జరిగేలా కలెక్టర్లు ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని సూచించారు. మంజూరీలు తెలుపబడిన చోట అన్ని సెగ్మెంట్లలో తక్షణమే పనులు ప్రారంభం అయ్యేలా చూడాలని,ఎక్కడైనా భూసేకరణ సమస్యలు ఉంటే ఉన్నతాధికారుల దృష్టికి తెచ్చి పరిష్కరించుకోవాలని దిశానిర్దేశం చేశారు.పనులకు శ్రీకారం చుట్టిన జిల్లాలలో క్రమం తప్పకుండా పనుల ప్రగతిని క్షేత్రస్థాయి సందర్శన ద్వారా పర్యవేక్షించాలని అన్నారు.యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు నిధులు సిద్ధంగా ఉన్నాయని,మైల్ స్టోన్ ప్రకారం పనులు జరుగుతూ,నిర్దేశిత గడువు లోపు పూర్తయ్యేలా మిషన్ మోడ్ లో కృషి చేయాలన్నారు.బిల్లుల చెల్లింపులలో ఎంతమాత్రం ఇబ్బంది ఉండదని,ప్రతి పక్షం రోజులకు ఒకసారి బిల్లులు చెల్లించేలా చర్యలు తీసుకున్నామని ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.చారిత్రాత్మకంగా నిలువనున్న ఈ సమీకృత విద్యా సంస్థల నిర్మాణాలు నాణ్యతతో,నిర్దేశిత ప్రమాణాల మేరకు పూర్తయ్యేలా చొరవ చూపాలన్నారు.వివిధ దశలలో నాణ్యతను తనిఖీ చేసేందుకు ప్రత్యేకంగా థర్డ్ పార్టీ ఇన్స్ పెక్షన్ టీంలను ఏర్పాటు చేస్తామని అన్నారు.ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు మాట్లాడుతూ..యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ళ నిర్మాణాలకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నందున సకాలంలో వీటి నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు సూచించారు.ఎక్కడైనా స్థల సేకరణ విషయమై ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తేవాలని,వాటిని తక్షణమే పరిష్కరించడం జరుగుతుందన్నారు.వీడియో కాన్ఫరెన్స్ లో మేనేజింగ్ డైరెక్టర్ గణపతిరెడ్డి,సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వెల్జాల్ లో విపీఎల్ 12 సీజన్ క్రికెట్ ప్రారంభం

## మాజీ ఎంపీపీ సివిల్ శ్రీనివాస్ యాదవ్, -సర్పంచ్ వారానసి రాములమ్మ,వెంకటేష్



జనవరి 12 నేటిశుభోదయ ప్రతినిధి: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నంత పాఠశాల ఆవరణంలోని నిర్వహిస్తున్న విపీఎల్ క్రికెట్ వెల్జాల్ ప్రీమియర్ లీగ్ సిజన్ 12 క్రికెట్ టోర్నమెంట్ను బిఆర్ఎస్ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ సివిల్ శ్రీనివాస్ యాదవ్,సర్పంచ్ వారానసి రాములమ్మ వెంకటేష్ ప్రారంభించారు.అనంతరం ప్రారంభకార్యక్రమంలో భాగంగా క్రీడాకారులను పరిచయం చేసుకుని



శుభాకాంక్షలు తెలిపారు.మైదానంలో టాస్ వేసి మొదటి మ్యాచ్‌ను ప్రారంభించారు.అనంతరం క్రీడాకారులతో, కాసేపు బ్యాటింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహ పరిచారు.ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ సివిల్ శ్రీనివాస్ యాదవ్, సర్పంచ్ వారానసి రాములమ్మ,వెంకటేష్ మాట్లాడుతూ యువతను క్రీడల వైపు ప్రోత్సహించడమే లక్ష్యంగా ఇటువంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. క్రీడల ద్వారా శారీరక ఆరోగ్యంతో పాటు మానసిక దృఢత్వం కూడా పెరుగుతుందని పేర్కొన్నారు. క్రీడలు యువతలో శారీరక దృఢత్వంతో పాటు క్రమ శిక్షణ సమన్వయం నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయన్నారు.క్రికెట్ టోర్నీ వంటి పోటీలు గ్రామీణ స్థాయి క్రీడా ప్రతిభను వెలికితీయడంలో ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఏర్పాటు చేసిన ఇట్టి క్రికెట్ టోర్నీ ని నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. యువత చదువుతో పాటు క్రీడల్లోనూ ముందుకు సాగాలని క్రీడాకారులకు అన్ని విధాలా సహకరిస్తుందని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాజీ కోఆప్షన్ సభ్యులు ముజీబ్ రహీమాన్, ఉపసర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్ గుప్తా,మండల సింగల్ విండో మాజీ వైస్ చైర్మన్ కున రవికుమార్ గుప్తా, వార్డ్ సభ్యులు కవిత భాస్కర్, ఆంజనేయులు, శేఖర్, శ్రీశైలం, సుభాన్, శ్రీరాములు,రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్,పెంటయ్య,ప్రకాష్ గౌడ్, పంచాయతి కార్యదర్శి శరత్ కుమార్ గుప్తా, వెల్జాల్ ప్రీమియర్ లీగ్ క్రీడాకారులు. గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# సోమనాథ్ స్వాభిమాన్ పర్వం -2026

## సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ వేడుకల సందర్భంగా, వెయ్యేండ్లు మతోన్మాద మూకల దాడిని ఎదురొడ్డి నిలిచిన సోమనాథ్ ఆలయం.



గజ్వేల్ నియోజకవర్గం 12 జనవరి 2026 : నేటి శుభోదయ: గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ బిజెపి అధ్యక్షులు దేవులపల్లి మనోహర్ యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ఓంకార మంత్రోచ్చారణలో పాల్గొన్న గజ్వేల్ పట్టణ బిజెపి నాయకులు. ఈ సందర్భంగా దేవులపల్లి మనోహర్ యాదవ్ మాట్లాడుతూ 1026 జనవరిలో గజినీ మమ్మద్ అమర్నాథ్ సోమనాథ్ ఆలయంపై దాడిచేయాగ ఈ యొక్క ఆలయాన్ని పునరుద్ధరించబడి వెయ్యి సంవత్సరాలు నుండి పూజలు అందుకుంటున్న సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపు మేరకు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధి స్థానిక 06 వార్డు లో బిజెపి గజ్వేల్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శివాలయంలో ఓంకార మంత్రాన్ని పటిశీచి, అభిషేకం అర్చనలు పూజలు హారతులు నిర్వహించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు ఎల్లు రామ్ రెడ్డి, నందన్ గౌడ్, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, కమ్మరి శ్రీను బిజెపి నాయకులు ఉప్పల మధుసూదన్, కుడిక్యాల రాములు, మన్నే శశిధర్ రెడ్డి, సుభాష్ చంద్రబోస్, రామచంద్ర చారి, నత్తి శివకుమార్, చెప్యాల వెంకట్ రెడ్డి, నాయిని సందీప్ కుమార్, మడుగురి నరసింహ ముదిరాజ్, బారు అరవింద్, మంద వెంకట్, సత్యనారాయణ గుల్లపల్లి కుమార్, వడ్డేపల్లి ప్రసాద్, నత్తి శివకుమార్, కాశమైన సందీప్ కుమార్, కొన్నే రాజశేఖర్ రెడ్డి, బైరి రవి, రేవంతుల సురేష్, రేవంతుల రవి, గడియారం రాజేశ్వర్ చారి, వ్యాసబట్టు వేణు గోపాల్, సూర్యారావు, కుంకుమార్ రాణి, భక్త మాల , స్వరాజ్ లక్ష్మి, ఆలేటి సుమతి, మంతూరిమమత, తదితరులు పాల్గొన్నారు.

## కందులు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అధికారులు

### కార్యక్రమంలో పాల్గొన్న మండల తెలుగుదేశం నాయకులు



యాడికి జనవరి 12 **(నేటి శుభోదయ):** మండలంలోని వేములపాడు సొసైటీ నందు మద్దతు ధరకు కంది కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ప్రారంభించడం జరిగింది.ఈ కార్యక్రమం వేములపాడు సొసైటీ అధ్యక్షులు నాగమునిరెడ్డి అధ్యక్షతన ప్రారంభించడం జరిగింది.రైతు పండించిన పంటలు దళారుల చేతులలో మోసపోకుండా ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకే కొనుగోలు చేయడం వల్ల రైతులకు తాము పండించిన పంటలకు న్యాయం జరిగినట్లు అవుతుందని తెలియజేయడం జరిగినది.రైతులు ముందుగా రైతు సేవా కేంద్రంలో తమ వివరాలను ఆన్లైన్లో నమోదు చేసుకున్న తర్వాత మాత్రమే సొసైటీకి తీసుకురావాలని,కందులు ఇచ్చిన 10 రోజులలో తమ ఖాతాకు డబ్బు జమచేయడం జరుగుతుందని తెలియజేయడమైంది.కంది ప్రభుత్వ మద్దతు ధర ఒక క్వింటాకు రూ.8000/- రూపాయల ప్రకారం ప్రభుత్వం ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, మండల కన్వీనర్ దడియాల ఆదినారాయణ, మాజీ ఎంపీపీ వేలూరు రంగయ్య,సొసైటీ అధ్యక్షులు చలమారెడ్డి, విశ్వనాథ నాయుడు, రంగారెడ్డి, రామచంద్రారెడ్డి ,నాగశేషుడు,మైల ఆది, నగరూరు నరసింహుడు,సొసైటీ డైరెక్టర్లు,సొసైటీ అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.



## స్వామి వివేకానంద బోధనలు యువత ఆదర్శంగా తీసుకోవాలి

### - ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: స్వామి వివేకానంద జయంతి,జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా ఇందూరు నగరంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ స్వామి వివేకానంద విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా నగరంలోని 28వ డివిజన్ గాజులపెట్‌లోని స్వామి వివేకానంద విగ్రహానికి,అలాగే 10వ డివిజన్ నాగారంలోని స్వామి వివేకానంద విగ్రహానికి ఎమ్మెల్యే పూలమాలలు వేసి శ్రద్ధాభక్తులతో స్మరించారు.ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. స్వామి వివేకానంద భారత జాతికి ఆత్మగౌరవాన్ని, యువతకు ఆత్మవిశ్వాసాన్ని అందించిన మహా యోగి,తత్త్వవేత్త అని కొనియాడారు.భారతదేశ సంస్కృతి,ఆధ్యాత్మిక విలువలను ప్రపంచానికి చాటిచెప్పిన గొప్ప మహానీయుడిగా ఆయనను స్మరించుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. యువతను జాతి నిర్మాణానికి సిద్ధం చేయడమే స్వామి వివేకానంద జీవిత లక్ష్యమని ఎమ్మెల్యే గుర్తుచేశారు. "లేచిపోండి - మేల్కొండి - లక్ష్య సాధన వరకు ఆగకండి" అనే ఆయన సందేశం నేటికీ యువతకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తోందని,ఆ మాటలను ఆచరణలో పెట్టినప్పుడే వ్యక్తిగతంగా మాత్రమే కాకుండా సమాజం కూడా ముందుకు సాగుతుందని తెలిపారు.విద్యతో పాటు నైతిక విలువలు, క్రమశిక్షణ,సేవాభావం యువతలో పెంపొందితేనే బలమైన భారతదేశం నిర్మాణం సాధ్యమని అన్నారు.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి విజ్ఞానం,నైపుణ్యాలు పెంపొందించుకుంటూ సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.స్వామి వివేకానంద ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక 28 వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఇల్లేందుల మమతా,ప్రభాకర్ బీజేపీ నాయకులు నాగరాజు,మఠం పవన్,నారాయణయాదవ్,పుట్ట వీరేందర్,గట్ల గంగాధర్,కార్యకర్తలు,యువత పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వివేకానందకు నివాళులు అర్పించారు.



## యువతకు స్ఫూర్తి ప్రదాత వివేకానందుడు

### వెలుగోడు పట్టణం లో బైక్ ర్యాలీ.



నేటి శుభోదయ - వెలుగోడు: జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా వెలుగోడు పట్టణం లో స్వామి వివేకానంద జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎబివిపి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గ్రామస్తులు, యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా పట్టణం లో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆతర్వాత ఎ బివిపి కార్యాలయం లో అందరూ హాజరై స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథులు మాట్లాడుతూ స్వామి వివేకానంద యువతకు ప్రేరణగా నిలిచిన మహానుభావుడని, ఆయన బోధనలు నేటి యువత జీవితంలో అమలైతే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. యువత తమ శక్తిని సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని, కష్టపడితే ఏదైనా సాధ్యమని స్వామి వివేకానంద చెప్పిన మాటలు నేటికీ మార్గదర్శకమని పేర్కొన్నారు. గ్రామాభివృద్ధిలో యువత పాత్ర కీలకమని, సామాజిక సేవా కార్యక్రమాల్లో యువత ముందుండాలని సూచించారు.ఈ కార్యక్రమం లో కృష్ణార్జున రెడ్డి , రాజశేఖర్ రెడ్డి , నూలు నాగేశ్వర రావు , ప్రతాప్ ఆచారి తదితరులు పాల్గొన్నారు.

## తక్కువ ధరకు బంగారం పేరిట పోలీసుల వేషంలో మోసం చేసిన ముఠా....



### బాధితురాలి నుండి రూ.6,50,000/- నగదు దోచుకున్న నిందితులు....

బాపట్ల నేటి శుభోదయ జనవరి 12 : జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాలతో చాకచక్యంగా కేసును ఛేదించిన వెదుళ్ళపల్లి పోలీసులు 7 గురు నిందితులు అరెస్ట్, రూ.4,00,000/- నగదు... స్వాధీనం... వెదుళ్ళపల్లి పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ.... కేసు వివరాలను మీడియాకు వెల్లడించిన బాపట్ల డిఎస్పీ జి.రామాంజనేయులు, బాపట్ల రూరల్ సర్కిల్ సీఐ బి హరికృష్ణ

## రోడ్డు ప్రమాదాల నివారణ ప్రధాన లక్ష్యం




### బాపట్ల పట్టణ సిఐ రాంబాబు

**బాపట్ల నేటి శుభోదయ జనవరి 12 : సంక్రాంతి సందర్భంగా దూర ప్రయాణికులు హెల్మెట్ ధరించి ప్రయాణించాలని ఫ్లెక్సీ ని ఏర్పాటు చేసిన పట్టణ సీఐ రాంబాబు, టౌన్ ఎస్. ఐ విజయకుమార్, ట్రాఫిక్ కానిస్టేబుల్ విక్టర్,ప్రసాద్ రావు**

## తమ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను ఎవరికీ ఇవ్వకూడదని ఆయన విజ్ఞప్తి



బాపట్ల పురపాలక సంఘం, బాపట్ల నేటి శుభోదయ జనవరి 12 : బాపట్ల పురపాలక సంఘ పరిధిలోని వ్యాపారులు, దుకాణదారులకు గుర్తుతెలియని వ్యక్తులు ఈ క్రింద తెలిపిన నంబర్ 9392084710 గాని లేదా ఏ ఇతర నంబర్ ల నుండి గాని ఫోన్ కాల్స్ ద్వారా డి-ఓ(ట్రేడ్) లైసెన్స్ ఫీజులు చెల్లించమని ,అధికారులమని చెప్పుకొని మోసాలకు పాల్పడుతున్నట్లు కమిషనరు వారి దృష్టికి పలు ఫిర్యాదులు వచ్చిన దృష్ట్యా కమిషనరు శ్రీ .జి .రఘునాధరెడ్డి మాట్లాడుతూ, కార్యాలయము తరపున ఫోన్ కాల్స్ ద్వారా లేదా వ్యక్తిగత యూపీఐ, బ్యాంక్ ఖాతాలకు ట్రేడ్ లైసెన్స్ ఫీజులు వసూలు చేయడం ఎట్టి పరిస్థితుల్లో జరగదని స్పష్టం చేశారు. ట్రేడ్ లైసెన్స్ సంబంధిత అన్ని చెల్లింపులు పురపాలక సంఘ ఖజానా, అధికారిక కౌంటర్లు లేదా ప్రభుత్వం అనుమతిచ్చిన ఆన్‌లైన్ పోర్టల్స్ ద్వారానే చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఇటువంటి మోసపూరిత కాల్స్‌కు వ్యాపారులు, దుకాణదారులు స్పందించకుండా తమ వ్యక్తిగత, ఆర్థిక వివరాలను ఎవరికీ ఇవ్వకూడదని ఆయన విజ్ఞప్తి చేశారు. పురపాలక సంఘము పేరుతో ఎవరైనా ఫీజులు కోరితే వెంటనే పురపాలక సంఘ కార్యాలయమునకు తెలియజేయాలని సూచించారు. మోసాలను అరికట్టేందుకు అందరూ అప్రమత్తంగా ఉండి పురపాలక సంఘానికి సహకరించాలని కమిషనర్ కోరారు.

# వెల్జాల్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

### భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన స్వామి వివేకానంద జయంతి నేడు ప్రపంచ యువకుల దినోత్సవం



జనవరి 12 నేటిశుభోదయ ప్రతినిధి :తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది.స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు తిరుమణి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతు స్వామి వివేకానంద జనవరి 12న జన్మించారు.ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారు.స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ



శాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలు. ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి. 19వ శతాబ్దపు చివర్లో హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపిన ఘనత ఆయనది. ఆయన తన గురువు జ్ఞాపకార్థం రామకృష్ణ మఠం ..రామకృష్ణ మిషన్ స్థాపించారు.హిందూ తత్వచరిత్ర, భారతదేశ చరిత్రలతోనే భారతదేశాన్ని జాగృతి చేయడమే కాకుండా..అమెరికా, ఇంగ్లాండ్ వంటి విదేశాలలో కూడా ఆయన ప్రసంగించారు. ఉపన్యాసాలు ఇచ్చి వాదనలు ద్వారా పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి వివేకానందుడు. అతని వాగ్దాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. స్వామి వివేకానంద 125 ఏళ్ళ క్రితం చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సభలో ఆయన చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. అమెరికా దేశపు ప్రియమైన సహోదరులారా" అంటూ స్వామి ప్రసంగం మొదలు పెట్టినపుడు మూడు నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లతో మహాసభ మారుమ్రోగిపోయింది. ఆంగ్లభాషలో స్వామి వివేకానందుని ప్రసంగానికి అమెరికా ప్రజానికం నీరాజనాలు పట్టింది.అలాంటి గొప్ప మహా మేధావి జయంతిని జరుపుకోవాలని సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు తిరుమని ప్రకాష్ గౌడ్,మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్,గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ,ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్,జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యులు ముజఫర్ రెహ్మాన్,పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కూన రవికుమార్,మాజీ ఎంపిటిసి అంబాజీ,ఈనాడు రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్,శతాక్షి శ్రీనివాసులు, వైఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ చైర్మన్ వానరసి వెంకటేష్,కార్యదర్శి శరత్,ప్రసాద్ గౌడ్,రాజు గుప్తా,మారుతీ, సుదర్శన్,ఖయ్యూం,రాఘవేందర్ , శ్రీరామ్,సాయి కుమార్,శేఖర్, శ్రీశైలం, సుభాన్,గణేష్,యాదగిరి,విజయ్,రాము, లక్ష్మణ్, శేఖర్, బాలరాజు, సాయి,అజయ్,యుగంధర్, రాఘవేందర్,కారోబార్ రవి, జగ్గయ్య పంతులు,చంద్రుడు,శరత్, అభిషేక్,వెల్జాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్‌టోర్నమెంట్ క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలి

### మద్యపానానికి, డ్రగ్స్ కు యువత దూరంగా ఉండాలి. ప్రతి క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలి. కుర్మిద్ద గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు. కుర్మిద్దలో కేపీఎల్ సీజన్ - 7 క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.




ఇబ్రహీంపట్నం ( నేటి శుభోదయ) ప్రతినిధి జనవరి 12: యాచారం మండలం పరిధిలోని కురిమిద్దరం గ్రామంలో యువత చెడు వ్యసనాలకు బానిసలై తమ బంగారు జీవితాలను నాశనం చేసుకోవద్దని కుర్మిద్ద సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు అన్నారు. క్రీడలు మానసిక ఉల్లాసానికి, శారీరక దారుఢ్యానికి దోహదపడతాయని అన్నారు. యువత కలిసికట్టుగా ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. సోమవారం యాచారం మండల పరిధిలోని కుర్మిద్ద గ్రామంలో నిర్వహించిన కుర్మిద్ద ప్రీమియర్ లీగ్ (కేపీఎల్) సీజన్ - 7 క్రికెట్ పోటీలను గ్రామ సర్పంచ్ నీలం శ్రీవిద్య శ్రీరాములు, ఉపసర్పంచ్ ఆనమోని రాజు, వార్డు సభ్యులు గోపాలి కల్పన మహేందర్, మడ్డి సురేష్, మధూర్, సముద్రాల ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ గోపాలి జోసెఫ్, గ్రామస్థులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... యువత క్రీడల్లో రాణించి ఉన్నత స్థానాలకు చేరాలని యువతకు సూచించారు. యువతకు చదువులతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే అన్నారు. ఇలాంటి క్రీడలు నిర్వహించడం వల్ల యువతలోని నైపుణ్యాలను బయటకు తీయవచ్చని తెలిపారు. గెలుపోటములు ఆటలో సహజం అన్నారు. ఎప్పుడు కూడా ఆటల,పోటీలలో ఓటమిని కూడా గెలుపుగా స్వీకరించాలని యువతకు సూచించారు.యువత అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. యువకులంతా కలిసికట్టుగా



ఉంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు. ఆటల, పోటీలు యువత మధ్య స్నేహ,సంబంధాలను పెంపొందిస్తాయని అన్నారు. వివిధ జట్ల మధ్య ఐక్యత పెరిగి స్నేహం మరింత బలపడుతుందని అన్నారు. యువత క్రీడలను అలవాటు చేసుకుంటే ఆరోగ్యంతో పాటు తెలివి,తేటలు పెరుగుతాయన్నారు. జీవితంలో చదువు ఎంత ప్రాముఖ్యమో, క్రీడలు కూడా అంతే ప్రాముఖ్యం అన్నారు. క్రీడలతో యువత క్రమశిక్షణతో పాటు క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకునే వెసులుబాటు కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్క క్రీడాకారుడు క్రీడా స్ఫూర్తితో రాణించాలని కోరారు. అనంతరం మాజీ ఉప సర్పంచ్ గోపాలి జోసెఫ్ మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంతాల్లోని యువత చెడు వ్యసనాల వైపు పోకుండా ఇలాంటి క్రీడలు దోహదపడతాయని అన్నారు. ఎప్పటికప్పుడు క్రీడల పట్ల శ్రద్ధ చూపడం వల్ల అనేక రుగ్మతల వల్ల నుంచి బయటపడే అవకాశం లభిస్తుందన్నారు. ఈ మధ్యన యువత చెడు అలవాట్లకు, మద్యానికి, డ్రగ్స్ కు బానిసలై తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. యువత ఆ చెడు అలవాట్ల వైపు పోకుండా క్రీడల వైపు మొగ్గు చూపాలని కోరారు. గ్రామంలోని యువతను అన్ని విధాలా ప్రోత్సహిస్తానని చెప్పారు. క్రీడాకారులకు, యువతకు తమ వంతు సహాయ,సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని పేర్కొన్నారు. అనంతరం వివిధ టీమ్స్ కు టీ - షర్ట్స్ బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఆనమోని రాజు, వార్డు సభ్యులు గోపాలి కల్పన మహేందర్, మడ్డి సురేష్, మధూర్, సముద్రాల ప్రవీణ్, నాయకులు కల్లేపల్లి రవీందర్, మహేందర్, నేనావత్ శ్రీకాంత్, నీలం శ్రీకాంత్, టోర్నమెంట్ ఆర్గనైజర్స్ పంది శ్రీను, తాంద్ర కిరణ్, కల్లెపల్లి సురేష్, గోపలి మహేందర్, శ్యామ్, పంది శేఖర్, పంది శివకుమార్, అరవింద్, బలరాం, ప్రసాద్, శ్రీరామ్, గ్రామస్థులు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

# మా తలరాతలు మారాలంటే ఎన్ని తరాలు మారాలే...

### వందేళ్ల క్రితం ఎలా బాధపడ్డరో అలాగే బాధపడతున్నం మూడేళ్లుగా మమ్మల్ని తిట్టేది బ్రాహ్మణ సంఘానికి కనబడుతలేదా దుద్దిళ్ల శ్రీధర్ మారకపోతే బ్రాహ్మణ సంఘమే బాధ్యత వహించాలే మా ఓట్లతో గెలిచిండనే దుద్దిళ్ల కుటుంబాన్ని ప్రశ్నిస్తున్న సమాధానం చెప్పకుండా మావాళ్లతోనే తిట్టిపిస్తున్న ఎమ్మెల్యే రాజ్యాంగానికి తూట్లు పొడిచి అశాంతికి కారణమవుతున్న ఎమ్మెల్లే శ్రీధర్ సోషల్ మీడయా పోస్టులపై రాష్ట్ర డీజీపీ..సీపీలకు ఫిర్యాదు చేశా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని, జనవరి-12, నేటిశుభోదయ: బ్రిటిష్ పాలన కంటే ఎక్కువగా నడుస్తున్న ఈ రాచరికపు పాలనలో మా తలరాతలు మారాలంటే ఎన్ని తరాలు మారాలని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ప్రశ్నించారు. సోమవారం మంథనిలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గత మూడేళ్లుగా తన కుటుంబంపై సోషల్ మీడియాలో దుర్భాషలాడుతూ పెట్టిన పోస్టులపై రాష్ట్ర డీజీపీ, సీపీ, ఎస్పీలకు ఫిర్యాదు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు జ్యోతిరావుపూలే బ్రాహ్మణ పాలనతో ఎలాంటి ఇబ్బందులు పడ్డారో ప్రస్తుతం తాము అదేరీతిలో ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని, వందేళ్లనాటి కాలం మళ్లీ పునరావృతం అవుతోందన్నారు. మంథని ఎమ్మెల్యేగా దుద్దిళ్ల శ్రీధర్ వచ్చిన రెండేళ్లతో పాటు అంతకు ముందు ఏడాదిగా తమ తన బార్య, కూతురుతో పాటు తనపై సోషల్ మీడియా వేదికగా దుర్భాషలాడుతున్నారని అన్నారు. పన్నూరోడు రాస్తే అడవిశ్రీరాంపూరోడు పోస్టులు పెడుతూ తమ కుటుంబాన్ని తిడుతున్నారని ఆయన అన్నారు. తాను ఆనాడు బీసీ సామాజికవర్గం నుంచి ఎదిగిన బిడ్డగా చట్టం చూసుకుంటుందని ఓపిక పట్టానని, కానీ రోజురోజుకు వారి ఆగడాలు మితిమీరుతున్నాయని అన్నారు. అయితే రెండేళ్ల కాలంలో ఎమ్మెల్యే శ్రీధర్ తన వైఖరి మార్చుకుంటాడని, మా సామాజికవర్గం వాళ్లని తనపైకి ఉసిగొల్పడంలో చొరవచూపడని అనుకున్నానని, కానీ మా వాళ్లే నా ఇంటిపైకి వచ్చి చంపేందుకు చూశారని ఆయన వాపోయారు. తనపై ఇంత కక్ష్య కుట్రలు ఎందుకని ప్రశ్నించారు. తాను పేదలకు సేవ చేసినందుకా, ఆడబిడ్డలకు పెండ్లిళ్లు చేసినందుకా..గరీబు బిడ్డలకు చదువుచెప్పించినందుకా అని అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జ్యోతిరావుపూలేను అర్థం చేసుకున్న కనుకనే మా వాళ్ల మీదకు గొడవకు పోవడం లేదన్నారు. కానీ ప్రజాస్వామ్యబద్దంగా ప్రజల ఓట్లతో గెలిచిన ప్రజాప్రతినిధి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌ను ప్రజల పక్షాన ప్రశ్నిస్తే సమాధానం చెప్పకుండా తిట్టిపించడం ఎంతవరకు సమంజసమన్నారు. తాము దుద్దళ్ల కుటుంబాన్ని తిడితే హైదరాబాద్‌లోని షోకాల్డ్ బ్రాహ్మణ సంఘం స్పందించి హైదరాబాద్ సోషల్ మీడియా గ్రూపుల్లో తనపై పోస్టులు పెడుతున్నారని, మాజీ సీఏం కేసీఆర్, కేటీఆర్‌లు స్పందించాలని, తనను దూరం పెట్టాలంటూ పోస్టులు పెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. తనను, తన కుటుంబాన్ని మూడేళ్లుగా తిడుతూ పెడుతున్న పోస్టులు బ్రాహ్మణ సంఘానికి కనబడటం లేదా అని ఆయన ప్రశ్నించారు. తాను ఏనాడు బ్రాహ్మణులను కించపర్చలేదని, ప్రజల ఓట్లతోగెలిచిన ప్రజాప్రతినిధిని ప్రజాస్వామ్యబద్దంగా ప్రశ్నిస్తున్నానని ఆయన అన్నారు.చిత్తశుద్ధి ఉంటే వాటికి సమాధానం చెప్పాలే కానీ తన సామాజికవర్గ వాళ్లతో తిట్టిస్తున్న తీరుపై ఎందుకు స్పందించడం లేదని ఆయన ప్రశ్నించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్ల కాలంలో ఇద్దరికైనా ఇండ్లు కట్టించారా, నలుగురికి ఉద్యోగాలు ఇప్పించారా, ఒక్క ఇండస్ట్రీ తీసుకువచ్చారా అని మంథని ఎమ్మెల్యేను ప్రశ్నిస్తే బ్రాహ్మణ సంఘం స్పందించడం విడ్డూరంగా ఉందన్నారు. తనపై తన కుటుంబంపై బూతులు పెడుతున్నా వాటిని ఎందుకు కంట్రోల్ చేయడం లేదన్నారు. 80శాతం పైబడి ఉన్న మా సామాజికవర్గ ప్రజలు ఓట్లేస్తే 40ఏండ్లుగా అధికారంలో ఉంటూ ఈ ప్రాంతాన్ని చీకట్లో ఉంచుతున్న విషయం మీకు కనబడటం లేదా అని ప్రశ్నించారు. తమతో ఎంతో మంది బ్రాహ్మణ సామాజికవర్గ నాయకులు కలిసి పని చేస్తున్నారని, హైదరాబాద్ కేంద్రంగా మమ్మల్ని భయపెట్టాలని సోషల్ మీడియాలో పోస్టులు పెడితే భయపడనని, ఈ ప్రాంత ప్రజల కన్నీళ్లు తుడిచేందుకు దుద్దిళ్ల శ్రీధర్ మెడలు వంచే వరకు పోరాటం చేస్తానని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇప్పటికైనా బ్రాహ్మణ సంఘం నాయకులు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌ను కంట్రోల్ చేయాలని, లేదంటే మీరే బాధ్యత వహించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.తనను, తన కుటుంబంపై సోషల్ మీడియాలో పెట్టిన పోస్టులపై రాష్ట్ర డీజీపీ, సీపీ, ఎస్పీలకు రిజిష్టర్ పోస్టు ద్వారా ఫిర్యాదు చేయడం జరిగిందని, మంథని నియోజకవర్గ వర్గంలో అశాంతిని నెలకొల్పేందుకు దుద్దిళ్ల శ్రీధర్ ప్రయత్నం చేస్తున్నాడని, ఏ రాజ్యాంగం మీద ప్రమాణం చేసి మంత్రి పదవిలో కొనసాగుతున్నాడో ఆ రాజ్యాంగానికి తూట్లు పొడిచి అశాంతికి కారణమవుతున్నాడని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. శంకర్ గౌడ్, పిల్లి సత్తయ్య పటేల్,కిషన్ రెడ్డి, రవీందర్ రావు, ఆరేపల్లి కుమార్, పుప్పల తిరుపతి, ఆకులరాజబాబు,శంకర్‌లాల్,జావిద్,తదితరులు పాల్గొన్నారు.

## కాకరవాయి నూతన పాలకవర్గానికి కిఫ్ సత్కారం..

### జాతీయ యువజన దినోత్సవం సందర్భంగా కాకరవాయి నూతన పాలకవర్గానికి కిఫ్ ఘన సత్కారం.



తిరుమలయపాలెం జనవరి 12 (నేటి శుభోదయ): స్వామి వివేకానంద జయంతి సందర్భంగా జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకుని తిరుమలాయపాలెం మండలం కాకరవాయి గ్రామంలో డాక్టర్ కొత్తపల్లి రాములు అధ్యక్షతన కిఫ్ అధ్యక్షులు గుండెబోయిన గంగరాజు ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన పాలకవర్గాన్ని కిఫ్ సభ్యులు శాలువాలతో కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా కిఫ్ సభ్యులు మాట్లాడుతూ..గ్రామ అభివృద్ధికి పాలకవర్గం ప్రజలతో సమన్వయంగా పని చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. గ్రామంలో చేపట్టే ప్రతి అభివృద్ధి కార్యక్రమం పారదర్శకంగా, నిబంధనల ప్రకారం జరగాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు. అలాగే గ్రామ యువత అభివృద్ధికి ఉపాధి అవకాశాలు, విద్య, క్రీడలు, నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.గ్రామంలో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, డ్రైనేజీ, రహదారులు, పరిశుభ్రత కార్యక్రమాలు సమర్థవంతంగా అమలు కావాలన్నారు. గ్రామ అభివృద్ధిలో యువత కీలక పాత్ర పోషించాల్సిన అవసరం ఉందని, జాతీయ యువజన దినోత్సవం స్ఫూర్తితో యువత సమాజ సేవలో ముందుకు రావాలని కిఫ్ సభ్యులు పిలుపునిచ్చారు. అనంతరం యువజన సంఘం కోసం కార్యాలయం ఏర్పాటు చేయాలని సర్పంచ్ గూడూరు ఉపేందర్ ను సభ్యులు అభ్యర్థించారు. గూడూరు ఉపేందర్, కచ్చితంగా కార్యాలయం ఏర్పాటు చేసి యువతకు అన్ని సౌకర్యాలను అందిస్తాను అని హామీ ఇచ్చారు.నూతన పాలకవర్గ సభ్యులు స్పందిస్తూ, గ్రామ ప్రజలు తమపై ఉంచిన విశ్వాసానికి తగిన విధంగా పనిచేస్తామని తెలిపారు. గ్రామ సమగ్రాభివృద్ధే తమ ప్రధాన లక్ష్యమని, ప్రతి అభివృద్ధి కార్యక్రమాన్ని ప్రజలకు తెలియజేస్తూ పారదర్శకంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కిఫ్ సభ్యులు అందిస్తున్న సహకారం, సూచనలతో గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి అంబాల అంజి,పన్నెండు మంది వార్డ్ మెంబెర్స్ తో పాటుగా కిఫ్ సభ్యులు కొలిశెట్టి శ్రీనివాస్,డా.ఉప్పలయ్య, భూక్యా వెంకటేష్,గంట్ల మధుసూదన్,నల్లగట్టు ఉపేందర్,కొత్తపల్లి రవి,గుండెబోయిన గంగరాజు, కొలిశెట్టి వెంకటేశ్వర్లు గ్రామ ప్రజాణికం, యువజన సంఘాల ప్రతినిధులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద :ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్





రాజేంద్రనగర్,జనవరి12(శుభోదయ):భారతదేశ గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహనీయుడు స్వామి వివేకానంద అని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.పద్మశాలి రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో స్వామి వివేకానంద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇటీవల రామకృష్ణ సేవ సమితి ఆధ్వర్యంలో విద్యార్థులకు నిర్వహించిన టాలెంట్ టెస్ట్ పరీక్షల్లో విజేత లకు బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ..స్వామి వివేకానందుడి జీవిత చరిత్ర నేటి యువతకు తెలవాల్సిన అవసరం ఉందన్నారు.విద్యార్థులు ఆయన చరిత్రను తెలుసుకోవాలన్నారు.2000 మంది విద్యార్థులు పాల్గొన్న పరీక్షలో మొదటి బహుమతి బిర్దార్ ప్రతీక్ష ( స్ప్రింగ్ డేల్స్ పాఠశాల,కాటేదాన్) రూ.10వేల నగదు బహుమతి, ఆర్యన్ కుమార్ ఝా( ఆదర్శ పాఠశాల,రాజేంద్రనగర్),రూ. 5వేలు,మూడవ బహుమతి కృష్ణ సంక్ష(రవి బ్రిలియంట్ స్కూల్,కాటేదాన్)రూ. 3వేలను ఎమ్మెల్యే వారికి అందజేశారు.

## వివేకానంద ఆశయాలను పుణికిపుచ్చుకోవాలి..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



మాచర్ల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 12;నేటి శుభోదయ: స్వామి వివేకానంద ఆశయాలను నేటి యువత పుణికిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి సూచించారు. సోమవారం పట్టణంలో స్వామి వివేకానంద జయంత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుకు శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే జూలకంటి ముఖ్య అతిథిగా పాల్గొని, మెయిన్ రోడ్డులో ఉన్న వివేకానంద విగ్రహానికి పూలమాల వేసి, నివాళులర్పించారు.



అనంతరం బీజేపీ ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి జరిగిన వేడుకల్లో పాల్గొని, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, స్వయంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., దేశ గతిని, స్థితిని మార్చడానికి యువతరం ప్రాముఖ్యతను చాటి చెప్పిన గొప్ప దార్శనికులు స్వామి వివేకానంద అని వివరించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అమీర్ పేట్ నక్ష బాటని కాపాడండి అధికారులకు వినతి పత్రం

### అమీర్ పేట్ నక్ష బాటపై కలెక్టర్ కి వినతిపత్రం





( నేటి శుభోదయప్రతినిధి మహేశ్వరం జనవరి 12:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గ మహేశ్వరం మండలం అమీర్ పేట్ గ్రామంలో సర్వేనెంబర్ 141 మరియు142 మరియు 144 ముస్లిం కబరస్తాన్ భూమిని మరియు సర్వే నెంబర్ 110 మరియు111 చెరువు నక్ష బండ్ల బాట కబ్జాను ఆపాలని మహేశ్వరం మండలం డిప్యూటీ ఎమ్మార్వో మరియు తాసిల్దార్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వేర్ మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది మహేశ్వరం మండలం అమీర్పేట గ్రామంలో సర్వేనెంబర్ 141 మరియు 142 మరియు 144 ముస్లిం కబరస్తాన్ భూమిని సర్వే నంబర్ 110 మరియు 111 చెరువు నక్ష బండ్ల బాట కబ్జా చేయడం జరిగింది. అమీర్పేట గ్రామంలో చెరువుకు వెళ్లకుండా రైతులకు పొలాలకు వెళ్లకుండా ఈ యొక్క నక్ష బండ్ల బాటను అన్యాకృతంగా కబ్జాకు గురవుతుంది ఈ యొక్క కబ్జాను ఆపుటకై మహేశ్వరం డిప్యూటీ ఎమ్మార్వో మరియు తాసిల్దార్ మరియు అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ సర్వేర్ మరియు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కి కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది మరియు రెవెన్యూ సర్వే మరియు వక్ఫ్ బోర్డు జాయింట్ సర్వే చేయడం జరిగింది అయినా కొందరు వ్యక్తులు కలిసి అన్యాయంగా ముస్లిం కబరస్తాన్ భూమిని కబ్జా చేస్తున్నారు కనుక తక్షణమే ఈ యొక్క భూమిని కాపాడాలని అమీర్పేట గ్రామ ముస్లిం కమిటీ మరియు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ కార్యక్రమంలో అమీర్పేట గ్రామ ముస్లిం కమిటీ అధ్యక్షులు మొహమ్మద్ జలాలుద్దీన్ . కాంగ్రెస్ పార్టీ మైనార్టీ డిపార్ట్మెంట్ మహేశ్వరం మండల్ చైర్మన్. మమ్మద్ ఇర్షాద్ .మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు షేక్ హాజీ బాబా. అమీర్పేట గ్రామ పెద్దలు బస్వా యాదయ్య గౌడ్ . ఆవుల యాదయ్య.గ్రామ ముస్లింలు మహమ్మద్ మిస్కిన్ .మహమ్మద్ సలావుద్దీన్ . మహ్మద్ అలీ. మొహమ్మద్ హబీబుద్దీన్. మహమ్మద్ నురుద్దీన్. మహమ్మద్ ఆరిఫ్. రైతులు. మురళి. డబ్బు జంగయ్య. బసవ యాదయ్య. నీరేటి కృష్ణయ్య. తాళ్ల అంజయ్య. నీరేటి జగన్. నీరెటి. రాములు. చేగురి రాఘవేందర్ . మహమ్మద్ సమద్. చాంద్ పాషా.తదితరులు పాల్గొన్నారు

## రాజేంద్ర నగర్ నియోజకవర్గాన్ని సైబరాబాద్ పరిధిలో ఉంచండి

### ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి




రాజేంద్ర నగర్,జనవరి 12(శుభోదయ): తెలంగాణ ప్రభుత్వం మూర?త్వంతో హైదరాబాద్ పరిధిలో ఉన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం వర్గాన్ని మూడు ముక్కలుగా విభజించడం చాలా దారుణమని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వసిరెడ్డి హెచ్చరించారు.రాజేంద్ర నగర్ నియోజక వర్గ పరిధిలోని మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని ఆరంగర్ చౌరస్తాలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన రంగా రెడ్డి జిల్లా కోసం బీజేపీ పోరు బాట కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చేవెళ్ల పార్లమెంట్ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డితో పాటు రాజేంద్ర నగర్ నియోజక వర్గ ఇంచార్జ్ డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి,జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్ గౌడ్ విచ్చేశారు.ఎంపీ కొండ విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ..చిత్తశుద్ధి లేని కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఈ దుర్మార్గపు చర్యను వెనక్కి తీసుకోవాలని తెలిపారు.అనంతరం ఈ సందర్భంగా ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం ఏదైతే ఈ మహానగరంలో ఉన్న ఓఆర్ఆర్ ప్రాంతంలో ఉన్న జిహెచ్ఎంసిలో ఉన్న మున్సిపాలిటీలను కావచ్చు మున్సిపల్




కార్పొరేషన్ లోను కావచ్చు వాటిని 150 నుంచి 300 వార్డులకు విభజన చేస్తూ నోటిఫికేషన్ కి విరుద్ధంగా రోజు భారతీయ జనతా పార్టీ పోరాటం చేసిన కూడా,అదే విధంగా అదే లెక్కన విభజన వార్డులు చేసిందే గాక మరి ఈరోజు రాజేంద్రనగర్ ప్రాంతాన్ని,రాజేంద్రనగర్ జోన్ కావచ్చు శంషాబాద్ జోన్ కావచ్చు తీసుకువెళ్లే హైదరాబాద్ కమిషనరేట్ నుంచి సైబరాబాద్ తో కలిపే ప్రయత్నం ఏదైతే కాంగ్రెస్ పార్టీ చేస్తా ఉందో ఏదైతే కుట్రా చేసిందో దానికి వ్యతిరేకంగా మేము భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గంలో రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించి మా పార్టీ ఒక్కటే డిమాండ్ చేసింది.ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదా ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి డిమాండ్ చేయడం,నువ్వు కావాలని ఇష్టపూర్వకంగా ఈరోజు నా రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఉన్న ప్రజలను కుట్రపూరితంగా మోసం చేస్తున్నారన్నారు.ఈరోజు ఏమాత్రం టాక్సు రాని ప్రాంతంలో అత్యధిక ట్యాక్స్ కడుతున్న ప్రాంతాన్ని తీసుకువెళ్లి కలిపి ఇక్కడ ఉన్న టాక్స్ ఎవరైతే కడుతున్న వాటిని తీసుకువెళ్లి అక్కడ అభివృద్ధి చేసే ప్రయత్నం మీరు చేస్తా ఉన్నారు.మరి మేము దాన్ని పూర్తిగా ఖండిస్తున్నాం,వ్యతిరేకిస్తున్నామన్నారు.సిగ్గులేని రాజేంద్ర ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఈరోజు కైనా నిద్ర లేవాల్సిన అవసరం ఉంది దాదాపు కనీసం నాలుగు సార్లు 20 సంవత్సరాలు ప్రజలు ఓట్లు వేసి గెలిపించడం జరిగిందన్నారు.ప్రజల పట్ల మీకు చిత్తశుద్ధి ఉంటే విశ్వాసం ఉంటే మీరు బయటికి వచ్చి దీనిపై స్పందించాల్సిన అవసరం ఉందని మేము తెలియజేస్తున్నాము.ఈ మాత్రం చట్టసభల శాసనసభలో మీరు ఈ సమస్యలపై శాసనసభలో ఏనాడు మాట్లాడింది లేదు.మొన్న జరిగిన శాసనసభ సమావేశాల్లో పాల్గొనకుండా మీరు విదేశాలు వెళ్లడం జరిగిందని అన్నారు.ఇప్పటికైనా మేము కోరుతా ఉన్నాం మీరు వెంటనే వెళ్లి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో మాట్లాడండి మీరు ఏ పార్టీలో ఉన్నారనే విషయం పక్కన పెట్టండి మీరు ఒకసారి బిఆర్ఎస్ పార్టీలో ఉన్నానంటారు.ఇంకోసారి కాంగ్రెస్ కండువా వేసుకొని తిరుగుతారు.మీరు పార్టీని పక్కనపెట్టి నిజంగా మీరు రాజేందర్ నియోజకవర్గం అభివృద్ధి కోసమే పోయి ఉంటే మీరు బయటికి వచ్చి దయచేసి ప్రజల పక్షాన ముఖ్యమంత్రి దగ్గర మాట్లాడాల్సిన అవసరం ఉందన్నారు.లేదా ప్రజలన్నీ గమనిస్తున్నారు.కచ్చితంగా మీకు కావచ్చు ముఖ్యమంత్రి సీఎం రేవంత్ రెడ్డికి కావొచ్చు కచ్చితంగా బుద్ధి చెప్తారని ఈ సందర్భంగా హెచ్చరించడం జరిగిందన్నారు.ఖచ్చితంగా మీరు ఈ హైదరాబాద్ మహానగర విలీనాన్ని ఆపకపోతే ఆపే వరకు జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని తెలిపారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదు మాటల ప్రభుత్వం

### హామీలు నెరవేర్చకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారు. హిందూ దేవుళ్ళ జోలికి వస్తె సహించేది లేదు మీడియా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: రెండున్నర ఏళ్లలో సీడీపీ నిధులు శూన్యం,కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వం చేతల ప్రభుత్వం కాదని,హామీలు నెరవేర్చకుండా కార్పొరేషన్ ఎన్నికల్లో ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడుగుతారని అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ఎద్దేవా చేశారు.సోమవారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశంలో అర్బన్ ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశం కోసం ధర్మం కోసం పని చేస్తున్న ఏకైక పార్టీ బిజెపి అన్నారు.నిజమైన సెక్యులర్




పార్టీ బీజేపీ మాత్రమేనని,కులాలు,మతాలు,రాజకీయ పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్న పార్టీ బిజెపి మాత్రమే అని అన్నారు. ఓడిన కాంగ్రెస్ అభ్యర్థికి పది కోట్లు కేటాయించారు. ఇప్పటివరకు ఆ నిధులు ఎక్కడ ఖర్చు చేశారో తెలుపాలన్నారు.అర్బన్ ను 500 కోట్లతో అభివృద్ధి చేశామని ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ చెప్పడం పచ్చి అబద్ధం అన్నారు.రేవంత్ రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా కేంద్ర ప్రభుత్వ పథకాలు కాపీ కొడుతున్నారన్నారు.దేశంలో సిడిపి ఫండ్ ఇవ్వని రాష్ట్రం ఏది లేదని,ఒక్క తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఇలా వ్యవహరిస్తుంది అని అన్నారు.ఫండ్ లేకుండా గ్రామాలకు ఎలా వెళ్లాలని 26 నెలలుగా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా అడగడం విడ్డూరమన్నారు.అర్బన్ లో ముఖ్యమైన అంశాల మీద ఫోకస్ పెట్టి,సమస్యలపై సిఎంకు, మంత్రులకు ఇప్పటివరకు అనేక ఉత్తరాలు రాశారని ఒక్కదానికి కూడా సమాధానం లేదన్నారు.టిఆర్ఎస్ పదేళ్లలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడంలో విఫలమయ్యిందని,కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక నియోజకవర్గానికి 3500 ఇండ్లు అని చెప్పి సగం కూడా సాంక్షన్ చేయలేదన్నారు.నిజామాబాద్ బస్టాండ్,ప్రభుత్వాసుపత్రి, కళాభారతి గురించి ఉత్తరాలు రాసిన అటు సీఎం కానీ ఇటు పిసిసి కానీ పట్టించుకోకపోవడం దౌర్భాగ్యం అన్నారు.రేవంత్ రెడ్డి గద్దె కోసం కేవలం హిందూ దేవుళ్ళ మీద ఒట్టు పెట్టి తర్వాత విమర్శించడం ముమ్మాటికి తగదన్నారు.మహేష్ కుమార్ గౌడ్ రాముడు గురించి మాట్లాడటం మానుకోవాలని హెచ్చరిస్తూ ఆ రాముడి ఆశీర్వాదంతోనే ప్రపంచంలో అత్యధిక మెంబర్షిప్,దేశంలో 21 రాష్ట్రాలలో అధికారంలో ఉందన్నారు.ఏమీ చేయని మీకు రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో ప్రజలు కర్ర కాల్చి వాత పెట్టడం ఖాయమన్నారు.రాబోయే కార్పొరేషన్ ఎన్నికలలో కార్పొరేషన్ పై బిజెపి జెండా ఎగరవేయడం ఖాయం అన్నారు.నిజామాబాద్ బరాబర్ ఇందూరేనని,కార్పొరేషన్ గెలుచుకోగానే పేరును మార్చే ప్రతిపాదనను ప్రభుత్వానికి సమర్పిస్తామన్నారు.హిందూ దేవతలు అలుకగా దొరికారా? హిందూ దేవుళ్ళ జోలికి వస్తె ఊరుకునేది లేదని హెచ్చరించారు.బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,పోతంకర్ లక్ష్మి నారాయణ, బీజేపీ జిల్లా కార్యదర్శి జ్యోతి,బీజేపీ నాయకులు న్యాలం రాజు,ప్రమోద్,ప్రభాకర్,తారక్ వేణు,ఇప్పకాయలకిషోర్,బట్టు రాఘవేందర్,మల్లేష్ యాదవ్,పుట్ట వీరేందర్,హరీష్ రెడ్డి,కార్తీక్,మధు, భాస్కర్,విజయ్,వినోద్,బీజేపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల నియోజకవర్గంలో రూ.125 కోట్లకుపైగా

### అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రులు



చేవెళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి జనవరి 12: చేవెళ్ల నియోజకవర్గం లో మంత్రుల సుడిగాలి పర్యటన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన కార్యాచరణ, అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు అయినా కాంగ్రెస్ పార్టీకి అనాదిగా అచ్చొచ్చిన చేవెళ్ల నియోజక వర్గం నుంచే శ్రీకారం చుట్టాలన్న సెంటిమెంటును మరోసారి కాంగ్రెస్ పార్టీ రుజువు చేసింది. రాష్ట్రంలో మున్సిపాలిటీ ఎన్నికలు సమీపిస్తుండటంతో చేవెళ్ల నియోజకవర్గం నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు ప్రారంభోత్సవాలు గావించారు. సోమవారం చేవెళ్ల నియోజకవర్గంలోని మొయినాబాద్, చేవెళ్ల, శంకర్‌పల్లి మున్సిపాలిటీల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రులు వైద్య, ఆరోగ్య, శాస్త్ర సాంకేతిక శాఖామంత్రి దామోదర రాజనరసింహ, రోడ్లు--భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, తాండూర్ ఎమ్మెల్యే బుయ్యని మనోహర్‌రెడ్డి శంకుస్థాపనలు చేశారు. మొదటగా మొయినాబాద్ మున్సిపాలిటీ అజీజ్‌నగర్ సమీపంలోని డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల వద్ద



రూ.15 కోట్ల మున్సిపల్ నిధులతో పనులకు శ్రీకారం చుట్టారు. చందానగర్ నుంచి కవేలిగూడ వరకు రూ.30 కోట్లతో రోడ్డు వెడల్పు పనులకు శంకుస్థాపన గావించారు. చేవెళ్ల పట్టణంలో రూ.15 కోట్లతో పలు అభివృద్ధి పనులు ప్రారంభించారు. చేవెళ్ల నియోజకవర్గ కేంద్రంలో రూ.17.5 కోట్లతో 100 పడకల నూతన ఆసుపత్రి భవనానికి శంకుస్థాపన చేసి, ఆసుపత్రిని సందర్శించారు. శంకర్‌పల్లి: రూ.15 కోట్లతో అభివృద్ధి పనులు ప్రారంభించి, మున్సిపాలిటీకి నూతన జేసీబీని ప్రారంభించడం జరిగింది. అనంతరం చేవెళ్లలోని కేజీఆర్ ఫంక్షన్ హాల్‌లో నూతన సర్పంచుల సన్మాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నియోజకవర్గంలో జరిగిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో రాష్ట్ర మంత్రులతోపాటు, చిలుకూరి బాలాజీ ఆలయ ప్రధాన అర్చకులు రంగరాజన్,రంగారెడ్డి జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి,టిపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మాజీ జడ్పిటీసీ కాలె శ్రీకాంత్,ముడిమ్యాల పిఏసిఎస్ చైర్మన్ గొనె ప్రతాప్



రెడ్డి, చిల్కూర్ గ్రామ మాజీ సర్పంచ్ స్వరూప ఆంద్రు,పెద్ద మంగళవారం మాజీ సర్పంచ్ చేగురి రామకృష్ణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పల్లగొల్ల అశోక్ యాదవ్, గడ్డం వెంకట్ రెడ్డి, యాలాల జైపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ రాంరెడ్డి, పెద్ద మంగళవారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాటి జైపాల్ రెడ్డి,బండారి చెంద్ర రెడ్డి, మొయినాబాద్ మాజీ ఉప సర్పంచ్ రాజేష్ గౌడ్, చిల్కూర్ గ్రామ మాజీ ఉప సర్పంచ్ గున్నాల సుధాకర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు బేగరి రాజు, రేణుట్ల రాజు గౌడ్, కొత్తపల్లి విక్రమ్ రెడ్డి, చాకలి వినోద్ కుమార్, కమ్మరి యాదగిరి చారి, మాల రాజు, సదానందం గౌడ్, అమిత్, మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయినుద్దీన్, అధికారులు, తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

## ఘనంగా నోముల మహేందర్ స్వామి అయ్యప్ప స్వామి మహా పడిపూజ

### అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం లో పాల్గొన్న ఎన్ సీ రాజమౌళి



గజ్వేల్ నియోజకవర్గం 12 జనవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా గజ్వేల్ లో ఆర్యవైశ్య నాయకుడు ప్రముఖ వ్యాపారవేత్త నోముల మహేందర్ స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన అయ్యప్ప స్వామి మహపడి పూజ కార్యక్రమం లో పాల్గొన్న తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ రాజమౌళి మాట్లాడుతూ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి అనుగ్రహంతో అందరూ బాగుండాలని కోరుకుంటూ అయ్యప్ప మాలధారణ శ్రేష్టమని అయ్యప్ప స్వామి మహపడి పూజ నిర్వహించిన నోముల మహేందర్ కుటుంబ సభ్యులకు స్వామివారి అనుగ్రహం ఉండాలని కోరుకుంటూ ప్రతి ఒక్కరూ దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షుడు ఎన్ సీ సంతోష్, కొండ పోచమ్మ దేవస్థానం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, ఆర్యవైశ్య మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల భద్రయ్య, ఆర్యవైశ్య నాయకులు నాగేంద్రం, కైలాస ప్రశాంత్, అత్తెల్లి శ్రీనివాస్,సంపత్,సంతోష్, తదితరులు పాల్గొన్నారు

## వాజ్ పేయ్ అంటే ఒక సుమతి శతకం..!

### ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి



రెంటచింతల: ఆర్ సి ఇన్చార్జి జనవరి 12;నేటి శుభోదయ: సంస్కరణల కర్త, మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బీహరీ వాజ్ పేయ్ అంటే ఒక సుమతి శతకం లాంటి వారు అని ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మందరెడ్డి కొనియాడారు. సోమవారం మండల పరిధిలోని రెంటాల గ్రామంలో వాజ్ పేయ్ నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.., దేశ రక్షణ, వాణిజ్య, సాంకేతిక, విదేశ దౌత్యపరమైన అంశాల్లో వాజ్ పేయ్ అందించిన సేవలు శ్లాఘనీయన్నారు. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన్ కింద దేశ వ్యాప్తంగా ఉన్న గ్రామాల్లో నూతన రహదారులు, మౌళిక వసతుల కల్పన నేటికీ వాజ్ పేయ్ పేరుతో జరగడం అభినంద నీయం అన్నారు. మిత్ర దేశాలతో మైత్రీ.., శత్రు దేశాలతో శాంతిని కొరుకున్న గొప్ప కర్మయోగి అని ప్రశంసించారు. అనంతరం స్థానికంగా ఉన్న శ్రీ చెన్నకేశవ స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధికి ఎండోమెంట్ ద్వారా మంజూరైన రూ. 2.20 కోట్ల నిధుల వినియోగంపై స్థానిక నాయకులతో చర్చించారు. స్వామీ వివేకానంద జయంతి ఉత్సవాల్లో భాగంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, అంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి

### ఏఐయుకేఎస్,ఏఐపీకేఎంఎస్ సంఘాల డిమాండ్.



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: మోడీ ప్రభుత్వం మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు,విధివిధానాలను కేంద్ర ప్రభుత్వం మార్చడాన్ని నిరసిస్తూ ఏఐపీకేఎంఎస్,ఏఐయుకేఎస్ సంఘాల ఆధ్వర్యంలో ఎన్.ఆర్ భవన్ కోటగల్లిలో సదస్సు నిర్వహించడం



జరిగింది.ముందుగా రైతుకూలీ సంఘం నాయకులు అమరుడు శావులం సాయిలు చిత్రపటానికి పూలమాలతో నివాళి అర్పించడం జరిగింది.అనంతరం జరిగిన సదస్సుకు ముఖ్య వక్తలుగా వచ్చిన సీపీఐ(ఎం.ఎల్) మాస్ లైన్ అర్బన్ జిల్లా కార్యదర్శి వనమాల కృష్ణ,ఏఐపీకేఎంఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు కే.గంగాధర్ లు మాట్లాడుతూ..కేంద్ర ప్రభుత్వం మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని మార్చి వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అజీవిక మిషన్ (వీజీ రామ్ జీ)బిల్లు తీసుకురావడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు.ఈ పథకం నుంచి గాంధీ పేరును తొలగించాలనే ఉద్దేశంతో పాటు,ఈ పథకం నుండి శాశ్వతంగా కేంద్ర ప్రభుత్వం తప్పుకోవాలని కుట్ర చేస్తుందన్నారు.ఉపాధి హామీ పథకం ద్వారా దేశంలో పేదరికం కొద్ది మేరకు తగ్గడంతో పాటు,ఆత్మహత్యలు కూడా తగ్గాయన్నారు.పేదల పట్ల మోడీ ప్రభుత్వ కక్షపూరిత వైఖరిని నిరసించాలని పిలుపునిచ్చారు.ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.సదస్సు అనంతరం ఏఐపీకేఎంఎస్,ఏఐయుకేఎస్ సంఘాల అర్బన్ జిల్లా కన్వీనింగ్ కమిటీలను ఎన్నుకోవడం జరిగింది.ఏఐపీకేఎంఎస్ జిల్లా కన్వీనర్ గా కే.గంగాధర్,కో కన్వీనర్ గా గంగమల్లు,ఏఐయూకేఎస్ జిల్లా కన్వీనర్ గా ఎం.నారాయణ,కో కన్వీనర్ గా మల్లన్నలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో రైతు కూలీ సంఘాల నాయకులు ఒడ్డెన్న,శంకర్,మోహన్,నవీన్, సాయిలు,గంగారం,సీతారాం,సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి జనతా వారిది



దేవీపట్నం మండలం జనవరి .12:(నేటి శుభోదయం): గిరిజన ప్రాంత ప్రజల సమస్యల పరిష్కారానికి భారతీయ జనతా పార్టీ జనతా వారిది కార్యక్రమం తలపెట్టినట్లు బిజెపి రాష్ట్ర కార్యదర్శి స్వప్న కుమారి తెలిపారు. రంపచోడవరం ఐటిడిఏ ఆవరణలో ప్రజా సమస్యల అర్జీలు స్వీకరణ సోమవారం చేపట్టారు. బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్ ఆదేశాలపై ఈ జనతా వారిది కార్యక్రమం చేపట్టినట్లు ఆమె తెలిపారు నెలకు రెండు సార్లు రంపచోడవరం ఐటీడీఏ ఆవరణలో సోమవారం ఈ ప్రజా సమస్యల అర్జునులు తీసుకోబడును ఈ మేరకు ప్రజల నుంచి వచ్చిన సమస్యల అర్జీలను సంబంధిత శాఖ అధికారులకు అందించి సమస్య పరిష్కారం కొరకు ఈ జనతా వారిది కార్యక్రమం బిజెపి పార్టీ నిర్వహిస్తుందన్నారు. వై రామవరం



మండలం విలేజ్ పాలెం గ్రామానికి చెందిన కొండ రెడ్డి కులస్తులకు ప్రభుత్వ అందించే గృహ నిర్మాణ పథకం తమకు అర్తింప చేయలేదని సుమారు 10 కుటుంబాల వరకు ఈ పదహానికి అర్హులమని వెంటనే గృహాలు మంజూరు చేయాలని అర్జీ అందజేశారు అదే విధంగా పుట్టపల్లి గ్రామంలో రోడ్డు సౌకర్యం లేదంటూ వినతిపత్రం అందజేశారు. దేవీపట్నం మండలం గ్రామంలో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ మరియు భూముల నష్టపరిహారం కోసం అర్జీలు ఇవ్వడం జరిగినది. వైరామవరం మండలం కోటమీదుగా సిరిమెట్ల మధ్య కన్నీరు కాలువ బ్రిడ్జి నిర్మాణం. మొత్తం 14 అర్జీలు వరకు స్వీకరించినట్లు ఆమె తెలిపారు తథనంతరం ఈ అర్జీలను సంబంధిత ఐటిడిఏ ప్రాజెక్టు ఆఫీసర్ కి ఇవ్వడం జరిగినది అదేవిధంగా ఆంధ్రప్రదేశ్ ఎస్టి కమిషన్ చైర్మన్ గారు బొజ్జి రెడ్డి కూడా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఏడు మండలాల అధ్యక్షులు సీనియర్ కార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

# మహిళల అభ్యున్నతికి కూటమి సర్కార్ పెద్దపీఠ

### ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 ఉచిత గ్యాస్ కనెక్షన్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే శిరీషాదేవి

### పర్యావరణ పరిరక్షణకు అందరూ సహకరించాలి



నేటి శుభోదయం రాజవొమ్మంగి జనవరి 12 : మహిళలు గ్యాస్ వినియోగం పై మంచి అవగాహన కలిగి ఉండాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్ పర్సన్ మిరియాల శిరీషాదేవి అన్నారు. జీసీసీమ్ సొసైటీ భారత్ గ్యాస్ ఏజెన్సీ -



రాజవొమ్మంగి బ్రాంచ్ ఆధ్వర్యంలో డివిజనల్ మేనేజర్ ఎమ్. విజయలక్ష్మి అధ్యక్షతన సోమవారం ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 ఉచిత గ్యాస్ కనెక్షన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఆమెకు గిరిజన సహకార సంస్థ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ కట్టెలు పొయ్యితో మహిళలు చాలా ఇబ్బందులు పడుతున్నా రన్నారు. వీటితో పొగ ద్వారా ఆరోగ్యాలు పాడైపోయే అవకాశాలు ఉన్నందున పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రతీ మహిళా గ్యాస్ వినియోగంపై అవగాహన కలిగి ఉండాలని కోరారు. దానిలో భాగంగా ఇప్పటి వరకూ గ్యాస్ కనెక్షన్లు పొందని మహిళలను గుర్తించి ఉచితంగా ప్రధానమంత్రి ఉజ్వల యోజన 3.0 పథకం ద్వారా గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేస్తున్నట్లు పేర్కొన్నారు. దీనిలో భాగంగా కూటమి ప్రభుత్వం ఇప్పటికే మహిళలకు ఉచిత గ్యాస్ పథకం అందించినట్లు తెలిపారు. ఏదైతే హామీలు ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిందో అంతకంటే ఎక్కువే పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే సంక్రాంతి కానుకగా ఈ పథకంలో మహిళలకు లబ్ది చేకూర్చినట్లు స్పష్టం చేశారు. దీనిలో భాగంగా అడ్డతీగల సబ్ డివిజన్ పరిధిలోని నాలుగు మండలాలకు 238 మంది లబ్ధిదారులకు ఉజ్వల యోజన పథకంలో గ్యాస్ కనెక్షన్లు మంజూరు అయినట్లు తెలిపారు. అడ్డతీగల-69, రాజవొమ్మంగి - 155, గంగవరం-1, మరియు వై.రామవరం- 11 మంది లబ్దిదారులకు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. ఆయా లబ్ధిదారులకు ఉచితంగా సిలిండర్, రెగ్యులేటర్, స్టవ్, రబ్బరు ట్యూబ్, గ్యాస్ పుస్తకం అందజేశారు. వాస్తవముగా అవి కొనుగోలు చేయాలంటే ఒక్కో లబ్దిదారునికి రూ :4552/-ల ఖర్చు అవుతుంది కానీ కూటమి ప్రభుత్వం ఉచితంగా అందజేసినట్లు తెలిపారు. వాటిని లబ్ధిదారులకు ఆమె చేతులు మీదుగా పంపిణీ చేశారు. గ్యాస్ సరఫరా, గ్యాస్ కనెక్షన్లు విషయంలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా సిబ్బంది చూడాలని సూచించారు. కార్యక్రమం లో ఘ్రా××జ డైరెక్టర్ గొల్లపూడి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ లోతా లక్ష్మణరావు, ఏఎంసి డైరెక్టర్ గట్టి మాణిక్యం, స్థానిక సర్పంచ్ రమణి, ఎంపీటీసీ నల్లా సత్తిబాబు, నియోజకవర్గం తెలుగు మహిళా అధ్యక్షురాలు ముప్పన సావిత్రి,, మండలపార్టీ ఉపాధ్యక్షులు జెట్టి మధు,ముప్పన మోహన్, పెదిరెడ్ల సత్తిబాబు, రాజవొమ్మంగి ఎంపీడీఓ లోకుల యాదగిరీశ్వరరావు, జీసీసీ సిబ్బంది బుచ్చిరాజు, రవికుమార్, రెవెన్యూ సిబ్బంది పలు శాఖల సిబ్బంది కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన 3వ నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం..

### అస్సామీ చలనచిత్రం 'జూయిఫూల్ల అత్యంత ప్రతిష్టాత్మకమైన డాక్టర్ జుబీన్గార్గ్ మెమోరియల్ ఉత్తమ చలనచిత్ర అవార్డును గెలుచుకుంది; దహిని-ది విచ్ చిత్రానికి ఉత్తమ దర్శకుడిగా రాజేష్ టచ్‌రివర్ పురస్కారం అందుకున్నారు.




హైదరాబాద్ నేటి శుభోదయ ప్రతినిధి..: రెండు అద్భుతమైన రోజుల సినిమా శ్రేష్ఠత, సృజనాత్మక మార్పిడి మరియు సాంస్కృతిక వేడుకల తర్వాత నిరి9 అంతర్జాతీయ చలనచిత్రోత్సవం యొక్క మూడవ ఎడిషన్ ఈరోజు ముగిసింది. ప్రసాద్ ఫిల్మ్ ల్యాబ్స్ , రాజ్



భవన్ సంస్కృత ఆడిటోరియంలో నిర్వహించిన ఈ ఉత్సవం, భారతదేశం , విదేశాల నుండి చిత్రనిర్మాతలు, కళాకారులు, పరిశ్రమ అనుభవజ్ఞులు , సినిమా ఔత్సాహికులను ఒకచోట చేర్చే శక్తివంతమైన వేదికగా ఉద్భవించింది. రెండు రోజుల ఉత్సవంలో విభిన్న స్వరాలు, ఇతివృత్తాలు, సినిమా శైలులను ప్రతిబింబించే ఫీచర్ ఫిల్మ్‌లు, షార్ట్ ఫిల్మ్‌లు, షార్టర్ ఫిల్మ్‌లు , డాక్యుమెంటరీలలో అద్భుతమైన చిత్రాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గవర్నర్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఎం దాన కిషోర్, ఐఏఎస్ హాజరయ్యారు. తెలంగాణ ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీమతి సి ప్రియాంక ప్రత్యేక అతిథిగా హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న ఇతర ప్రముఖులలో జాతీయ చలనచిత్ర అవార్డుల సీనియర్ డైరెక్టర్ ఁ ఛైర్మన్ శ్రీ వివిఎన్ ఆదిత్య; నటుడు, డైరెక్టర్ అశోక్ కుమార్. ఎస్ వి ఎఫ్ ఎఫ్ వి ప్రిన్సిపాల్ అజిత సురభి తదితరులు ఉన్నారు.ఉత్సవం 2వ రోజున జరిగిన ప్యానెల్ చర్చలో సీమా బిశ్వాస్, కార్లిటామౌహిని, మనోజ్ నంద్వానా, జాదుమోని దత్తా, డాక్టర్ పద్మిని నాగులపల్లి, సతీష్, వై రవిశంకర్ మరియు ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మోని దేవి ఖౌండ్ వంటి ప్రముఖ వ్యక్తులు పాల్గొన్నారు. ఈ సెషన్‌ను సునీతా కృష్ణన్ మోడరేట్ చేశారు. ఈ చర్చలో సామాజిక మార్పు, స్వతంత్ర చిత్రనిర్మాణం, డిజిటల్ యుగంలో కథనం వంటి వాటిపై సంభాషణలు జరిగాయి. ఈ ఫిల్మ్ ఫెస్టివల్ లో విభాగాల వారీగా విజేతలు ఈ క్రింది విధంగా ఉన్నారు.ఫీచర్ ఫిల్మ్‌లు:

ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: జుయ్‌ఫూల్
రెండవ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: ఘర్
మూడవ ఉత్తమ ఫీచర్ ఫిల్మ్: దాహిని -- ది విచ్
జ్యూరీ ప్రత్యేక అవార్డు: కుహిపాత్
ఉత్తమ నటుడు (పురుషుడు): బిష్ణుఖర్గోరియా (ఆకాష్తేనునోదిర్ నామ్)
ఉత్తమ నటి (మహిళ): ఆకాంక్ష యాదవ్ (ఘర్)
ఉత్తమ బాలనటులు: నిహార్కశ్యప్, సానిదుల్ ఇస్లాం, మణిక్ అలీ (కుహిపాత్)
ఉత్తమ దర్శకుడు: రాజేష్ టచ్‌రివర్ (దాహిని -- ది విచ్)

లఘు చిత్రాలు:
ఉత్తమ లఘు చిత్రం: క్యారెక్టర్
రెండవ ఉత్తమ లఘు చిత్రం: అబశేషోత్
మూడవ ఉత్తమ లఘు చిత్రం: మనితశుభ్వం
జ్యూరీ ప్రత్యేక అవార్డు: చోరి
ఉత్తమ దర్శకుడు: హిమజ్యోతితలుక్దార్ (ఇలిష్)
ఉత్తమ నటుడు (పురుషుడు): సన్నీ కవాలే (చోరి)
ఉత్తమ నటి (మహిళ): సీమా బారువా (అబశేషోత్)

చిన్న చిత్రాలు:
ఉత్తమ చిన్న చిత్రం: దట్ అగ్లీ గ్రీన్ ప్లానెట్
రెండవ ఉత్తమ చిన్న చిత్రం: శేష్ చితి
మూడవ ఉత్తమ చిన్న చిత్రం: ఓమ్నిప్రెసెంట్

డాక్యుమెంటరీ చిత్రాలు:
ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం: గోల్డెన్థ్రెడ్
రెండవ ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం: ది ఎలిఫెంట్ హెవెన్
మూడవ ఉత్తమ డాక్యుమెంటరీ చిత్రం: పాపా -- ఫ్రమ్డార్క్‌నెస్ టు ది లైట్
ఉత్తమ నటుడు (పాపులర్): సమిత్ చౌదరి (డాక్టర్ నిశాంత్)

ముగింపు సందర్భంగా ఫెస్టివల్ డైరెక్టర్ డాక్టర్ జున్మోని దేవి ఖౌండ్ పాల్గొన్న వారందరికీ, జ్యూరీ సభ్యులకు, భాగస్వాములకు, స్వచ్ఛంద సేవకులకు మరియు ప్రేక్షకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఆమె మాట్లాడుతూ, "నిరి9 అంటే నిర్భయమైన రీతిలో కథ చెప్పడం మరియు అర్థవంతమైన సినిమా. ఈ రెండు రోజులు సినిమాలు సంస్కృతులను అనుసంధానించగలవని, శాశ్వత ప్రభావాన్ని సృష్టించగలవనే మా నమ్మకాన్ని పునరుద్ఘాటించాయి"అని అన్నారు.

## డబ్బుల విషయంలో రౌడీ షీటర్ దారుణ హత్య

### మద్యం తాగించి పక్కా ప్లాన్ తో ఘాతుకం
### కొత్తూరు శివ నగర్ కాలనీలో దారుణ ఘటన,
### 24 గంటల్లో కేసును ఛేదించిన కొత్తూరు పోలీసులు,
### మీడియా సమావేశంలో షాద్ నగర్ జోన్ డీసీపీ శిరీష,
### ఏసిపి లక్ష్మీనారాయణ,సీఐ జి.నర్సయ్య,



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 12: రంగారెడ్డి జిల్లా షాద్నగర్ నియోజకవర్గం కొత్తూరు మున్సిపాలిటి పరిధిలోని శివ నగర్ కాలనీలో ఓ వ్యక్తి అత్యంత దారుణంగా హత్యకు గురి ఆయన ఘటన ఆదివారం నాడు చోటు చేసుకుంది హత్యకు సంబంధించి షాద్ నగర్ జోన్ ఫ్యూచర్ సిటీ డీసీపీ శిరీష మీడియా సమావేశం నిర్వహించారు మృతి చెందిన రౌడీ షీటర్ మాధవ్ బిరాధర్(27) తో పాటు మిగతా వ్యక్తులపై చాలా చోట్ల కేసులు నమోదు అయి ఉన్నాయి మృతుడు నేరస్తులకు సంబంధించి ఆర్థిక లావాదేవీలకు ఉన్నాయని,ఇర్ఫాన్ సోదరితో మాధవ్ బ్రదర్ మాట్లాడుతున్నాడని అనుమానంతో పక్కా ప్రణాళికలో శివ నగర్ కాలనీలో నిర్మానుష్య ప్రాంతంలో కి తీసుకెళ్లి బీర్లు తాగించి మధ్యం మత్తులో ఉండగా బీర్ బాటిళ్లతో కత్తులతో విచక్షణ రహితంగా దాడి చేయడంతో అక్కడిక్కడే మృతి చెందాడు మృతుడి తల్లి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి నలుగురు నిందితులను పై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు పోలీసులు తెలిపారు హత్య కు ఉపయోగించిన ప్రతి ఆధారాలు లభించాయని ఎ1గా మహమ్మద్ ఓవైద్(21), ఎ 2మహమ్మద్ ఇర్ఫాన్ (19), ఎ3 నాసిర్ పాషా (19), ఎ 4 షేక్ సోహెల్ (25) వీళ్ళందరూ ఒకే ఏరియాకు చెందిన వారనీ ప్రత్యేక బృందాలుగా ఏర్పడి నేరస్తులను పట్టుకుని రిమాండ్ చేశామని తెలిపారు,

## కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేసిన

### ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: ఆర్మూర్ రైతు వేదికలో కళ్యాణ



లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రాకేశ్ రెడ్డి పాల్గొన్నారు.96మంది లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ డబ్బుల కోసం అప్పై చేసుకునే వారు దళారులను,ఏ పార్టీ నాయకులకు డబ్బులు ఇవ్వవలసిన అవసరం లేదు అని,ప్రభుత్వం ప్రతి ఆడపిల్ల పెళ్లి కి కొంత ఆర్థిక సహాయం చేయాలనే ఉద్దేశంతో ఈ పథకం అమలు చేస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు,బీజేపీ నాయకులు,లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ ఇలా త్రిపాఠి ని కలిసిన ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: సోమవారం ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి నిజామాబాద్ జిల్లా నూతన పాలనధికారి ఇలా త్రిపాఠి ని మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు.అలాగే నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.

## బీఆర్ఎస్ పార్టీ జెండా ఆవిష్కరణ



మంథని/మహాదేవ్‌పూర్, జనవరి- 12 నేటి శుభోదయ: మహాదేవ్‌పూర్ మండలం సూరారం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ జెండా గద్దెపై పార్టీ జెండాను సోమవారం మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సూరారం , రాపెల్లి కోట గ్రామాల్లో పలు కుటుంబాలను పరామర్శించి ధైర్యం చెప్పారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జాతీయ యువజన దినోత్సవం



చింతూరు డివిజన్ (నేటి శుభోదయ): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం జాతీయ యువజన దినోత్సవం నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్. కె రత్న మాణిక్యం తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ యువతకు మార్గ నిర్దేశకుడు,భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచ దేశాలలో చాటిన గొప్ప మేధావి స్వామి వివేకానందుడు అన్నారు. 'కెరటం నాకు ఆదర్శం...లేచి పడుతున్నందుకు కాదు... పడినా తిరిగి లేస్తున్నందుకు', 'ప్రయత్నం చేసి ఓడిపోగానీ.... ప్రయత్నం చేయడంలో మాత్రం ఓడిపోకు', 'లక్ష్యం కోసం అలుపెరుగక శ్రమిస్తుంటే...నేడు కాకపోయినా రేపైనా విజయం సాధ్యమవుతుంది' లాంటి వివేకానందుని బోధనలు నేటి యువతకు ఆచరనీయమన్నారు.కళాశాల వైస్ ప్రిన్సిపల్ ముల్లి శేఖర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉంటుందని, తమ విలువైన జీవితాన్ని నాశనం చేసే మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణ, అవగాహన, సామాజిక బాధ్యతతో కూడిన యువతే బలమైన సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జి.వెంకట్రావు,డాక్టర్.వై పద్మ,డాక్టర్. కె.శకుంతల,జి. హారతి,ఎస్.అప్పనమ్మ, కె.శైలజ,ఎం.నాగ మోహన్ రావు, జి.సాయికుమార్,ఆర్.మౌనిక,బి. శ్రీనివాసరావు, ఎన్.ఆనంద్,కె.లక్ష్మి ప్రసన్న, ఆర్. కిరణ్మయి, కె. కీర్తి,అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నక్షబాట ఆక్రమణకు గురి కావడంతో (ఎం.ఆర్.ఓ)కు విన్నతి

### బద్నాపూర్ శివారులో నుండి నిర్దవెల్లి,లేమామిడి గ్రామం వరకు ఉన్న నక్ష బాట



జనవరి 12 నేటిశుభోదయ: తలకొండపల్లి: తలకొండపల్లి మండలం బద్నాపూర్ గ్రామంలోని చంద్రదన గ్రామం శివారులో నుండి,బద్నాపూర్ శివారులో నుంచి నిర్దవెల్లి,లేమామిడి గ్రామం వరకు ఉన్న నక్ష బాట బద్నాపూర్ గ్రామంలో నుంచి నక్షబాట ఆక్రమణకు గురి కావడం జరిగింది. నక్షబాట ఆక్రమణకు గురి కావడంతో గ్రామంలోని రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారు.కొంతమంది పట్టాదారులు నక్షబాటను ఆక్రమించుకొని వారి పట్టా పొలంలో నుండి ఇష్టానుసారంగా రహదారిని తీయడం జరిగింది. అలా తీసిన రహదారి 10 పిట్లు మాత్రమే ఉంది. రైతులు పంట కోసం హార్వెస్టర్ మిషిన్లు కూడా రావట్లేదు.పండిన పంటను తరలించడానికి రైతులకు అనేక ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ నక్షబాట సమస్యపై ఈరోజు తలకొండపల్లి ఎమ్మార్వో కు గ్రామ రైతుల ఏకాభిప్రాయం మేరకు ఎమ్మార్వో కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.ఎమ్మార్వో ఈ సమస్యపై తక్షణమే చర్యలు తీసుకోవాలని గ్రామ రైతులు తమ సమస్యలను ఎమ్మార్వో కు వివరించడం జరిగింది.ఎమ్మార్వో త్వరలోనే నక్షబాట హద్దులు గుర్తిస్తానని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో,తోటపల్లి వెంకటయ్య,మల్లయ్య తోటపల్లి, మైసయ్య, గంగ రాములు, తుప్పరి శేఖర్,గంగ వెంకటయ్య,అనిల్, గంగ శివశంకర్ గౌడ్, పద్మ చెన్నకేశవులు,శంకరయ్య,కుమార్,నూకం వెంకటయ్య ,బద్నాపూర్ తలకొండపల్లి 12 వ వార్డు మెంబర్ నాయిని లక్ష్మి కాంత్ గౌడ్ మరియు గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## ఘనంగా మాదినేని నికిత పుట్టినరోజు వేడుకలు

### పలు సేవా కార్యక్రమాలు

### వృద్ధులను ఆదుకోవాలి -మాదినేని సునీత




వైరా నేటి శుభోదయ: వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతుల కుమార్తె నికిత పుట్టినరోజు వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. వైరా వరసిద్ధి వినాయక మందిరంలో గో పూజలు నిర్వహించి నిరుపేద మహిళలకు నిత్యఅవసర సరుకులు పంపిణీ గోవులకు దాన అందించారు. అనంతరం వైరా సాయిబాబా మందిరంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు వై బుచ్చి రామారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో 15 మంది వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు గొల్లపూడి వృద్ధుల విశ్వాస గృహం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మాదినేని సునీత మాట్లాడుతూ వృద్ధులను చిన్న పిల్లలతో సమానంగా చూడాలని వారికి కావలసిన వైద్య సేవలు సకాలంలో అందించి వారి ఆరోగ్యానికి తోడ్పడాలని ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు చలికాలంలో చలిని తట్టుకునేందుకు వృద్ధులకు దుపట్లను అందించమని తెలిపారు గతంలో కూడా ప్రతి సంవత్సరం వింటర్లో వృద్ధులనుఆదుకొని దుప్పట్లను అందించామని తెలిపారు. అనంతరం నికిత పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జోన్ చైర్మన్ చింతోజు నాగేశ్వరరావు క్లబ్బు కోశాధికారి గద్దెనీరజ క్లబ్ సభ్యులు నల్లమోతు లక్ష్మీనారాయణ పుప్పాల అనంతరామయ్య రంగా సత్యనారాయణ చింతలపూడి వెంకటేశ్వరరావు మాదినేని లక్ష్మణరావు నాగరాణి మాదినేని రామనారాయణ నాగమణి మాదినేని హారిక తదితరులు పాల్గొన్నారు

## కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### వైరా ఇంచార్జి ఏసిపి వసుంధర యాదవ్.



వైరా నేటి శుభోదయ: సంక్రాంతి పండుగ సందర్భంగా కోడిపందాలు పేకాట జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని వైరా ఇంచార్జ్ ఏసిపి వసుంధర యాదవ్ అన్నారు సోమవారం ఏసీపి కార్యాలయంలో జరిగిన విలేకరి సమావేశంలో ఆమె మాట్లాడుతూ సంక్రాంతి పండుగను ప్రజలు ప్రతి ఒక్కరు ఆనందంగా జరుపుకోవాలని పేకాట జూదం కోడిపందాలు వంటి కార్యక్రమాలు నిర్వహించి ప్రజలు ఆర్థికంగా నష్టపోవద్దని కోరారు ఈ కార్యకలాపాలకు జరిగిన సమాచారాన్ని ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు

## క్రాంతి కళాశాలలో ఘనంగా స్వామి వివేకానంద జన్మదిన వేడుకలు ..




వైరా నేటి శుభోదయ: స్థానిక ఎస్ ఆర్ ఠాగూర్ విద్యా సంస్థలైనశ్రీ క్రాంతి జూనియర్ కళాశాలఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలోస్వామి వివేకానంద జన్మదిన సందర్భంగా విద్యా సంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత , చైర్మన్ వాసిరెడ్డి సునీత నరేంద్ర దత్త చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. " రన్ ఫర్ స్వదేశీ".... కార్యక్రమంలో భాగంగా విద్యా సంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ మాట్లాడుతూ వివేకానందుని రచనలు రాజయోగ, కర్మయోగ, జ్ఞాన యోగ, మొదలైన రచనల ద్వారా యువతను ఉత్తేజపరిచిన ఘనత స్వామి వివేకానందునిది అని అందుకే ఆయన జన్మదినాన్ని " యువజన దినోత్సవం గా జరుపుకుంటున్నామని, ఆయన జీవిత విశేషాలను స్ఫూర్తిగా తీసుకుని వ్యక్తిగత విజయవంతంతో పాటుగా పరోక్షంగా దేశ సేవలో నిమగ్నమవాలని ఆ రకంగా యువత పటిష్టమైనటువంటి భవిష్యత్తును నిర్ణయించుకోవడం సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. యువజన దినోత్సవం సందర్భంగా కళాశాలలో విద్యార్థులకు వివిధ విభాగాలలో క్రీడలు నిర్వహించారు. మంచి ప్రావీణ్యత, ప్రతిభ కనపరిచిన విద్యార్థులను అభినందించి బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లింగారావు, ప్రిన్సిపల్ కృష్ణారావు, మజీద్ వేణు, అధ్యాపకులు,విద్యార్థులు పాల్గొన్నారు.



# సంతూర్ వారి సహకారంతో..

## వైరా ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో సందడిగా సాగిన ముగ్గుల పోటీలు..




వైరా నేటిశుభోదయ: వైరా ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షుడు మిట్టపల్లి కిరణ్ కుమార్,సంతూర్ డిస్ట్రిబ్యూటర్ వనమా వెంకటేష్ సంయుక్త ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగను పురస్కరించుకొని వైరా గాంధీ చౌక్ లో నిర్వహించిన ముగ్గుల పోటీలకు విశేష స్పందన లభించింది.. అత్యధిక సంఖ్యలో 80 మంది మహిళలు విద్యార్థులు ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్నారు.. సంక్రాంతి సంస్కృతి సాంప్రదాయాలను తెలిపే విధంగా రంగులతో ముగ్గులు వేశారు.. వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వర రావు అధ్యక్షత



వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వైరా ఎస్సై పుప్పాల రామారావు హాజరై మాట్లాడుతూ.. సంక్రాంతి అంటేనే ముగ్గుల పండుగ అని.. సంస్కృతి సాంప్రదాయాలను నేటి తరాలకు కొనసాగించేందుకై వాటి విశిష్టతను చాటి చెప్పేందుకు ఇటువంటి ముగ్గులు పోటీలు నిర్వహించటం ఎంతో అభినందనీయమని నిర్వాహకులను అభినందించారు.. సంతూర్ వారి సహకారంతో ఈ ముగ్గులు పోటీలు నిర్వహించడంతో కొంత ప్రత్యేకతను సంతరించుకుంది.. కార్యక్రమానికి వచ్చిన ప్రతి ఒక్కరికి సంతూర్ సబ్బును అందిస్తూ.. ఈ కార్యక్రమాన్ని మరింత ఉత్సాహంగా సాగేందుకు కృషి చేశారు.. ఈ ముగ్గులు పోటీల్లో మొదటి బహుమతి స్వప్న కు ట్రాలీ సూట్ కేసు, రెండో బహుమతి గుడిపుడి లీలావతి కు డిన్నర్ సెట్,మూడో బహుమతి మరో డిన్నర్ సెట్ ను టి.జానకి అందజేశారు . అంతేకాక 10 కన్సలేషన్ బహుమతులను నిర్వాహకులు అందించారు.. డాక్టర్ పెరుమాళ్ళ ఆశాజ్యోతి, దంత వైద్యులు బత్తుల రాజేశ్వరి, ఉపాధ్యాయులు ఇంద్రాణి లు ఈ ముగ్గుల పోటీలకు న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు.. ఈ కార్యక్రమంలో వర్తక సంఘం అధ్యక్షులు వనమ విశ్వేశ్వరరావు, డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి ఆర్యవైశ్య మహాసభ మొదటి ఉపాధ్యక్షులు నూకల శ్రీనివాసరావు ( వాసు)) ఆర్యవైశ్య మండల పట్టణ అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్ దారా కృష్ణ, ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీతఆర్యవైశ్య మహిళ విభాగం నాయకులు బొగ్గవరపు సునీత, అనుమోలు కృష్ణకుమారి వాసవి వనిత క్లబ్ మిట్టపల్లి మహాలక్ష్మి ఉపాధ్యక్షులు వనమా జ్యోతి వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు నంబూరు శ్రీనివాసరావు వనమా సూరి రామాలయం మాజీ చైర్మన్ మిట్టపల్లి సత్యబాబు నూకల శ్రీనివాసరావు నూకల ప్రసాద్ గజ్జల కృష్ణమూర్తి మిట్టపల్లి రమణ కొల్లా రాంబాబు మిట్టపల్లి నాగేశ్వరరావు కొమిరిశెట్టి శ్రీధర్ కొనతాలపల్లి సుబ్బారావు వనమా చరిష్మా కొప్పురావూరి సుమంత్ ఎంద్రపుడి శంకర్ తెల్లాకుల సందీప్ వేముల కిషోర్ రాయల అన్నపూర్ణ రంగా సింహాద్రి సుగ్గల మాధవి వజినే పల్లి రవి , వజినేపల్లి చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు..

## మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ ఆఫీస్ వైరాలోనే కొనసాగించాలి

### రౌండ్ టేబుల్ సమావేశంలో అఖిలపక్ష పార్టీల డిమాండ్



వైరా నేటి శుభోదయ: వైరాలో గల మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్యాలయాన్ని బోనకల్‌కు తరలించడానికి ప్రభుత్వం పూనుకోవడం సరైన చర్య కాదని, ఎంవిఐ కార్యాలయాన్ని వైరాలోనే కొనసాగించాలని అఖిలపక్ష రాజకీయ పార్టీలు డిమాండ్ చేశాయి. సోమవారం వైరా సిపిఐ(ఎం) కార్యాలయం బోడేపూడి వెంకటేశ్వరరావు భవనంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కార్యదర్శి చింతనిప్పు చలపతిరావు అధ్యక్షతన నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో పార్టీ వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం, బీఆర్ఎస్ మండల కార్యదర్శి బాణాల వెంకటేశ్వర్లు, వైరా టౌన్ అధ్యక్షులు మద్దెల రవి, టీడీపీ నాయకులు సురేందర్, మోత్కూరు వెంకటేశ్వర్లు పాల్గొని మాట్లాడుతూ వైరా, తల్లాడ, కొనిజర్ల, బోనకల్, మధిర, ఎర్రుపాలెం మండలాలకు కేంద్రంగా ఉన్న జంక్షన్ వైరా పట్టణమని, అలాంటి వైరాలోనే మోటార్ వెహికల్ రిజిస్ట్రేషన్ కార్యాలయం ఉండటం ప్రజలకు ఎంతో సౌకర్యంగా ఉంటుందని వారు అన్నారు. రైతులు, ట్రాక్టర్లు, ఇతర వాహనాల రిజిస్ట్రేషన్ కోసం, డ్రైవింగ్ లైసెన్స్ పనుల కోసం బోనకల్‌కు వెళ్లాల్సిన పరిస్థితి వస్తే ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని పేర్కొన్నారు. వైరా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రంగా ఉన్న వైరాలోనే మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయం కొనసాగించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మధిర ఎమ్మెల్యేగా, ఉప ముఖ్యమంత్రి అయిన మల్లు భట్టి విక్రమార్క బోనకల్‌లో అవసరమైతే నూతనంగా సబ్ రిజిష్టేషన్ ఆఫీస్ ఏర్పాటు చేయాలని, కానీ వైరాలో ఉన్న కార్యాలయాన్ని మాత్రం తరలించకూడదని సూచించారు. వైరాలోని మోటార్ వెహికల్ కార్యాలయాన్ని తరలించే ప్రయత్నం చేస్తే ప్రజల ఆగ్రహాన్ని ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ ప్రాంతంలోని అన్ని మండలాల ప్రజలను సమీకరించి ప్రభుత్వ చర్యకు వ్యతిరేకంగా ఆందోళనలు ఉధృతం చేస్తామని అఖిలపక్ష నాయకులు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిపిఐ(ఎం) పార్టీ జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ, వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు నాయకులు తోట నాగేశ్వరరావు, షేక్ నాగుల్ పాషా, కొంగర సుధాకర్, టీఆర్ఎస్ నాయకులు లాల్ మహమ్మద్, టీడీపీ నాయకులు శ్రీనివాసరావు, బీజేపీ నాయకులు మనుబోలు వెంకటకృష్ణ, ఏదునూరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## రంగవల్లి పోటీలకు సర్వం సిద్ధం

### నిర్వాహకుడు డాబా శ్రీను



నేటి శుభోదయ: స్థానిక మండలంలోని తాత కుంట్ల గ్రామంలో రంగవల్లి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు నెక్కలపు శ్రీనివాసరావు అలియాస్ దాబా శ్రీను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎన్ టి వెంకటేశ్వరరావు, ఎన్ఆర్ఐ వల్లభనేని గిరిబాబు, తుమ్మలపల్లి అనిల్, ధమాలపాటి సాంబశివరావు, పలగాని మాధవరావు, రెడ్డి వెంకటేశ్వరరావు, కాట్రగడ్డ రంజిత్ ఆకుల రాధాకృష్ణ, కుమార్, కాజా శ్రీనివాసరావు, రెడ్డి శేషగిరిరావు తదితరులు ప్రాంగణాన్ని పర్యవేక్షించారు. విస్సన్నపేట మండల కేంద్రంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయల సుబ్బారావు, బిజెపి జిల్లా నాయకులు గుత్తా శివ సుబ్రహ్మణ్యం, మండల తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాగంటి సత్యనారాయణ చౌదరి (నాని), తిరువూరు ఏఎంసీ డైరెక్టర్ పల్లెపాం రాంబాబు, కమతం సురేష్ నల్లమోతు లక్ష్మీనారాయణ మాదినేని దుర్గ ప్రసాద్ మాదినేని లక్ష్మణరావు వై బుచ్చి రామారావు పాల్గొన్నారు నిర్వాహకులు తదితరుల సారాధ్యంలో తెలుగింటి ఆడపడుచులకు ముగ్గుల పోటీ నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమాల లో మాదిగ కార్పొరేషన్ చైర్మన్ ఉండవల్లి శ్రీదేవి పాల్గొన్నట్లు విశ్వసినీ వర్గాల సమాచారం అందుతుంది.

## ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ మండల ఉపాధ్యక్షుని గా అలీ భాష ఎంపిక



యాడికి జనవరి 12 అనంతపురం జిల్లా రిపోర్టర్ బండారు బాలకృష్ణ నేటి శుభోదయ తెలుగు దినపత్రిక : మండలానికి చెందిన ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ సోమవారం యాడికి మండల ఉప ఉపాధ్యక్షుడిగా అలీ భాష నేషనల్ ప్రెసిడెంట్ హాజీ మహమ్మద్ ముజాహిద్, నేషనల్ చైర్మన్ షోయబ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అలీ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు యాడికి మండల ఉపాధ్యక్షుడిగా పదవి ఇచ్చినందుకు ఎల్లప్పుడూ యాడికి ప్రజలకు అందుబాటులో ఉండి నా దృష్టికి ఏదైనా సమస్య తీసుకుని వస్తే ఆ సమస్యను కచ్చితంగా పరిష్కరించే విధంగా నా వంతు సహాయ సహకారాలు అందిస్తానని పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు..

## సర్పంచుల సారధివై నడిపించు..

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొమ్ము కృష్ణను సన్మానించిన ఎమ్మెల్యే



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 12 : రంగారెడ్డి జిల్లాలో సర్పంచుల సారధిపై అందరిని నడిపించాలని ప్రభుత్వ సహాయ సహకారాలు వెన్నుదన్నుగా నిలుస్తాయని షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. సోమవారం ఎమ్మెల్యే స్వగృహంలో రంగారెడ్డి జిల్లా సర్పంచ్ల సంఘం నూతన అధ్యక్షుడు కొమ్ము కృష్ణ ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఎమ్మెల్యేకు కండువా కప్పి సన్మానించారు. పూల బొకే అందజేసిన అనంతరం ఎమ్మెల్యే శంకర్ అధ్యక్షుడు కొమ్ము కృష్ణకు శాలువాతో సత్కరించి అభినందించారు. గ్రామ స్వరాజ్యాలకు బాటిల్ వేస్తూ సర్పంచుల సారధిగా ముందుకు నడిపించాలని ఈ క్రమంలో తన సహాయ సహకారాలు ఎల్లవేళలా పుష్కలంగా అందిస్తానని తెలిపారు. సర్పంచులను రాజకీయాల్లో కతీతంగా సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని గ్రామ సమస్యలలో తలెత్తుతున్న వాటిని పరిష్కరించి ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలని తెలిపారు. కొమ్ము కృష్ణ మాట్లాడుతూ తనపై గురుతరమైన బాధ్యత పెట్టినందుకు సంఘానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ఎమ్మెల్యే సహాయ సహకారాలు ఎల్లవేళలా తనకు ఉండాలని ఆ విధంగా ఆశీర్వదించాలని కొమ్ము కృష్ణ కోరారు. పలువురు నాయకులు కొమ్ము కృష్ణకు శుభాకాంక్షలు తెలియజేసి అభినందించారు..

## బిఆర్ఎస్ వికారాబాద్ పట్టణ బిసి విభాగం జనరల్ సెక్రటరీగా నర్సింహా



నేటి శుభోదయ వికారాబాద్ 12 జనవరి : వికారాబాద్ పట్టణంలోని తన నివాసంలో పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో సమావేశమైన వికారాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారు. సమావేశంలో భాగంగా నాయకులు నర్సింహాలిగారిని పట్టణ లిబిసి విభాగం జనరల్ సెక్రటరీ గా నియమించారు. ఈ సందర్బంగా.. నాయకులు నర్సింహా గారికి శుభాకాంక్షలు తెలిపిన డాక్టర్ మెతుకు ఆనంద్ గారు... సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న మోసాలని ఎప్పటికప్పుడు బిఆర్ఎస్ పార్టీ తరుపున ప్రజలకు వివరించాలని, వచ్చే మున్సిపాలిటీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ పట్టణ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మాజీ కౌన్సిలర్ అనంత్ రెడ్డి, సీనియర్ నాయకులు బూరుగుపల్లి శ్రీనివాస్ రెడ్డి, ఆర్. మల్లేశం, మంచన్పల్లి సురేష్, పట్టణ జనరల్ సెక్రెటరీ గాండ్ల మల్లికార్జున్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, పట్టణ మైనారిటీ విభాగం అధ్యక్షులు ముర్తుజా అలీ, పట్టణ ఎస్ సి విభాగం అధ్యక్షులు రమణ, పట్టణ బిసి విభాగం అధ్యక్షులు కిషోర్, పట్టణ యువజన విభాగం అధ్యక్షులు గిరీష్ కొఠారి, నాయకులు షఫీ, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## కొడితే సిక్స్ కొట్టాలి.. ఆడితే రఫ్ఫాడాలి

### ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేరిట క్రికెట్ టోర్నమెంట్..

### అభిమానుల ఆధ్వర్యంలో ఏర్పాటు..

### టోర్నమెంట్ ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 12 : ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేరిట ఆయన అభిమానులు క్రికెట్ టోర్నమెంట్ ఏర్పాటు చేశారు. పట్టణంలోని మినీ స్టేడియంలో ఈ క్రీడలను ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యువత క్రీడల్లో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. క్రీడాకారులు ఎప్పుడు ఇలాంటి సహకారం అవసరమైన తన అండ ఉంటుందని వెల్లడించారు. స్ఫూర్తిదాయకంగా ఆడి నియోజకవర్గానికి మంచి పేరు తీసుకురావాలని క్రీడాకారులను కోరారు. కొడితే సిక్స్ కొట్టాలి అడిగితే రఫ్ వాడాలి అన్న చందంగా ఎమ్మెల్యే బ్యాటు పట్టి బంతులను దీటుగా ఎదుర్కొని పరుగులు సాధించారు. నియోజకవర్గ పరిధిలో టీం లతో జరుగుతున్న ఈ పోటీలకు సంబంధించి విన్నర్ టీంకు రూ. 25000, రన్నర్ టీంకు రూ. 15000 బహుమతిగా ఇస్తున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు. నేతలు చెంది తిరుపతిరెడ్డి, జమురుద్ ఖాన్, ముబారక్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో,మన శంషాబాద్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో ప్రారంభమైన స్వచ్ఛత హీ సేవ:ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్




రాజేంద్రనగర్,జనవరి 12(శుభోదయ):స్వామి వివేకానంద జయంతి వేడుకల్లో,మన శంషాబాద్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవాలనే లక్ష్యంతో ప్రారంభమైన స్వచ్ఛత హీ సేవ 2026'కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తెలిపారు.వివేకానందుడు చెప్పినట్లు 'సేవయే పరమావధి'.మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం కూడా దేశానికి మనం చేసే ఒక గొప్ప సేవ.ప్రభుత్వం మాత్రమే కాకుండా,ప్రతి పౌరుడు తన వంతుగా 'మన ప్రాంతాన్ని శుభ్రంగా ఉంచుకుందాం' అనే నినాదాన్ని





పాటించాలని శంషాబాద్ జోనల్ కమిషనర్ చంద్రకళ,శంషాబాద్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుమన్ రావు తో కలిసి పరిశీలించడం జరిగిందని ఆయన సూచించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..మన పిల్లలు ఆడుకునే పార్కులు,మనం నడిచే వీధులు చెత్తాచెదారం లేకుండా చూసుకోవడం మన ప్రాథమిక విధి.యువజన దినోత్సవం కాబట్టి,యువత అంతా స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ఈ జనవరి 11 నుండి ఫిబ్రవరి 15 వరకు జరిగే ఈ కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.చెత్త లేని శంషాబాద్ప్రతి చెత్త ముక్కా ముఖ్యం' అనే విషయాన్ని గుర్తుంచుకుని,మన ప్రాంతాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుకుందాం అని సూచించారు.ఈ మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన 'గ్రీన్ ఎర్త్ ఇంటిగ్రేటెడ్ ఫెసిలిటీ ప్రైవేట్ లిమిటెడ్ద వారిని అభినందిస్తున్నాను.మనమందరం కలిసి స్వచ్ఛ భారత లక్ష్యాన్ని సాధిద్దాం అన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**చెక్కుల పంపిణిలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు జంగా నర్సిములు, నందిగామ మాజీ ఎంపీటీసీ సభ్యులు కుమారస్వామి గౌడ్**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 12 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని నందిగామ మండలంలోని అంతిరెడ్డిగూడలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆ పార్టీ అధ్యక్షుడు జంగా నరసింహులు యాదవ్, మాజీ ఎంపీటీసీ సభ్యులు దేపల్లి కుమారస్వామి గౌడ్ స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల సమక్షంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని పేర్కొన్నారు. అంబటి మహేందర్ (60,000), ఏంబడి జయమ్మ(60,000), సిరివాటి గోపాల్(27,000)కి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు దేపల్లి శంకరయ్య, యంబాడి జంగయ్య, అంతిరెడ్డిగూడ వార్డ్ సభ్యులు దేపల్లి చంద్రశేఖర్, దేపల్లి దీపిక శ్రీశైలం, అంబడి అంజి, గట్టుపల్లి యాదగిరి మరియు కాంగ్రెస్ నాయకులు మెక్కొండ యాదయ్య, మార్క్ రమేష్, దేపల్లి రాజేందర్, గుండాల ఆంజనేయులు, ప్రేమ్, గుండాల నర్సింహ, ప్రణయ్, మధు, జంగయ్య, జగన్, నరహరి, బుచ్చయ్య, అంజయ్య, పి అంజయ్య, ఏ నర్సింహ, హరి కృష్ణ, జంగా నర్సింహ తదితరులు పాల్గొన్నారు..

## చైనా మాంజతో ప్రమాదం పొంచి ఉంది జాగ్రత్త వహించండి

**తెలంగాణ ఉద్యమ ఉద్యమకారులు ఆకుల నవీన్ కుమార్, కుమ్మరి శివశంకర్, అయినబోని శ్రీశైలం ముదిరాజ్**

**చిల్కూర్ గ్రామ పజలకు అవగాహన**



చేవెళ్ల నేటి శుభోదయ ప్రతి నిధి జనవరి 12 : మొయినాబాద్ మున్సిపాలిటీ చిల్కూర్ గ్రామంలో చైనా మాంజ వల్ల ఎవరికి అపాయం కలగవద్దు ఉద్దేశంతో సోమవారం నాడు ద్విచక్ర వాహనానికి సేఫ్టీ రాడ్లు బిగించి వినూత రీతిలో ప్రజలకు అవగాహన కల్పించారు ముందుకు వచ్చి ప్రజలందరి ప్రాణాలు సంక్రాత్రి పండుగ సందర్భంగా చిన్నారులు, పెద్దలు అవగాహన లేకపోవడం వల్ల చైనా మాంజతో ప్రమాదం పొంచి ఉందని విద్యార్థులు ఎంతో మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరమైన విషయము అని గమనించి తెలంగాణ ఉద్యమకారులు ఆకుల నవీన్ కుమార్, కుమ్మరి శివ శంకర్, శ్రీశైలం ముదిరాజ్ కార్యక్రమం చేయడం అభినందనీయమని గ్రామస్తులు వీరిని అభినందించారు ఈ కార్యక్రమంలో పెద్దలు బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జె వంత్, బైకని చెన్నయ్య చదువు రామచందర్, సిద్ధాంతి సుభాష్, గౌడ్ గరుగు రజినీకాంత్ ముదిరాజ్ ఊరడి రాములు ముదిరాజ్ జొన్నాడ బాల్ రాజ్, అల్లి దేవయ్య గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రజావాణిలో 35 ఫిర్యాదులను స్వీకరించిన

**పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: సోమవారం నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది.సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి,పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

# బిజెపికి ఎన్నికలు వస్తే దేవుడి పేరుతో ఓట్లు అడిగే హక్కు ఎవరిచ్చారు

**రాష్ట్ర వ్యాప్తంగా వచ్చే మున్సిపల్ ఎన్నికలలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**

**ప్రజలు కోరుకున్న వాళ్లకు బీ ఫాం ఇస్తాం..**

**కాంగ్రెస్ దే ఈసారి మేయర్ సిట్**

**దేశంలో ఉన్న ఉద్యోగాలు తీసేసిన ఘనత మోడీ దే**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: సోమవారం నిజామాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు కాట్పల్లి నగేష్ రెడ్డి అధ్యక్షతన విలేకరుల సమావేశం నిర్వహించారు. ప్రియాంక గాంధీ జన్మ దినం సందర్భంగా కేట్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. ఎన్నిక లొస్తే దేవుడి పేరుతో ఓట్లు అడిగే హక్కు బీజేపీకి ఎవరిచ్చారని,మేము పూజ చేసుకొనిదే ఇంటినుంచి బయటకు రామని టిపిసిసి అధ్యక్షులు,ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాము అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం,అభివృద్ధితోనే మేము ధీమా వ్యక్తం చేస్తున్నాని,ధర్మపురి శ్రీనివాస్ హయంలో నిజామాబాద్ లో మేయర్ సీట్ కైవసం చేసుకున్నామని,ఈసారి మేయర్ సిట్ మాదేనన్నారు.ఎలాంటి బంధు ప్రీతి చూడకుండా ప్రజలు కోరుకున్న వాళ్లకు మాత్రమే బీ ఫాం ఇస్తామని చెప్పారు.దేశంలో ఉన్న ఉద్యోగాలు తీసేసిన ఘనత మోడీ ప్రభుత్వానిదని గుర్తు చేశారు.అన్ని పథకాల్లో మా వాటా ఉన్నదన్న బీజేపీ వారు గెలిచిన రాష్ట్రలలో ఎందుకు మేము ఇస్తున్న సంక్షేమ పథకాలు ఇవ్వడం లేదని ప్రశ్నించారు.పదేళ్ల బీఅర్ఎస్ కాలంలో రూ.7.5 లక్షల నుంచి 8 లక్షల కోట్లు అప్పులు చేసి,కేసీఆర్ పాం హౌస్ కు పరిమితమయ్యారని అన్నారు.5 లక్షల 70 వేల కోట్ల విదేశీ పెట్టు బడులు రేవంత్ రెడ్డి మన తెలంగాణ రాష్ట్రానికి తెప్పించారు. 2.5 ఏళ్ల కాలంలో.. కాంగ్రెస్ ఇచ్చినా సంక్షేమం ఇప్పటి వరకు ఏ పార్టీ ఇవ్వలేదన్నారు.రేషన్ కార్డు లేని బీద వాడు లేడన్నారు.రాష్ట్రంలో సన్న బియ్యం,ఉచిత బస్సు ఇస్తున్నామన్నారు. ఇల్లు లేని పేదవాడు లేకుండా చేయడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు.ఎందుకు బిజెపి కి ఓటు వేయాలో నాయకులు చెప్పాలని, డీజిల్,పెట్రోల్ రేట్లు పెంచినందుకా ? ఉద్యోగాలు ఇవ్వనందుకా? దేవుడి పెరుమీద ఓట్లు అడిగే హక్కు మీకు ఎవరు ఇచ్చారని,మేము కూడా పూజ చేసుకోనిదే అడుగు బయట పెట్టమని,అలాగని బిజెపి వాళ్ళలా శ్రీ రాముని పేరు మీద ఓట్లు అడగమని అన్నారు.12 ఏండ్లు ప్రజలు అవకాశం ఇస్తే బీజేపీ ఏమి అభివృద్ధి చేసిందని ఎద్దేవా చేశారు.ఎన్నికలపుడు మాత్రమే పార్టీ అని,అనంతరం అభివృద్ధి కోసం కలసి పని చేస్తామన్నారు.బీఅర్ఎస్ నాయకులు దొడ్డు బియ్యాన్ని సన్న బియ్యం చేసి,కోట్లు గడించిన జిల్లా అని,కె జి టూ పీజీ అని ఉదరగొట్టారని చేసింది ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రతి మండలానికి ఇంటిగ్రేటెడ్ స్కూల్ దిశగా అడుగులు వేస్తున్నామన్నారు.నిజామాబాద్ జిల్లాలో ఎయిర్ పోర్ట్ కోసం కృషి చేస్తున్నామని త్వరలోనే ఆ కళ నెరవవేరు తుందనన్నారు.రెండున్నర ఏళ్ళల్లో మేము ప్రజలపై చూపిన ప్రేమ,అభిమానం కాంగ్రెస్ పార్టీ రానున్న ఎన్నికల్లో ఉపయోగ పడుతుందన్నారు. విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ.. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలైన రావచ్చని,ప్రజాస్వామ్యంలో ప్రజల ఆదరణ పొందాలన్నారు.ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంభూపాల్, నూడా చైర్మన్ కేశవేణు,నగర అధ్యక్షుడు బొబ్బిలి రామకృష్ణ,సేవాలాల్ అధ్యక్షులు వైశాక్షి సంతోష్,మాజీ మేయర్ ఆకుల సుజాత,రత్నాకర్, జావిద్ అక్రమ్, శ్రీశైలం,కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్ర మోదీ పథకాలు.. అందిస్తాయి విజయాలు..

**మున్సిపాలిటీలో గెలుపే లక్ష్యంగా ముందడుగు..**

**కౌన్సిలర్ గా పోటీ చేసేవాళ్లు దరఖాస్తులు చేసుకోవచ్చు..**

**ఇక్కడ అమలు చేస్తున్న పథకాలన్నీ మోదీ అందించినవే..**

**మహబూబ్ నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ..**

**ఏబి కాంప్లెక్స్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఎంపీ**



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి జనవరి 12 : అమృత ద్వారా తాగునీటిని ఇచ్చాడు.. రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్న బియ్యం తినిపిస్తున్నాడు.. ముద్ర ద్వారా చిన్న వ్యాపారులకు రుణాలు అందిస్తున్నాడు.. పల్లెల అభివృద్ధికి పంచాయతీలకు నిధులు కేటాయిస్తున్నాడు.. మొత్తం చేస్తున్నది మోడీ అయినప్పటికీ అప్పుడు బీఆర్ఎస్.. ఇప్పుడు కాంగ్రెస్ తామే చేస్తున్నట్లు ప్రచారం చేసుకుంటున్నారు.. ఇకనైనా నిజం గుర్తించండి.. భారతీయ జనతా పార్టీని గెలిపించండి.. అంటూ మహబూబ్ నగర్ ఎంపీ డీకే అరుణ పిలుపునిచ్చారు. పట్టణంలోని ఏబి కాంప్లెక్స్ లో మంగళవారం జరిగిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం పురపాలికలను, గ్రామాలను ఎంతగానో అభివృద్ధి చేస్తుందని గుర్తు చేశారు. రైతులకు కావలసిన అవసరాలు తీర్చడంతో పాటు రహదారుల నిర్మాణం పెద్ద ఎత్తున చేపడుతుందని అన్నారు. జాతీయ రహదారులు సర్వాంగ సుందరంగా రూపుదిద్దుకోవడానికి ఎన్డీఏ ప్రభుత్వమే కారణమని అన్నారు. ఇక్కడ తమ ప్రభుత్వం లేకపోయినా తెలంగాణ ప్రాంతాన్ని కేంద్ర ప్రభుత్వం అన్ని విధాల అభివృద్ధి చేసిందని పేర్కొన్నారు. దీనిని ఇంటింటికి తీసుకువెళ్లవలసిన బాధ్యత నేతలు, కార్యకర్తలపై ఉందని ఆమె స్పష్టం చేశారు.

**ఆశీస్సులు ఇవ్వండి..**

భారతీయ జనతా పార్టీ నుంచి మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులకు షాద్ నగర్ ప్రజలు ఆశీస్సులు అందించి ఘనవిజయాన్ని ఇవ్వాలని ఎంపీడీకే అరుణ కోరారు. కౌన్సిలర్గా నిలబడాలనుకునే వ్యక్తులు ఈ నెల 16వ తేదీలోపున దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలను ప్రజలకు చెప్పాలని, కాంగ్రెస్, బీఆర్ఎస్ లు ప్రజలను ఎలా మోసం చేస్తున్నాయో బయటపెట్టాలని ఆమే సూచించారు. క్షేత్రస్థాయిలో తమ పార్టీ నుంచి గెలిచిన సర్పంచులను బలవంతంగా భయపెట్టి అధికారం ఉందని అహంకారంతో కాంగ్రెస్లో చేర్చుకుంటున్నారని ఆరోపించారు. ఈసారి పురపాలికలో ఘనవిజయాన్ని అందించి భారతీయ జనతా పార్టీ అభ్యర్థులకు ఒక్క అవకాశం ఇవ్వాలని ఈ సందర్భంగా ఆమె కోరారు. నేతలు అంతే బాబయ్య, పాలమూరు విష్ణువర్ధన్ రెడ్డి, డాక్టర్ విజయకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ జిల్లా ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు

**– పోలీస్ కమీషనర్ సాయి చైతన్య**




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: నిజామాబాద్ జిల్లా ప్రజలందరికి సంక్రాంతి పర్వదిన సందర్భంగ పోలీస్ కమిషనర్ సాయి చైతన్య,పోలీస్ శాఖ వారి తరపున సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు.సంక్రాంతి పండుగ పూట ఇంటిల్లిపాది అంగరంగ వైభవంగా మూడు రోజుల పాటు భోగి,సంక్రాంతి,కనుమ పండుగలను జరుపుకోవడం మన అందరి సాంప్రదాయం అని,ప్రజలందరు వారి కుటుంబ సభ్యులతో నిండు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవనము గడుపవలెననీ కోరుకున్నారు.

## కోరుకొండ, సీతానగరం మండలాల్లో జోరుగా పల్లె పండుగ - 2. 0 కార్యక్రమంలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

**బూరుగుపూడి గ్రామంలో గజమాలతో ఘనంగా సత్కరించిన గ్రామస్తులు, కూటమి నాయకులు..**



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి ( ఏ.కె); రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న 'పల్లె పండుగ 2.0' కార్యక్రమంలో భాగంగా కోరుకొండ, సీతానగరం మండలాలలోని పలు గ్రామాల్లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు రాజానగరం నియోజకవర్గ ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పలు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు జోరుగా నిర్వహించారు. నియోజకవర్గంలో సోమవారం ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు. పలు గ్రామాలలోని నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్లకు, ఓవర్ హెడ్ ట్యాంకులకు, కమ్యూనిటీ హాల్స్ కు లాంచనంగా శంకుస్థాపనలు చేశారు. అలాగే నిర్మాణాలు పూర్తయిన సిసి రోడ్లకు పలు గ్రామాలలోని రైన్లకు ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకులను ప్రారంభించారు. ఇదిలా ఉండగా కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలో పల్లె పండుగ వారోత్సవాలు 2.0 లో భాగంగా జల జీవన్ మిషన్ పథకం ద్వారా రూ. 56 లక్షలతో నిర్మించనున్న ఓహెచ్ఎస్ఆర్ వాటర్ ట్యాంకుకు



శాసనసభ్యులు బలరామకృష్ణ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామంలోని జనసేన నాయకులు, కార్యకర్తలు కూటమి నాయకులు అభిమానులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. జనసేన పార్టీ సీనియర్ నాయకులు డాక్టర్ అడపా శ్రీనివాస్ సారధ్యంలో ఎమ్మెల్యే బలరామకృష్ణ కు సాలువాలు కప్పి, గజం మాలలతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలు సమస్యలను డాక్టర్ అడపా శ్రీనివాస్ ఎమ్మెల్యే బలరామకృష్ణ దృష్టికి తీసుకొచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీల సీనియర్ నాయకులు కంటే నాగ కేశవరావు, అడ్డాల శ్రీనివాస్, ఎర్రంశెట్టి పోలా రావు, కంటే గణపతి రావు, నాగార్జున, బుజ్జి, పండు, ముక్కా రాంబాబు, పోలేపల్లి రామారావు, స్థానిక నాయకులు, జనసేన, తెలుగుదేశం బిజెపి పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు..

## స్వామి వివేకానంద యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకం

**– కొండకల్ నరేందర్ రెడ్డి.**



రాజేంద్రనగర్,జనవరి 1 2(నేటి శుభోదయ):స్వామి వివేకానంద యావత్ ప్రపంచానికి స్ఫూర్తిదాయకం మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల నరేందర్ రెడ్డి అన్నారు.మణికొండ డివిజన్ నెక్నాపూర్ డివిజన్ భారతీయ జనతా పార్టీ శాఖ కార్యాలయంలో స్వామి వివేకానంద జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు.ఈ సందర్భంగా ఆయన సేవలను గుర్తు చేస్తూ భారతదేశ ఔన్నత్యాన్ని, ఆధ్యాత్మికతను విశ్వవ్యాప్తం చేసిన చైతన్య మూర్తిగా,తత్వవేత్త,యువతకు స్ఫూర్తి ప్రదాత,వివేకానందుని ఆశయాలు స్ఫూర్తిగా తీసుకొని భారత ప్రధాని మోడీ నాయకత్వంలో వికసిద్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని గుర్తు చేయడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కొండకల్ల నరేందర్ రెడ్డి,మణికొండ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు బి రవి కాంత్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ నెంబర్ జే సిద్ధప్ప,పాకనాటి సత్యనారాయణ,మధు ఒర్స్ రాజేష్,భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 65 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ జనవరి 12 నేటి శుభోదయ: ఆర్మూర్ పట్టణంలో సోమవారం ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,మున్సిపల్ కమిషనర్ శ్రావణి,అదనపు కలెక్టర్ అంకిత్ లతో కలిసి వివిధ వార్డులలో రూ.65 కోట్లతో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు.అభివృద్ధిలో ప్రజలు భాగస్వామ్యం కావాలని డ్రైనేజీ నిర్మాణాలు చేసి వాటి పక్కన మొరం ఎందుకు పోయడం లేదు అని



అధికారులను అడిగారు.వడ్డెర కాలనిలో డ్రైనేజీ నిర్మాణం నసీరంకంగా ఉంది అని ఎమ్మెల్యేకు కాలనీ వాసులు తెలపడంతో,మరి ఒక సారి ఇలాంటి పనులు చేస్తే కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టో పెట్టాలని అధికారులకు ఆదేశించారు.అధికారులు ప్రతిరోజు ఉదయం,సాయత్రం పనుల పురోగతి పరిశీలించాలని,అన్ని పనులను మున్సిపల్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే లోపల పనులు ప్రారంభం కావాలని ఆదేశించారు.మామిడిపల్లి లో పనులు కోసం నిధులు గత ప్రభుత్వం హయాంలో మజూరు చేసి శిలాఫలకం ద్వారా పనులు ప్రారంభం చేసి ఎందుకు ఆపారు తెలుపాలని అధికారులను కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు మందుల బాలు,కంచెట్టి గంగాధర్,పాలేపురాజు,కలిగోట్ గంగాధర్,సుంకరి రంగన్న,ఉదయ్ గౌడ్,భారత్,కుమార్,తిరుపతి నాయక్,బలిపల్లి నర్సారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'పండుగ సాంప్రదాయం ముసుగులో జూద క్రీడలు ప్రోత్సహించడం బాధాకరం'

### వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కంటే వినయ్ తేజ



కోరుకొండ, నేటి శుభోదయ ప్రతినిధి (ఏ.కె); సంక్రాంతి పండుగ పేరు చెబితేనే గోదావరి జిల్లాలలో సంబరాల భారీ ఎత్తున కొనసాగుతాయని అయితే సంక్రాంతి పండుగ సంప్రదాయం ముసుగులో కూటమి ప్రభుత్వ పెద్దలు, అధికారులు జూద క్రీడలను ప్రోత్సహిస్తున్నారని, ఇది చాలా బాధాకరమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు, జిల్లా వ్యవసాయ అభివృద్ధి కమిటీ మాజీ డైరెక్టర్ కంటే వినయ్ తేజ పేర్కొన్నారు. సోమవారం కోరుకొండ మండలం బూరుగుపూడి గ్రామంలోని వినయ్ తేజ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... జూధాలకు ప్రసిద్ధి చెందిన 'కేసినోవా' తరహాలో భారీ ఎత్తున రాజానగరం నియోజకవర్గంలో ఏర్పాట్లు చేస్తుండడం, దానికి అధికారులు, ప్రభుత్వ పెద్దలు సహకారాన్ని అందిస్తుండడం అనుమానాలు వ్యక్తమవుతున్నాయన్నారు. ఇంకా పలు అంశాలపై ఆయన ప్రభుత్వాన్ని, పోలీసు అధికారులను దుయ్యబట్టారు.

## గ్రామ సిబ్బందికి కాసు శ్రీనివాస్ రెడ్డి పండగ బోనస్



జనవరి 12 తలకొండపల్లి నేటిశుభోదయ: తలకొండపల్లి మండలం లింగరావుపల్లి రామకృష్ణాపురం గ్రామపంచాయతీ లో విధులు నిర్వహిస్తున్న గ్రామ సిబ్బంది కి సంక్రాంతి పండగ బోనస్ 1500 రూపాయలు అందించిన లింగరావుపల్లి సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి, గ్రామం పరిశుభ్రంగా ఉండాలంటే గ్రామపంచాయతీ సిబ్బంది ఎంతో కష్టపడతారని వారికి కృతజ్ఞతగా సంక్రాంతి పండగ బోనస్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూత్కూరు వెంకటరెడ్డి పంచాయతీ సెక్రెటరీ విష్ణువర్ధన్ రెడ్డి రబ్బాని వార్డు సభ్యులు మరియు గ్రామ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## వీధి వ్యాపారుల ప్రాంగణం అద్దెకు గడువు పొడిగింపు

### మంత్రి తుమ్మల, కమీషనర్ లకు కృతజ్ఞతలు

### కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ లకు అభినందనలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: గత కొద్ది రోజులుగా వీధి వ్యాపారుల ప్రాంగణంలో జరుగుతున్న మరమ్మతులు కారణంగా వ్యాపారులకు కొంత ఉపాధి లేకపోవడం తో పాటు మూడు నెలల అద్దె అడ్వాన్స్ ఇవ్వాలని ఆదేశించడంతో 44 వ డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ లు తక్షణమే స్పందించి విషయాన్ని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, కమీషనర్ దృష్టి కి తీసుకొని వెళ్ళి విషయాన్ని చెప్పారు. వారు వెంటనే స్పందించి మరో మూడు నెలల గడువు పొడిగింపు ఇవ్వడం పట్ల కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ లు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సోమవారం వీధి వ్యాపారులు కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ ను కలిసి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు వీధి వ్యాపారుల ప్రాంగణాన్ని మెడల్ గా మరమ్మతులు చేయడం వల్ల రాష్ట్రంలోనే పేరు ప్రతిష్టలు రావడం జరిగింది. ఇది కేవలం డివిజన్ కార్పొరేటర్ పాలెపు విజయ వెంకటరమణ దంపతులకే క్రెడిట్ దక్కటం పట్ల డివిజన్ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## విలేకరి భౌతికాయానికి నివాళులర్పించిన కొవ్వాసు- జగదీశ్వరి

### మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం.



పోలవరం ప్రతినిధి: (నేటి శుభోదయ): పోలవరం మండలం కమ్మరగూడెం గ్రామానికి చెందిన చెందిన స్వదేశీ రాయబారి విలేకరి కుంజం రాంబాబు అనారోగ్య కారణంగా గత కొన్ని రోజులుగా రాజమండ్రి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఆదివారం తుది శ్వాస విడిచారు. విషయం తెలుసుకున్న ఏపీ స్పోర్ట్స్ ఆథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు విజయ నాయక్ దంపతులు సోమవారం కమ్మరిగూడెంలో మృతుని నివాసంలో విలేకరి భౌతికాయానికి పూలదండలు వేసి ఘన నివాళులర్పించారు. ఖర్చు నిమిత్తం కుటుంబ సభ్యులకు ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. తదనంతరం జరిగే కార్యక్రమాలకు కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పిస్తామని జగదీశ్వరి దంపతులు హామీ ఇచ్చారు. అనంతరం కుటుంబ సభ్యులకు జగదీశ్వరి, విజయ్ నాయక్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

## ఎలైట్ మెడికల్ అకాడమీ క్యాలెండర్ ఆవిష్కరించిన

### - తుమ్మల యుగంధర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: మెడికల్ సీట్ల సాధనలో అగ్రగామి విద్యాసంస్థ, ఖమ్మం ఎలైట్ మెడికల్ అకాడమీ వారి 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆ సంస్థ డైరెక్టర్ మల్లిఖార్జున్, అధ్యాపకుల సమక్షంలో సోమవారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ తుమ్మల యుగంధర్ వారి కార్యాలయంలో ఆవిష్కరించారు. అనంతరం ఆయన విద్యా సంస్థ యాజమాన్యానికి అభిందనలు, శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో మరిన్ని విజయాలను సొంతం చేసుకొని తెలంగాణ రాష్ట్రంలోనే అగ్రగామి విద్యాసంస్థగా ఎదగాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఆ సంస్థ డైరెక్టర్ మల్లిఖార్జున్ మాట్లాడుతూ ప్రతి ఇద్దరు విద్యార్థుల్లో ఒకరిని డాక్టరుగా తీర్చిదిద్దుతూ మంచి సక్సెస్ రేటుతో దూసుకుపోతున్న ఎలైట్ అకాడమీ ఏడు వసంతాలు పూర్తి చేసుకొని ఎనిమిదవ వసంతంలోకి విజయవంతంగా అడుగు పెడుతున్న శుభ సందర్భంలో విద్యార్థులు, తల్లిదండ్రులు,అధ్యాపకులు మరియు శ్రేయోభిలాషుల సహకారం మరువలేనిదని వారందరికీ ధన్యవాదాలు తెలియజేస్తూ అందరికీ సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# వెల్జాల్ లో ఘనంగా స్వామి వివేకానంద జయంతి

### భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన స్వామి వివేకానంద జయంతి

### నేడు ప్రపంచ యువకుల దినోత్సవం



జనవరి 12 నేటిశుభోదయ తలకొండపల్లి: తలకొండపల్లి మండలం వెల్జాల్ గ్రామంలో భారతదేశ ఔన్నత్యాన్ని ప్రపంచమంతా చాటిన స్వామి వివేకానంద జయంతి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు. స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు తిరుమణి ప్రకాష్ గౌడ్ మాట్లాడుతు స్వామి వివేకానంద జనవరి 12న జన్మించారు. ఈ పర్వదినాన్ని భారతీయులు ప్రతి సంవత్సరం జాతీయ యువజన దినోత్సవంగా జరుపుకుంటారు. స్వామి వివేకానంద రామకృష్ణ పరమహంస ప్రియ శిష్యుడు. వేదాంత, యోగ తత్త్వ శాస్త్రాలకు సంబంధించి సమాజంలో అత్యంత ప్రభావాన్ని కలిగించిన ప్రఖ్యాత ఆధ్యాత్మికవేత్త వివేకానందుడు. ఆయన బోధనలు ఎప్పుడూ యువతకు స్ఫూర్తిమంత్రాలు. ఇప్పటికీ యువతలో చైతన్యాన్ని నింపుతున్నాయి. 19వ శతాబ్దపు చివర్లో హిందూ మతాన్ని ప్రపంచంలోని ప్రధాన మతాలలో ఒకటిగా నిలిపిన ఘనత ఆయనది. ఆయన తన గురువు జ్ఞాపకార్థం రామకృష్ణ మఠం ..రామకృష్ణ మిషన్ స్థాపించారు. హిందూ తత్వచరిత్ర, భారతదేశ చరిత్రలతోనే భారతదేశాన్ని జాగృతి చేయడమే కాకుండా.. అమెరికా, ఇంగ్లాండ్ వంటి విదేశాలలో కూడా ఆయన ప్రసంగించారు. ఉపన్యాసాలు ఇచ్చి వాదనలు ద్వారా పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి వివేకానందుడు. అతని వాగ్ధాటికి ముగ్ధులైన అమెరికా ప్రజానీకం బ్రహ్మరథం పట్టింది. ఎంతో మంది అతనికి శిష్యులయ్యారు. స్వామి వివేకానంద 125 ఏళ్ళ క్రితం చికాగోలో జరిగిన సర్వమత సమ్మేళన సభలో ఆయన చేసిన అనితరసాధ్యమైన ప్రసంగం గుర్తుకు తెచ్చుకుంటే ఎన్నో ఆశ్చర్యకరమైన విషయాలు వెలుగుచూస్తాయి. అమెరికా దేశపు ప్రియమైన సహోదరులారా" అంటూ స్వామి ప్రసంగం మొదలు పెట్టినపుడు మూడు నిమిషాల పాటు ఆగకుండా చప్పట్లతో మహాసభ మారుమ్రోగిపోయింది. ఆంగ్లభాషలో స్వామి వివేకానందుని ప్రసంగానికి అమెరికా ప్రజానికం నీరాజనాలు పట్టింది. అలాంటి గొప్ప మహా మేధావి జయంతిని జరుపుకోవాలని సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్వామి వివేకానంద యూత్ అధ్యక్షుడు తిరుమని ప్రకాష్ గౌడ్, గ్రామ సర్పంచ్ వానరాశి రాములమ్మ, ఉప సర్పంచ్ శివ విజయలక్ష్మి విజయ్ కుమార్, జిల్లా కోఆప్షన్ మాజీ సభ్యులు ముజఫర్ రెహ్మాన్, పి ఏ సి ఎస్ వైస్ చైర్మన్ కూన రవికుమార్, మాజీ ఎంపిటిసి అంబాజీ, ఈనాడు రిపోర్టర్ విష్ణువర్ధన్ యాదవ్, శతాక్షి శ్రీనివాసులు, వైఎస్ఆర్ కన్స్ట్రక్షన్స్ చైర్మన్ వానరసి వెంకటేష్, కార్యదర్శి శరత్, ప్రసాద్ గౌడ్, రాజు గుప్తా, మారుతీ, సుదర్శన్, ఖయ్యూం, రాఘవేందర్, శ్రీరామ్, సాయి కుమార్ ,కుమార్, శేఖర్, శ్రీశైల, సుభాన్, గణేష్, యాదగిరి, రాము, లక్ష్మణ్, శేఖర్, బాలరాజు, సాయి, అజయ్, యుగంధర్, రాఘవేందర్, కారోబార్ రవి, చంద్రుడు, శరత్, అభిషేక్, వెల్జాల్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ క్రీడాకారులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# తలసేమియా రహిత సమాజమే తెలంగాణ లక్ష్యం

### ముందస్తు పరీక్షలపై అవగాహన కల్పిస్తాం

### చిన్నారులకు అవసరమైన సేవలను అందిస్తాం

### ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహాన బేగం, సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్‌బాబు

### తెలంగాణాలో చిన్నారులకు అందుతున్న సేవలు బేష్

### జాతీయ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.ఎస్.అరోరా



ఖమ్మం, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో తలసేమియా వ్యాధి బారిన పడుతున్న చిన్నారుల సంఖ్యను తగ్గించి భవిష్యత్తులో తలసేమియా రహిత సమాజం సాకారం చేసేందుకు ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) కృషి చేస్తుందని ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహాన బేగం అన్నారు. సోమవారం ఖమ్మంలోని కోనార్క్ హొటల్‌లో సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ వైద్యులు చిన్నారులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాట చేసిన కార్యక్రమంలో ఐఎంఏ అధ్యక్షురాలు డాక్టర్ రెహాన బేగం మాట్లాడుతూ తలసేమియాను అరికట్టాలంటే వివాహానికి ముందే అవసరమైన పరీక్షలు చేయిస్తే ఉత్తమమని అన్నారు. త్వరలోనే ఐఎంఏ ఆధ్వర్యంలో గైనాకలజిస్ట్, పిల్లల వైద్యులకు కలిసి ఓ సెమినార్ నిర్వహిస్తామని, ప్రత్యేకంగా తలసేమియాపై అవగాహన కల్పించేలా ఈ సదస్సు ఉంటుందన్నారు. వివాహానికి ముందే వైద్య పరీక్షలు చేయించేలా గైనకాలజిస్ట్‌లకు సూచనలు చేస్తామని అన్నారు. జిల్లాలోని తలసేమియా చిన్నారులకు అవసరమైన సేవలను ఐఎంఏ ద్వారా అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఖమ్మం సీటీసీ అడిషనల్ డీసీపీ విజయ్‌బాబు మాట్లాడుతూ చిన్నారులకు అవసరమైన సేవలను అందించేందుకు పోలీస్ శాఖ నుండి సిద్ధంగా ఉన్నామని అన్నారు. రక్తంతో పాటు ఇతర సేవలను అందిస్తామని తెలిపారు.

**చిన్నారులకు అందుతున్న సేవలు బేష్ : డాక్టర్ జె.ఎస్.అరోరా**

తెలంగాణలో తలసేమియా చిన్నారులకు అందుతున్న సేవలు అద్భుతంగా ఉన్నాయని జాతీయ తలసేమియా వెల్ఫేర్ సొసైటీ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జె.ఎస్.అరోరా అన్నారు. గతంతో పోలిస్తే చిన్నారుల ఆరోగ్య పరిస్థితులు మెరుగ్గా ఉన్నాయని అన్నారు. ఖమ్మంలో చిన్నారులను పరీక్షించామని, వారికి సంకల్ప సంస్థ నుండి అందుతున్న సేవలు చాలా బాగున్నాయని అన్నారు. సమయానికి రక్తం, మందులు అందించడం, వైద్య పరీక్షలు చేయించి తగిన చికిత్స చేయించడం వలన చిన్నారుల్లో ఎదుగుదల కనిపిస్తుందన్నారు. తల్లిదండ్రులు వైద్యులు, సంస్థ సూచనల ప్రకారం రక్తం, మందులు అందించాలని సూచించారు. సంస్థ ఫౌండర్ పి.అనిత అధ్యక్షతన




జరిగిన ఈ కార్యక్రమంలో ఐఎంఏ సెక్రటరీ డాక్టర్ కోటేశ్వరరావు, డాక్టర్ డి.నారాయణమూర్తి, డాక్టర్ లక్ష్మీదీప, డాక్టర్ నరేష్, సంస్థ ఉపాధ్యక్షురాలు పి.పావని, బాధ్యులు పి.రవిచందర్, పి.ఉదయ్ భాస్కర్, పి.వంశీకిరీటి తదితరులు పాల్గొన్నారు.

# పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు.....

### రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖా మంత్రి డి.శ్రీధర్ బాబు

### ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం ఎవరికీ రూపాయి ఇవ్వ వద్దు

### మంథని పట్టణ అభివృద్ధి పనుల కోసం మరో 22 కోట్ల రూపాయలు మంజూరు

### ఆర్థిక పరిస్థితులను బాగు చేస్తూ మరో 3 నెలలో నూతన ఫించన్ మంజూరు పై నిర్ణయం

### మంథని శివ కిరణ్ గార్డెన్స్ లో లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన మంత్రి శ్రీధర్ బాబు





మంథని, జనవరి-12 నేటి శుభోదయ: పట్టణ ప్రజలకు మౌలిక వసతుల కల్పనకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ఐటి, పరిశ్రమలు, శాసన సభ వ్యవహారాల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మంత్రి డి.శ్రీధర్ బాబు మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించి పలు అభివృద్ధి పనులకు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. అనంతరం శివ కిరణ్ గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన పబ్లిక్ మీటింగ్ లో పాల్గొన్న మంత్రి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ప్రోసిడింగ్ కాపీలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో పెద్ద ఎత్తున తమ హాయంలో ఇందిరమ్మ ఇండ్లు పేదలకు మంజూరు చేశామని అన్నారు. నేడు మరో 317 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ చేయడం సంతోషంగా ఉందని అన్నారు. ఎల్ 2 లబ్ధిదారులుగా ఎంపికైన 298 దరఖాస్తులు, ఎల్ 3 దరఖాస్తులు పరిశీలించి మరో 300 మంది ఇండ్లు లేని నిరుపేదలను ఎంపిక చేసి ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేసినందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. ఎల్ 1 గా ఎంపికైన ఇందిరమ్మ ఇండ్లు ప్రోసిడింగ్స్ అందుకున్న లబ్ధిదారులకు 4 విడుతలలో 5 లక్షల రూపాయల ప్రభుత్వ సహాయం నేరుగా బ్యాంకు ఖాతాల ద్వారా అందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లుల కోసం ఎవరికీ రూపాయి ఇవ్వాల్సిన అవసరం లేదని, ఇందిరమ్మ ఇండ్లలో ఎటువంటి అవినీతి ఆస్కారం లేదని, ఎవరైనా డబ్బులు డిమాండ్ చేస్తున్నట్లు చిన్న ఫిర్యాదు అందిన కఠిన చర్యలు తీసుకోవాలని మంత్రి ఆర్డీఓ ను ఆదేశించారు. 317 లబ్ధిదారులు మరో 5 నెలలో ఇండ్లు పూర్తి చేసుకుని గృహ ప్రవేశం చేసుకోవాలని, ప్రభుత్వం ప్రతి వారం నిధులు విడుదల చేస్తుందని అన్నారు. ఇంటి నిర్మాణానికి ఎటువంటి సహాయం అవసరం ఉన్న అధికారులు, స్థానిక నాయకులు పూర్తి స్థాయిలో అందుబాటులో ఉండాలని మంత్రి తెలిపారు. మంథని లో ఉన్న పేదలందరికీ విడుతల వారీగా తప్పనిసరిగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని మంత్రి పేర్కొన్నారు ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ మరో రెండు మూడు నెలలు నూతన ఫించన్ మంజూరు పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తరువాత మంథని పట్టణంలో 37 కోట్ల రూపాయలు ఖర్చు చేసి సిసి రోడ్లు, డ్రైయిన్ నిర్మాణ పనులు పూర్తి చేసుకున్నామని తెలిపారు. మంథని పట్టణంలో దాదాపు 10 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తూ అన్ని వర్గాలకు కమ్యూనిటీ హాల్స్ నిర్మాణానికి నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. పట్టణంలో పెండింగ్ సీసీ రోడ్లు డ్రైయిన్ల నిర్మాణ పనులకు 22 కోట్ల రూపాయలను నేడు మంజూరు చేశామని, త్వరలో ఈ పనులు ప్రారంభం అవుతాయని అన్నారు. మంథని ఆర్టీసీ డిపో నుంచి పాత పేట్రోల్ బంక్ వరకు రోడ్డు విస్తరణ వరకు 15 కోట్ల రూపాయలు, సెంట్రల్ లైటింగ్ కొరకు కోటి 20 లక్షల రూపాయలు, అంబేద్కర్ చౌరస్తా నుంచి గాంధీ విగ్రహం వరకు రోడ్డు వెడల్పు పనులకు 50 లక్షల రూపాయలు, బోక్కల వాగు ఇరువైపులా లైటింగ్ కొరకు 30 లక్షల రూపాయలు, శ్రీపాద కాలనీ నుంచి పోచమ్మ గుడి వరకు 22 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంజూరు చేసుకున్నామని తెలిపారు. మనం చేసే అభివృద్ధి సంక్షేమమే ఇతరులకు సమాధానంగా ఉండాలని, రాజకీయంలో వ్యక్తిగతంగా మాట్లాడటం పద్ధతి కాదని మంత్రి హితవు పలికారు. పేద ప్రజలకు శాచరేషన్ పద్ధతిలో నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి కుటుంబంలో ఉన్న ప్రతి ఒక్కరికి నెలకు 6 కిలోల సన్న బియ్యం అందిస్తున్నామని అన్నారు. పేద ప్రజలకు నెలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్తు సరఫరా చేస్తూ జీరో బిల్ అందిస్తున్నామని చెప్పారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పేదలకు ఇందిరమ్మ ఇండ్లు పంపిణీ చేస్తున్నామని అన్నారు . గత పాలకుల హయాంలో రేషన్ కార్డులో నూతన పేరు చేర్చుకోవడం కూడా చేయలేదని మంత్రి విమర్శించారు. మంథని పట్టణంలోని ఆటో సోదరుల కోసం ప్రత్యేకంగా ఆటోనగర్ ఏర్పాటుకు అవసరమైన భూమి గుర్తించే కార్యక్రమాన్ని రెవెన్యూ డివిజన్ అధికారి చేపట్టారని త్వరలోనే ఆటోనగర్ ఏర్పాటుకు అనువైన భూమి ఎంపిక చేసి ఇంటి స్థలాలు అందిస్తామని మంత్రి తెలిపారు. పేదల సంక్షేమం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ప్రభుత్వాన్ని ప్రోత్సహిస్తూ ప్రజలు ఆశీర్వదించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీ తప్పనిసరిగా నెరవేరుస్తామని మంత్రి పేర్కొన్నారు. అంతకు ముందు మంత్రి శ్రీధర్ బాబు మంథని కుచిరాజుపల్లి లో 4.5 కోట్ల రూపాయలతో నిర్మించనున్న ఆర్ - బీ గెస్ట్ హౌస్ నిర్మాణ పనులకు, 20 లక్షల రూపాయలతో నిర్మించనున్న బస్టాండ్, 30 లక్షల రూపాయలతో నిర్మించిన ఈద్గా నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. మంథని పట్టణం పరిధిలో 8 కోట్ల 5 లక్షల రూపాయల వ్యవధితో చేపట్టిన వివిధ వర్గాలకు చెందిన 28 కమ్యూనిటీ హాల్స్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. ఎరుకల గూడెం రోడ్డు నుంచి సి.ఆర్.కే అపార్ట్మెంట్స్ నుంచి అయ్యప్ప టెంపుల్ రోడ్డు వరకు కోటి 89 లక్షల రూపాయలతో చేసిన రోడ్డు నిర్మాణ పనులను , పాత అబ్కారీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డే కేర్ సెంటర్ ను మంత్రి ప్రారంభించారు. పెంచికల్ పేట్ నుంచి కమాన్ పూర్ రోడ్డు వరకు 14 కోట్లతో చేస్తున్న రోడ్డు విస్తరణ పనులకు, మూడు కోట్ల రూపాయలతో చేపట్టిన గుడదం రాజాపూర్ బ్రిడ్జి నిర్మల పనులకు, 10 లక్షల రూపాయలతో చేపట్టిన గంగాపురి బస్ స్టాండ్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. అనంతరం కల్యాణ లక్ష్మి ,సి ఎం ఆర్ ఎఫ్ చెక్కులను మంత్రి సంబంధిత అధికారులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మంథని ఆర్డీఓ సురేష్, మున్సిపల్ కమిషనర్ మనోహర్, తహసీల్దార్ కుమార స్వామి, పిడి హౌసింగ్ రాజేశ్వరరావు, ప్రజా ప్రతినిధులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620